అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

శుక్రవారం 3-2-2023

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 8 | సంచిక : 349 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు | వెల : 6.50

బెయిల్‌పై విడుదలైన సిద్ధిఖీ

28 నెలల సుదీర్ఘ పోరాటం తర్వాత...



లక్నో : ఉత్తరప్రదేశ్ పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసిన కేరళ జర్నలిస్ట్ సిద్ధిఖీ కప్పన్ ఎట్టకేలకు గురువారం విడుదలయ్యారు. నెల రోజుల క్రితం బెయిల్ వచ్చినప్పటికీ మరో రెండు కేసులు ఉండటంతో ఆయన జైలులోనే ఉన్నారు. ఈ క్రూరమైన చట్టాలకు వ్యతిరేకంగా తన పోరాటం కొనసాగుతుందని లక్నో జైలు నుంచి విడుదలైన అనంతరం కప్పన్ మీడియాతో చెప్పారు. బెయిల్ పొందినప్పటికీ తనను జెయిల్‌లోనే ఉంచారని.. దానిపై 28 నెలల సుదీర్ఘ పోరాటం చేయాల్సి వచ్చిందన్నారు. జైలులో నిర్బంధించటం వల్ల ఎవరికి లబ్ది చేకూరిందో తెలియలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ రెండేండ్లు చాలా కఠినంగా ...9లో

అదానీ వ్యవహారంపై

చర్చించాల్సిందే

పట్టుబట్టిన ప్రతిపక్షాలు

- దద్దరిల్లిన పార్లమెంట్
- వాయిదాల పర్వంలో ఉభయ సభలు

అదానీ గ్రూప్ వల్ల ఎల్‌ఐసీకి జరిగిన నష్టంపై పార్లమెంట్ ఉభయ సభలు దద్దరిల్లాయి. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక వ్యవహారంపై ప్రతిపక్షాలు చర్చకు గురువారం పట్టుబట్టాయి. అదానీ 'స్కామ్'పై కాంగ్రెస్, సీపీఐ(ఎం), డీఎంకే, సీపీఐ, టీఎంసీ, ఎస్పీ, జేడీయూ, ఆర్జేడీ, శివసేన (యూబీటీ), బీఆర్ఎస్, ఎస్‌సీపీ, ఐయూఎంఎల్, ఎన్‌సీ, ఆప్, కేరళ కాంగ్రెస్ పార్లమెంటులో చర్చకు డిమాండ్ చేశాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టాయి. దీంతో ఎలాంటి చర్చ లేకుండానే ఉభయ సభలు శుక్రవారానికి వాయిదా పడ్డాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను మొదలుపెట్టారు.



న్యూఢిల్లీ : అయితే అదానీపై హిండెన్‌బర్గ్ నివేదిక గురించి చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్, సీపీఐ(ఎం), సహా కొన్ని పార్టీలు ఈ విషయంపై వాయిదా తీర్మానాలు ఇచ్చాయి. కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాకూర్, బీఆర్ఎస్ ఎంపీ నామా నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) ఎంపీ పిఆర్ నటరాజన్‌తో పాటు మరికొంత మంది నోటీసులు ఇచ్చారు. అయితే, ఇందుకు సభాపతి అంగీకరించలేదు. ప్రశ్నోత్తరాల గంట చాలా ముఖ్యమైందనీ, సభ్యులు అంతరాయం కలిగించొద్దని కోరారు. అయినప్పటికీ ప్రతిపక్ష ఎంపీలు వెనక్కి తగ్గకపోవడంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. దీంతో సభ ప్రారంభమైన నాలుగు నిమిషాలకే వాయిదా పడింది. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమవ్వగా.. పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. వాయిదా తీర్మానాలపై చర్చ జరపాల్సిందేనని ప్రతిపక్ష ఎంపీలు గట్టిగా నినాదాలు చేశారు. ఆందోళనల నేపథ్యంలో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే శుక్రవారం ఉదయం 11 గంటలకు వాయిదా పడింది.

అటు రాజ్యసభలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఉదయం 11 గంటలకు చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ సభను ప్రారంభించగా, వెంటనే ప్రతిపక్ష సభ్యులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి, అదానీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సీపీఐ(ఎం) ఎంపీలు ఎలమారం కరీం, వి.శివదాసన్, సీపీఐ ఎంపీ బినయ్ విశ్వం, శివసేనకు చెందిన ప్రియాంక చతుర్వేది, ఆమ్‌ఆద్మీ పార్టీకి చెందిన సంజయ్ సింగ్, బీఆర్ఎస్ ఎంపీ కె.కేశవరావుతో సహా తొమ్మిది మంది ఎంపీలు అదానీ గ్రూప్ స్టాక్ రూట్, మిలియన్ల కొద్దీ సామాన్యులపై దాని ప్రభావం గురించి చర్చించడానికి సాధారణ బిజినెస్‌ను నిలిపివేయాలని కోరుతూ రూల్ 267 కింద నోటీసులు ఇచ్చారు. నోటీసులు సక్రమంగా లేవని చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ ...9లో

జేపీసీ వేయాలి

లేదంటే సీజేఐ ఆధ్వర్యంలోని కమిటీతో దర్యాప్తు జరిపించాలి : ప్రతిపక్షాలు డిమాండ్

5లో



అదానీ అప్పులపై

ఆర్‌బీఐ దృష్టి



న్యూఢిల్లీ : అదానీ గ్రూపు తీవ్ర మోసాలకు పాల్పడుతున్నదని హిండెన్‌బర్గ్ ఇచ్చిన రిపోర్ట్‌పై ఎట్టకేలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పందించింది. అదానీ కంపెనీలకు అప్పులిచ్చిన వివరాలను తమకు అందజేయాలని బ్యాంక్‌లు, విత్త సంస్థలను ఆర్‌బీఐ ఆదేశించిందని సమాచారం. ఏయే బ్యాంక్‌లు ఎంత మొత్తం చొప్పున రుణాలిచ్చాయో వివరాలు ఇవ్వాలని కోరిందని తెలుస్తోంది. కాగా.. దీనిపై ఆర్‌బీఐ వర్గాలు అధికారికంగా స్పందించడానికి నిరాకరించాయి. విత్త సంస్థల నుంచి అదానీ గ్రూపు రూ.2 లక్షల కోట్ల పైన అప్పులు తీసుకుంది. ఇందులో ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల రుణాలు ఎంత ఉన్నాయే వెల్లడి కావాల్సి ఉంది. అదానీ కంపెనీ షేర్లలో భారీగా పెట్టుబడులు పెట్టిన ఎల్‌ఐసీ వేల కోట్ల నష్టాలను చవి చూస్తున్నది. మరోవైపు అదానీ ఎంటర్‌ప్రైజెస్ రూ.20వేల కోట్ల ఫాలో ఆన్ పబ్లిక్ ఆఫర్ (ఎఫ్‌పీఓ) సబ్‌స్క్రిప్షన్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించినప్పటికీ.. దీనిపై సెబీ ఎలాంటి వివరణ కోరకపోవడం గమనార్హం.

నేటి నుంచి అసెంబ్లీ

ఉభయసభలనుద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్



- ప్రోగ్రెస్ రిపోర్టు చెప్పేందుకు బీఆర్ఎస్ వ్యూహం
- వైఫల్యాలను ఎండగట్టేందుకు కాంగ్రెస్ సన్నాహాలు
- రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులపై బీజేపీ ఫోకస్
- పాత బస్తీ సమస్యలపై ఎంఐఎం కుస్తీ
- వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్న పార్టీలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్నది ఎన్నికల సీజన్. శుక్రవారం ఉదయం 12.30 గంటలకు ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పార్టీలు సాధారణ ఎన్నికలకు అనుగుణంగా వ్యవహరించనున్నాయి. అసెంబ్లీ వేదికగా వాటి ఆలోచన విధానాన్ని చెప్పేందుకు సిద్ధమవుతున్నాయి. బీఆర్ఎస్ ఐదేండ్లపాలనకు ఈ బడ్జెట్ సమావేశాలు చివరివి కానున్నాయి. అందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం, బీజేపీ పార్టీలు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. అధికార బీఆర్ఎస్ ఐదేండ్లకాలంలో చేసిన ప్రోగ్రెస్ రిపోర్టును ప్రజల ముందుంచేందుకు ఎత్తులు వేస్తున్నది. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన క్రమంలో దేశ ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు కీలకమైన పథకాలను ఏకరువు పెట్టాలని భావిస్తున్నది. అందుకు అసెంబ్లీ వేదికను ఉపయోగించుకునేందుకు సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రమించాల్సి ఉందంటూ సంకేతాలిచ్చినట్టు తెలిసింది. రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ఇతర ప్రాజెక్టు నిర్మాణం ద్వారా పంటల ఉత్పత్తి పెరగడం, వృద్ధాప్య, వితంతువు పెన్షన్లు, మన ఊరు, మన బడి, పల్లె, పట్టణ ప్రగతి, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాల నిర్మాణం, నూతన సచివాలయ నిర్మాణం, యాదాద్రి అభివృద్ధి వంటి విషయాలను అసెంబ్లీ వేదికగా చెప్పేందుకు ప్రణాళికలు రచిస్తున్నది. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ ప్రవేశ పెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం.... అదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని ఎండగట్టేందుకు పావులు కదుపుతున్నది. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై అసెంబ్లీ బయట తిరుగుబాటు జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నేతలు... శాసనసభ, మండలి సమావేశాల్లోనూ ఫోకస్ ...9లో

టాలీవుడ్‌లో లైంగిక వేధింపులు

అరికట్టాలి

హై లెవెల్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- సిటీబ్యూరో

టాలీవుడ్‌లో మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టాలని, హై లెవెల్ కమిటీ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్ గోల్కొండ క్రాస్ రోడ్డులోని సీపీఐ(ఎం) కార్యాలయంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

తెలుగు సినీ పరిశ్రమలో లైంగిక వేధింపులపై రాష్ట్ర ప్రభుత్వం 2019లో వేసిన హై లెవెల్ కమిటీ నాలుగు నెలల కిందట ప్రభుత్వానికి నివేదిక అందించిందని తెలిపారు. టాలీవుడ్‌లో మహిళా ఆర్టిస్టులపై లైంగిక వేధింపులు జరుగుతున్నాయని నిర్ధారిస్తూ.. నిరోధించేందుకు చర్యలు చేపట్టాలని కమిటీ సిఫారసులు చేసిందని గుర్తుచేశారు. దీనిపై నేటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలూ చేపట్టలేదన్నారు. అసంఘటితరంగ కార్మికుల్లో ఒంటరి మహిళా ఆర్టిస్టులు దళారుల చేతుల్లో తీవ్రమైన లైంగిక వేధింపులకు గురవుతున్నారని, వీరికి వేతనాలూ సక్రమంగా చెల్లించడం లేదని కమిటీ గుర్తించిందని తెలిపారు. సినీ పరిశ్రమలో దళారుల దాష్టీకాలు ఎక్కువగా ఉన్నాయని, వీరిని నియంత్రించే ...9లో

ఉపాధి నిధుల కోతపై ఆవేదన

రాష్ట్ర వ్యాప్తంగా వ్యకాస, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

- బడ్జెట్ ప్రతుల దహనం

నవతెలంగాణ - విలేకరులు

కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధుల తగ్గింపుపై రాష్ట్ర వ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమైంది. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో గురువారం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. నిర్మల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరమూ బడ్జెట్‌లో ఉపాధి హామీ నిధులకు కోత పెడుతున్నదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బడ్జెట్ కంటే ఈసారి తక్కువ నిధులు కేటాయించిందని విమర్శించారు. దీనివల్ల ఉపాధి హామీ కూలీలకు పని దొరికే పరిస్థితులు ఉండవన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం దినకర్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాలబావి సెంటర్‌లో కేవీపీఎస్ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. నూతనకల్ మండలంలోని చిల్పకుంటలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ...9లో



ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ

రెండో చార్జిషీట్

కేజ్రీవాల్, కవిత, ఎంపీ మాగుంట పేర్లు



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి పేర్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రస్తావించింది. ఢిల్లీ మద్యం కుంభకోణానికి సంబంధించి రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టులో ఈడీ రెండో ఛార్జ్‌షీటును దాఖలు చేసింది. చార్జ్‌షీట్‌లో 17 మంది నిందితులపై అభియోగాలు మోపింది. మొత్తం 428 పేజీల చార్జిషీట్‌లో మద్యం కుంభకోణం ఎక్కడ మొదలయింది? ఎవరెవరు పాత్రధారులన్నది వివరించింది.

ఇప్పటికే సమీర్ మహేంద్రు స్టేట్‌మెంట్‌లో కేజ్రీవాల్ పేరు వెల్లడైంది. కాగా ఈడీ చార్జిషీట్‌లో మరోసారి ఎమ్మెల్సీ కవిత పేరు ప్రస్తావించారు. ఇప్పటికే విచారించిన వారిలో, అలాగే ఆధారాలను ధ్వంసం చేసిన వారిలో కూడా కవిత పేరును ప్రస్తావించారు. ఢిల్లీ ఒబెరాయ్ హోటల్‌లో జరిగిన సమావేశాల్లో కవిత పాల్గొన్నట్టుగా ఈడీ అధికారులు ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. 2022 నవంబర్ 12న అరుణ్‌పిళ్లైని విచారించినప్పుడు కవిత గురించి తెలిసిందని, ఢిల్లీ ఒబెరాయ్ హోటల్‌లో కుట్రకు సంబంధించిన వ్యవహారమంతా జరిగిందని,ఆమ్ ఆద్మీ పార్టీతో కలిసి, ఢిల్లీలో మద్యం షాపులు.. ముఖ్యంగా ఎల్1 షాపులను దక్కించుకునేలా పావులు కదిపారని ...2లో

జులై 1న గ్రూప్-4

రికార్డు స్థాయిలో 9.15 లక్షల దరఖాస్తులు

- ఆన్‌లైన్‌లో దరఖాస్తుకు నేడే చివరితేది : టీఎస్‌పీఎస్సీ వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-4 రాతపరీక్షల తేదీని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఖరారు చేసింది. జులై ఒకటో తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షను నిర్వహించనున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి అనితా రామచంద్రన్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జులై ఒకటో తేదీన ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ...9లో

పరిశ్రమల్లో కార్మికుల మరణ రేటుపై

ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆందోళన

- సమగ్ర నివేదిక ఇవ్వాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు
- ఆరు వారాల్లోగా స్పందన తెలియజేయాలని ఆదేశాలు



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పరిశ్రమల్లో కార్మికుల మరణాలు, స్థితిగతులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) స్పందించింది. అధిక మరణ రేటుపై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై సమగ్ర నివేదికను సమర్పించాల్సిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఈ మేరకు ...9లో



అణగారిన వర్గాలకు అన్యాయం

కేంద్ర బడ్జెట్‌పై ఆర్థిక నిపుణులు

- మొత్తం కేంద్ర పథకాల నిధుల్లో ఎస్సీ సంక్షేమానికి 8.1శాతం
- గిరిజన సంక్షేమానికి 6 శాతం
- మైనార్టీ సంబంధాల్లో 38శాతం నిధుల కోత
- మొత్తం బడ్జెట్‌లో మహిళలు, బాలికలకు దక్కింది 4.9శాతం

ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తికి అనుగుణంగా మోడీ సర్కార్ 2023-24 బడ్జెట్ కేటాయింపులు లేవని ఆర్థిక నిపుణులు గణాంకాలతో సహా వివరిస్తున్నారు. మొత్తం కేంద్ర పథకాల వ్యయంలో ఎస్సీ సంక్షేమ పథకాల కేటాయింపు 2021-22లో 8.8శాతం కాగా, ఇప్పుడు 8.1శాతమే. 2021-22లో ఎస్టీ సంక్షేమ పథకాల వాటా 5.6శాతం. 2023-24 బడ్జెట్‌లో పెంచింది పెద్దగా ఏమీ లేదు. సమ్మిళిత అభివృద్ధికి ఈ బడ్జెట్ ఎలా అద్దం పడుతుందని నిపుణులు ప్రశ్నిస్తున్నారు. మొత్తం రూ.45లక్షల కోట్ల బడ్జెట్‌లో మహిళలు, బాలికలకు నిధుల కేటాయింపు 4.9శాతం.

న్యూఢిల్లీ : కేంద్రం ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్‌పై ఆర్థిక నిపుణులు పెదవి విరుస్తున్నారు. పేదలు, అణగారిన వర్గాల్ని పూర్తిగా విస్మరించారని, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల సంక్షేమం గురించి ఏమాత్రమూ ఆలోచించలేదని నిపుణులు అభిప్రాయపడ్డారు. అంతేగాక మహిళలు, మైనార్టీల విషయంలోనూ చెప్పుకోతగ్గ ప్రతిపాదనలు లేవన్నారు. కోవిడ్-19 సంక్షోభంతో తీవ్రంగా నష్టపోయింది పేదలు, అణగారిన వర్గాలు. సంక్షోభ సమయంలో లాభాలు పోగేసుకుంది బడా కార్పొరేట్లు, అత్యంత ధనికులు. బడ్జెట్‌లో మోడీ సర్కార్ బడా కార్పొరేట్లకు, అత్యంత ధనికులకు తాయిలాలు ప్రకటించింది. పన్ను ప్రయోజనాలు సరళతరం చేసింది. ఆర్థికంగా ముడిపడిన అనేక నిబంధనల్లో చట్ట సవరణలు చేయబోతున్నట్టు తెలిపింది. దీనిని 'అమృత్ కాల్'గా కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

ఏ ఒక్క వర్గానికీ ఊరట లేదు..

దేశంలో నేడు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు రికార్డ్ స్థాయిలో ఉన్నాయి. పెద్ద పెద్ద చదువులు పూర్తిచేసుకున్నవారు సైతం గ్రామాల్లో ఉపాధి హామీ పనులకు పోటీ పడ్డారు. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలేవీ పట్టించుకోకుండా అందమైన మాటలతో, పదాలతో బడ్జెట్‌ను రూపొందించారన్న విమర్శలున్నాయి. ద్రవ్యోల్బణం, అధిక ధరలు, నిరుద్యోగ సమస్యలతో మధ్య తరగతి తీవ్రంగా ప్రభావితమైంది. వారికి ఊరట కలిగించే ఒక్క ప్రకటనా బడ్జెట్‌లో లేదు. వాస్తవ ...9లో



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

తీరిక లేకున్నా వచ్చా..

సీపీఆర్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

- పాశ్చాత్య దేశాల్లో 65 శాతం మందికి శిక్షణ పూర్తి
- మన దేశంలో రెండు శాతమే...: గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అకస్మాత్తుగా గుండె ఆగిపోయిన వారికి తక్షణం కార్డియో పల్మనరీ రెససిటేషన్ (సీపీఆర్) ప్రక్రియతో బతికించవచ్చని రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్ స్కూల్ సమీపంలో అమెరికన్ హార్ట్ అసోసియేషన్, గాంధీ మెడికల్ కాలేజ్ అలుమ్ని అసోసియేషన్ సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె సీపీఆర్ శిక్షణను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీపీఆర్ ప్రాముఖ్యత తనకు తెలుసు గనుకే....తీరిక లేకుండా ఉన్నప్పటికీ వెసులుబాటు చేసుకుని వచ్చానని తెలిపారు. పాశ్చాత్య దేశాల్లో 65 శాతం మంది ప్రజలు సీపీఆర్ ప్రక్రియలో శిక్షణ పొంది ఉన్నారనీ, మన దేశంలో ఇప్పటికీ రెండు శాతం మంది మాత్రమే ఈ శిక్షణ తీసుకున్న వారున్నారన్నారు. సీపీఆర్ ప్రక్రియ శిక్షణలో చాలా వెనుకబడి ఉన్నామని తెలిపారు.

ఈ ప్రక్రియ సంక్లిష్టమైనదేమి కాదనీ, సామాన్యులు కూడా నేర్చు కోవచ్చని చెప్పారు. తాను విమాన, రైలు ప్రయాణాల్లో ఉన్న సమయం లో అత్యవసర పరిస్థితిని ఎదుర్కొన్న వారిని కాపాడిన ఉదంతాలను ఆమె చెప్పుకొచ్చారు. ఈ ప్రక్రియపై నేర్చుకోవడం ద్వారా అకస్మాత్తుగా గుండె పని చేయడం ఆగిపోయిన (కార్డియాక్ అరెస్ట్) అయిన వారిని కాపాడే అవకాశముంటుందని వివరించారు. సాటి మనుష్యులను జాగ్రత్తగా చూసుకుంటూ, ప్రేమిస్తూ, సంరక్షించే అలవాటు చేసుకోవాలని సూచించారు.

అలుమ్ని అసోసియేషన్‌ల బలోపేతం

యూనివర్సిటీల వారీగా అలుమ్ని (పూర్వ విద్యార్థుల) అసోసియేషన్లను బలోపేతం చేస్తున్నట్టు గవర్నర్ తమిళిసై తెలిపారు. ఈ పనిని రెండేండ్ల క్రితమే ప్రారంభించినట్టు చెప్పారు. అలుమ్ని వివరాలు తెలపాలని యూనివర్సిటీలను కోరితే వాటి వద్ద ఆ సమాచారం సంపూర్ణంగా లేదని చెప్పారు. మద్రాస్ మెడికల్ కాలేజీ తదితర కాలేజీల పూర్వ విద్యార్థిగా అక్కడ అలుమ్ని అసోసియేషన్‌తో కలిసి తాము ఎన్నో ఉపయోగకరమైన పనులు చేశామని తెలిపారు. ఆ అనుభవంతో తెలంగాణలోనూ అలుమ్ని అసోసియేషన్లను ఏర్పాటు చేసి, సమాజా నికి ఉపయోగపడే పనులు చేయాలనేది తన ఉద్దేశమని వివరించారు. యూనివర్సిటీలు వివరాలు తెలపకపోవడంతో తాను రాజకీయ నాయకులు చదువులను బట్టి వారికి ప్రత్యేక గుర్తింపు కార్డులనిస్తూ అలుమ్ని అసోసియేషన్లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ప్రభుత్వానికి సూచనలు

సీపీఆర్ ప్రక్రియను ప్రతి విద్యార్థి నేర్చుకునేలా తప్పనిసరి చేయాలని తాను ప్రభుత్వానికి సూచి స్తానని గవర్నర్ హామీ ఇచ్చారు. అంతకు ముందు గాంధీ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ లింగమూర్తి, మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సింగ్ రావు, అసోసయేషన్ సలహాదారు డాక్టర్ చంద్రశేఖర్, అమెరికన్ హార్ట్ అసోసియేషన్ ట్రైనర్ డాక్టర్ రాజశేఖర్ తదితరులు ప్రతి మెడికల్ కాలేజీలో సీపీఆర్ శిక్షణ పెట్టేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్ కు వినతిపత్రం సమర్పించారు.

సీపీఆర్ డెమో

ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ సీపీఆర్ ప్రక్రియను ఎలా నిర్వహించాలో, ఛాతి మర్దన ఎలా చేయాలో డాక్టర్ రాజశేఖర్ వివరించారు. గవర్నర్ తమిళిసై డెమోలో కొంత సేపుండి తాను కూడా సీపీఆర్ ప్రక్రియను నిర్వహించి చూపించారు. అసోసియేషన్ పక్షాన గుండె ఆగిపోయిన సందర్భంలో ఉపయోగించాల్సిన ఎఇడీ మిషన్ ను గవర్నర్‌కు బహుకరించారు. ప్రజలు ఎక్కువ మంది ఉండే ప్రాంతాల్లో ఈ మిషన్ అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

4,280 మంది మరణం

దేశంలో ప్రతి ఏడాది లక్ష జనాభాలో 4,280 మంది అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం ద్వారా ప్రాణాలొది లేస్తున్నారని డాక్టర్లు వివరించారు. వీరిని కాపాడేందుకు ప్రభుత్వాలు, ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

- అదే నిజమైన జాతీయీకరణ : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-ఓయూ

సీఎం కేసీఆర్ అన్నట్టు రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను, అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడమే నిజమైన జాతీయీకరణ అని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని ఓయూ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్‌లో గురువారం తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్ట్ టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మీ సమస్యలు తీరే వరకు' అండగా ఉంటామన్నారు. శాతవాహన యూనివర్సిటీలో తొలగించిన ఐదుగురు కాంట్రాక్టు అధ్యాపకులను బేషరతుగా విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు అధ్యాపకులపై చిన్నచూపు వద్దన్నారు. యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సర్వీసును క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే, విద్యారంగానికి అధిక శాతం నిధులు కేటాయించాలని, యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకు సమాన పనికి సమాన వేతనంతోపాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ఔటా ఉపాధ్యక్షులు, యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేష్ మాట్లాడుతూ.. యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు అన్ని రకాలుగా తమతోపాటు సమానంగా పనిచేస్తున్నారు కాబట్టి రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా అన్ని అర్హతలు వారికి కల్పించాలని కోరారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ దినావస్థలో ఉందన్నారు. ఓయూలో కాంట్రాక్టు అధ్యాపకులకు కూడా ఎన్నికలు నిర్వహించాలని, ఔటా అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ఉన్నత విద్యాపరిరక్షణ సమితి కన్వీనర్ డా.అందే సత్యం మాట్లాడుతూ.. యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలు పరిష్క రించాలన్నారు. విద్యుత్, ఆర్టీసీ రంగాల్లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పోరాటాలకు రెగ్యులర్ ఉద్యోగ సంఘాలు మద్దతు ఇవ్వడంతో.. వారిని రెగ్యులరైజ్ చేసినట్టు గుర్తు చేశారు. పట్టుదలతో, అకుంఠిత దీక్షతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమస్యలపై పదేపదే వీసీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దృష్టికి తీసుకెళ్లాలని, తన సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కప్పిశెట్టి సురేష్ మాట్లాడుతూ.. జేఎల్డీఎల్ పాలిటెక్నిక్ అధ్యాపకులకు ఎలాగైతే రెగ్యులరైజ్ చేస్తున్నారో యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకులను కూడా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా పలు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ రామేశ్వర రావు అధ్యక్షత వహించగా.. డాక్టర్ శ్రీధర్ కుమార్ లోద్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ దత్త హరి, డాక్టర్ ఆర్డీ ప్రసాద్, డాక్టర్ సతీష్ చందూలాల్, శశిధర్, డాక్టర్ నారాయణ, డాక్టర్ సోమేశ్, డాక్టర్ హరీష్, డాక్టర్ నాగేశ్వరరావు, 11 యూనివర్సిటీల కాంట్రాక్టు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలకు 59,909 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ బుధవారంతో ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 59,909 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేశారు. దరఖాస్తుల్లో సవరణ ప్రక్రియను 13,710 మంది అభ్యర్థులు వినియోగించుకున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 3,649 మంది, నిజామాబాద్‌లో 3,426 మంది, రంగారెడ్డి జిల్లాలో 3,256 మంది, సంగారెడ్డిలో 3,202 మంది, ఖమ్మంలో 3,065 మంది, అత్యల్పంగా ములుగు జిల్లాలో 423 మంది, జయశంకర్ భూపాలపల్లిలో 546 మంది, హన్మకొండలో 696 మంది ఉపాధ్యాయులు దరఖాస్తు చేశారని వివరించారు.

అసెంబ్లీలో ప్రజల గళం వినిపిస్తాం

- 30 నుంచి 35 రోజులు అసెంబ్లీ నిర్వహించాలి : సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రజాసమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎజెండాగా ప్రజల గొంతుకగా అసెంబ్లీలో గళం వినిపిస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నీళ్లు, నిధులు, నియామకాల సమస్యలన్నిటిని పరిష్కరించాలని ప్రస్తావిస్తామన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను 30 నుంచి 35 రోజులపాటు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో ఇష్టాగోష్టిగా ఆయన మాట్లాడారు. గత ఎనిమిదేండ్లుగా నిరుద్యోగ యువతీ, యువకులు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ కోతలు, రుణమాఫీ, పోడు భూముల సమస్యలు, ధరణి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ, పెట్రోల్ డీజిల్ ధరలు, పెంచిన కరెంటు చార్జీల తదితర అంశాలపై నిలదీస్తామన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత రెండేండ్లుగా మోడీ ప్రభుత్వం బడ్జెట్‌లో భారీగా నిధులను కోత పెట్టిందని విమర్శించారు. కార్పొరేట్లకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే దిశగా కుట్రలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాని చేసిన అతిపెద్ద ఆర్థిక నేరం గురించి కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రమంతా చేసే పాదయాత్రపై అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. పాదయాత్ర చేయమని అధిష్టానం ఆదేశిస్తే కచ్చితంగా రాష్ట్ర మొత్తం పాదయాత్ర చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఈడీ రెండో చార్జిషీట్

(మొదటిపేజీ తరువాయి)

ఈడీ తెలిపింది. కవిత ప్రత్యేక విమానంలో పలుమార్లు హైదరాబాద్ నుంచి ఢిల్లీకి వచ్చారని పేర్కొంది. లంచం ఇచ్చే వ్యవహారాన్ని కవిత పర్యవేక్షించి పని పూర్తయ్యేలా చేశారని ఈడీ ఆరోపించింది. ఢిల్లీలో ప్రస్తుతం అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీకి మద్యం టెండర్ల కోసం రూ.100 కోట్లు లంచంగా చెల్లించారనీ, ఇందుకు అరుణ్ పిళ్లై.. కవితకు సంబంధించిన వ్యక్తిగా ఇండో స్పిరిట్స్‌లో పార్ట్‌నర్‌గా చేరారని తెలిపింది. ఈ సమయంలో కవిత ఉపయోగించిన రెండు ఫోన్ నెంబర్లను ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ నెంబర్లను ఏ ఏ సమయంలో ఉపయోగించారో కూడా తేదీల వారీగా ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. సమీర్ మహేంద్రు రూ.295.45 కోట్ల మేర నేరానికి పాల్పడ్డారనీ, ఈ మేరకు సాక్ష్యాధారాలు లభించాయని ఈడీ పేర్కొన్నట్టు కోర్టు స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ ఇప్పటికే నిందితుల ఆస్తులు అటాచ్ చేసింది. వ్యాపారవేత్త సమీర్ మహేంద్రు, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన విజయ్ నాయర్ ఇళ్లను అటాచ్ చేసింది. అలాగే దినేష్ అరోరా రెస్టారెంట్‌ను, అమిత్ అరోరా ఆస్తులను కూడా అటాచ్ చేసింది. ఈ కుంభకోణం కేసులో దక్షిణాది నుంచి ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన కొందరు నేతలకు హవాలా మార్గంలో ముడుపులు అందినట్టు కూడా ఈడీ పునరుద్ఘాటించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు(ఏ1)గా సమీర్ మహేంద్రు ఉండగా.. మద్యం వ్యాపారి బినయ్ బాబు, అమిత్ అరోరా, దక్షిణాదికి చెందిన విజయ్ నాయర్, అభిషేక్ బోయినపల్లి, పి.శరత్ చంద్రారెడ్డిలను అరెస్టు చేసిన విషయాన్ని కోర్టు ప్రస్తావించింది. ఈ కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి, ఎక్సైజ్ మంత్రి మనీశ్ సిసోడియాతో పాటు 14 మందిని నిందితులుగా చేరుస్తూ ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్టు గుర్తు చేసింది.

ప్రయివేటు టీచర్లు, లెక్చరర్ల సమస్యలను పరిష్కరించాలి

వాకాటి కరుణకు టీపీటీఎల్ఎఫ్ వినతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రయివేటు టీచర్లు, లెక్చరర్లను రిజిస్టర్ చేసి గుర్తింపు కార్డులివ్వాలనీ, వారి సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రయివేటు టీచర్స్, లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం హైదరాబాద్‌లో ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి వాకాటి అరుణకు ఆ ఫెడరేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీ టీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఎ.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో 11వేలకు పైగా ప్రయవేటు పాఠశాలలుండగా అందులో 4 లక్షల మంది వరకు టీచర్లు పనిచేస్తున్నారని తెలి పారు. వారు 35లక్షల మంది విద్యార్థు లకు బోధన చేస్తున్నారని చెప్పారు. అయినా వారి సేవలకు సరైన గుర్తింపు దక్కడం లేదని వాపోయారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్, టెక్నాలజీ, మెడికల్, ఫార్మసీ, అగ్రి కల్చర్, ఫార్మా మెడికల్ కాలేజీలు అనేకం ఉన్నాయనీ, వాటిలో కూడా దాదాపు మరో నాలుగు లక్షల మంది పైగా లెక్చరర్లు చదువులు చెబుతున్నారని వివరించారు. వారి శ్రమకు కూడా గుర్తింపు దక్కట్లేదన్నారు. రాష్ట్రంలో ప్రయివేటు విద్యాసంస్థల్లోని టీచింగ్ ఫ్యాకల్టీనంతా రిజిస్ట్రేషన్ చేసేలా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వారికి ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు. ప్రయివేటు టీచింగ్ స్టాఫ్‌కి బీమా, ఈఎస్ఐ, పీఎఫ్ అమలయ్యేలా చూడాలన్నారు. ప్రయివేటు టీచర్లకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. మినిమం వేజ్ ప్రకారం తప్ప నిసరిగా జీతాలిచ్చేలా చర్యలు తీసుకో వాలన్నారు. విద్యా సంవత్సరం మధ్య లోనే టీచర్లను తీసేసే పద్ధతిని అరికట్టాలని కోరారు.

కంటి వెలుగు బృందానికి సీఎస్ అభినందనలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



సచివాలయంలో కంటి వెలుగు పరీక్షలు నిర్వహించిన బందాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అభినందించారు. హైదరాబాద్ డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఎ.పద్మజ ఆధ్వర్యంలో వైద్య బందం గత 10 రోజులుగా 1,240 మందికి కంటి పరీక్షలు నిర్వహిచారు. 550 మందికి రీడింగ్ గ్లాసెస్, 404 మంది కి రెఫరల్ కంటద్దాలకు సిఫారసు చేశారు. కంటి పరీక్షలు ముగిసిన సందర్భంగా గురువారం నిర్వహించి న సమావేశంలో డాక్టర్లు దీప్తి ప్రియాంక, మనోజ్ రెడ్డి, మాధురి తోపాటు సందీప్, దాసీ రెడ్డి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా....

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా బీజేపీ ఎంపీలు నోరు మెదపడం లేదని తెలంగాణ రాష్ట్ర పోలీస్ గృహ నిర్మాణ సంస్థ లిమిటెడ్ చైర్మెన్ కోలేటి దామోదర్ విమర్శించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

డిమాండ్ నోటీసు

ఎడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: యు67100ఎంహెచ్2007పిఎల్‌సి174759
రిటైల్ సెంట్రల్ & రిజిస్టర్డ్ కార్యాలయం: ఎడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్డు, కలీనా, ముంబయి-400 098.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 2002లోని సెక్షన్ 13(2) ("ద యాక్ట్") మరియు రూల్ 3(1)తో పాటు చదవవలసిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ప్రకారం

[illegible]

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/లోన్ అకౌంట్ నెంబర్	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	ట్రస్ట్ వివరాలు & అసైనర్
18	1) శ్రీ ఓ.చంద్రశేఖర్ ("రుణగ్రహీత") 2) శ్రీమతి ఓ.కాంతమ్మ (సహ-రుణగ్రహీత/హామీదారు) ఎల్ఎఎన్ ఎల్‌హెచ్‌సిఇ0000057839	02-12-2022 రూ.11,08,012.76	[illegible]

[illegible]

తేదీ: 02-02-2023
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ
సం/- అధీకృత అధికారి ఎడెల్‌వీస్ అస్సెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
Edelweiss

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
అటవీ మండలాధికారి కార్యాలయం, కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

వేలం ప్రకటన

ఆర్.సి.నెం. 1/2023/ఎస్2 తేది: 31.01.2023

ఇందుమూలంగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ సుదహరించిన జీడి మరియు మామిడి ఫలసాయమును 2023 సంవత్సరం అనగా అగ్రిమెంట్ ఖాయపరచిన తేది. 30.06.2023 వరకు సేకరించుటకు కొత్తగూడెం అటవీ మండలాధికారి గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని తేది.08.02.2023న కొత్తగూడెం అటవీ మండలాధికారి వారి కార్యాలయము నందు ఉ.11.00గం.ల నుండి బహిరంగముగా వేలము జరుపబడును. దాతకొండ బీటు యందు ప్లాట్ నెంబరు 1 నుండి 8 లలో 1167 మామిడి మరియు 385 జీడిమామిడి చెట్లు ఉన్నవి. తదుపరి వివరాలకు పై కార్యాలయంలో సంప్రదించగలరు.

సం/- అటవీ మండలాధికారి, కొత్తగూడెం

DIPR R.O.No. 3375-DP/CL/ADVT/1/2022-23

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా ఆర్&బి ఆఫీసర్ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు) వారి కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

టెండరు ప్రకటన

నిట్ షార్ట్ నోటీసు నెం.ఇఇ/ఆర్&బి/ఎండిసిఎల్/24/2022-23, తేది: 30.01.2023

పని పేరు: 1) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ఎంసి పల్లి మండలం, జగన్‌గూడ గ్రామపంచాయతీ, సమస్‌పోల్ పీర్ల నుండి బుస్స సత్యనారాయణ ఇంటి వరకు సిసి రోడ్డు వేయుట. 2) ఇ.నెం.14-208/ఏ నుండి 14-204 వరకు మేడ్చల్ మున్సిపాలిటీ, వార్డు నెం.4, కిస్టాపూర్ గ్రామంలో సిసి రోడ్డువేయుట. 3) మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జవహర్‌నగర్ మున్సిపాలిటీ, డివిజన్ నెం.16, అరుంధతి నగర్‌లోని రాకేష్ కిరణా షాప్ నుండి మజీద్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ & సిసి రోడ్డు వేయుట. పూర్తి ఈసివి: రూ.25.00 లక్షలు. దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 30.01.2023న సా.6.00గం.లకు. టెండర్ల స్వీకరణ తేది: 06.02.2023న మ.03.30గం.లకు. టెండర్లు తెరుచు తేది: 06.02.2023న సా.4.30గం.లకు. తదుపరి వివరాలను www.tender.telanagana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- జిల్లా ఆర్&బి ఆఫీసర్

DIPR R.O.No. 3370-DP/CL/ADVT/1/2022-23

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేట జిల్లాలో మట్టంపల్లి మండలంలోని పెదవీడు గ్రామంలోని సర్వే నెం.540(పి) వద్ద కేంద్రీకృతమై ఉన్న మెసర్స్ ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ యొక్క సుల్తాన్‌పూర్ తండా గనికి పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి క్లియరెన్స్ లభించింది. భారత ప్రభుత్వం యొక్క ఆదేశం నెం. ఇసి23ఎ001టీజి110045, తేది:27-01-2023 ప్రకారం 0.05 నుంచి 1ఎంపిటిఎ వరకు విస్తరణ కోసం ఎంఓఇఎఫ్& సిసికి అనుగుణంగా అనుమతి లభించిందని తెలియజేయనైనది. పర్యావరణ శాఖ యొక్క వెబ్‌సైట్ www.parivesh.nic.in నుంచి దీనికి సంబంధించిన ఉత్తర్వు కాపీని పొందవచ్చును.

సం/-
రవిశంకర్ డి
మెసర్స్ ఎన్‌సిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

వెలువడినది



గాంధీజీ హంతకుడు పుస్తకంలో రచయిత ధీరేంద్ర కె. ఝా అపారమైన సమాచారం, సాధికారిక ఆధారాల ద్వారా ఒక ఉన్మాది రాజకీయాలను, మానసిక ప్రవృత్తిని ఎలాంటి హడావిడి లేకుండా ప్రశాంతంగా బట్టబయలు చేశారు. ప్రస్తుత వినాశకర పరిస్థితిని అర్థం చేసుకోవడానికి కావలసిన అధునిక భారతదేశపు రహస్య దుర్మార్గ చరిత్రను కూడ తేటతెల్లం చేశారు.

గాంధీజీ హంతకుడు
గాడ్సే జీవితం ఆలోచనలు అనుబంధాలు
ధీరేంద్ర కె. ఝా
వెల: ₹ 300/- పేజీలు : 296

ప్రతులకు: **నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్**
సెల్: 9490099437, 063
బ్రాంచీలు : హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె), వరంగల్, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్
For Online Purchase : Flipkart
website : www.navatelanganabooks.com
Fb Page : navatelanganapublishinghouse

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ

ఫారం-6
(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)
మరియు
(ఆక్ట్ నెం.21 ఆఫ్ 2017, తెలంగాణ ప్రభుత్వం గెజిట్ పబ్లికేషన్ నెం.22 తేది: 17-05-2017 ప్రకారం)
కలెక్టర్, సంయుక్త కలెక్టర్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

ప్రాథమిక నోటిఫికేషన్

ఫైల్ నెం.డి1/14/2018 తేది: 02-01-2023

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, నల్గొండ గారి ఆదేశానుసారం నల్గొండ జిల్లా, కిష్టరాయనిపల్లి మజిర వింజమూర్ గ్రామం చింతపల్లి మండలం విస్తీర్ణం ఎ.23.02 గుంటల భూమి ప్రజాప్రయోజనార్థం అనగా శ్రీరామరాజు విద్యా సాగర్ రావు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కిమీ 51.00 నుంచి 51.700 వరకు డిండి మెయిన్ కెనాల్ నిర్మాణము నిమిత్తం ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందును భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం,2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

తెలంగాణ ప్రభుత్వం వారు జి.ఓ. యం.ఎస్. నెం.39, ఇరిగేషన్ & కాడ్ (ఎల్.ఎ., ఆర్& ఆర్/ఎ2) డిపార్ట్‌మెంట్ తేది:30-06-2017 ద్వారా భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 2013 (యాక్ట్ నెం.30)లోని చాప్టర్-2 మరియు చాప్టర్-3లోని నిబంధనలను మినహాయించనైనది.

నిర్వాసిత కుటుంబాల పునరావాస, పునరుపాధి అంశాలను జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్, నల్లగొండ గారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల నెం.19, రెవెన్యూ (జే.ఎ. అండ్ ఎల్.ఎ.) తేది:11-02-2015 ప్రకారం ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నియమించబడినారు.

కావున ఈ ప్రాజెక్ట్‌కు కు క్రింద నల్లగొండ జిల్లా, వింజమూర్ గ్రామం చింతపల్లి మండలం విస్తీర్ణం ఎ.23.02 గుంటల భూమి ఈక్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

గ్రామము: కిష్టరాయనిపల్లి మజిర వింజమూర్ మండలము: చింతపల్లి

సర్వే నెం. భూమి స్వభావము, హక్కు స్వభావము, విస్తీర్ణం		పట్టాదారు పేరు / తండ్రి పేరు	భూమిపై చెట్లు/ పైపు లైను/ బావి/బోరు/ ఇతరములు
1	2	3	4
165 పట్టా/మెట్ట 4.28	4.28	వల్లపు రామచంద్రు తండ్రి చిన్నయ్య	3 తాటిచెట్లు
		వల్లపు పేద చిన్నయ్య తండ్రి గురువయ్య	-
		వల్లపు జంగయ్య తండ్రి గురువయ్య	-
		వల్లపు అంజయ్య తండ్రి గురువయ్య	-
		వల్లపు లక్ష్మయ్య తండ్రి గురువయ్య	-
		వల్లపు సోమయ్య తండ్రి చిన్నయ్య	-
		వల్లపు రామయ్య తండ్రి సోమయ్య	-
		వల్లపు పర్వతాలు తండ్రి సోమయ్య	-
		వల్లపు క్రిష్ణ తండ్రి నరసింహ	-
		వల్లపు అంజయ్య తండ్రి నరసింహ	-
168 పట్టా/మెట్ట 2.26	2.26	బుసిరెడ్డి అనురూప్ రెడ్డి తండ్రి సరేందర్ రెడ్డి	-
169 పట్టా/పట్టా 12.15	1.28	వల్లపు అంజయ్య తండ్రి పెద్దయ్య	-
	1.27	వల్లపు క్రిష్ణయ్య తండ్రి నర్సయ్య	20 తాటిచెట్లు
	1.32	వల్లపు పేద చిన్నయ్య తండ్రి నర్సయ్య	10 తాటిచెట్లు
	0.35 1/2	పొందాల అంజనేయులు తండ్రి కృష్ణ	-
	0.35 1/2	బోసేట్టి భాస్కర్ తండ్రి లక్ష్మయ్య	-
	1.31	వల్లపు చిన్న చిన్నయ్య తండ్రి రామచంద్రయ్య	-
	1.35	వల్లపు రాములమ్మ భర్త చిన్నయ్య	-
	1.31	వల్లపు క్రిష్ణయ్య తండ్రి నర్సయ్య	-
	2.00	జర్పు భోజ్యా తండ్రి భూర్య	-
	0.20	బట్ల చంద్రమ్మ భర్త మల్లయ్య	-
	0.33	నల్ల వాత్ క్రిష్ణయ్య తండ్రి బీచ్య	
మొత్తము	ఎ. 23.02 గుంటలు		

ఇట్టి నోటిఫికేషన్ భూసేకరణ భూనిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం, 2013 (నెం. 30/2013)లోని నియమంలోని సెక్షన్ 11(1) ప్రకారం సంబంధిత భూయజమానులకు సరియైన భూనష్టపరిహారం చెల్లించుటకుగాను నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాను మరియు వివరములు జిల్లా కలెక్టర్, నల్లగొండ మరియు భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక కలెక్టర్ (భూ.సే.),ఏ.యం.ఆర్.పి., నల్లగొండ గారి కార్యాలయంలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైన పని దినములలో కార్యాలయ వేళలలో తనిఖీ చేసుకోవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, నల్గొండ గారు ప్రత్యేక కలెక్టర్ (భూ.సే.),ఏ.యం.ఆర్.పి., నల్లగొండ గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) ప్రకారం పైన చూపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయంలో జిల్లా కలెక్టర్, నల్గొండ గారి అనుమతి లేకుండా ప్రాథమిక ప్రకటన జారీ తేదీ నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయంలో సంబంధిత భూ యజమానులు ఏదైన అభ్యంతరములున్న యెడల చట్టంలోని సెక్షన్ 15 ప్రకారం జిల్లా కలెక్టర్, ప్రత్యేక కలెక్టర్ (భూ.సే.),ఏ.యం.ఆర్.పి., నల్లగొండ గార్లకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది. ఇట్టి ప్రకటన జారీ చేసిన (60) దినముల లోపల ఏమైనా అభ్యంతరములున్న యెడల వారి అభ్యంతరములు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసి ఉన్నది.

సం/- ప్రత్యేక కలెక్టర్ (భూ.సే.) ఆ.పూ.భా. ఏ.యం.ఆర్. ప్రాజెక్ట్, నల్లగొండ. ప్రత్యేక ఉప కలెక్టరు (భూ.సే.) డి.యం.సి. & సి.బి.ఆర్. నల్లగొండ
సం/- సంయుక్త కలెక్టర్, నల్లగొండ
సం/- జిల్లా కలెక్టర్ నల్గొండ

DIPR Ro.No.1191/LA-PP/Advt/Pub/2022-23

తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా

జి2/1308/2022 తేది:28-12-2022
గెజిట్ నెం.257/22

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారం

ఫారం-6
(ప్రాథమిక ప్రకటన)

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట్ మండలంలోని లింగోటం గ్రామము వద్ద ప్యాకేజి నెం.30 అచ్చంపేట్ బ్రాంచి కెనాల్ గ్రామ పరిధి నందు ఈక్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.1.16 గుంటలు/సెంట్లు భూమి ప్రజాప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ బ్రాంచి కెనాల్ నిమిత్తం సేకరించవలసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.లు 1.16 గుంటలు భూమి అచ్చంపేట్ బ్రాంచి కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయదమైనది. సేకరించదానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్
గ్రామము: లింగోటం మండలం: అచ్చంపేట్ జిల్లా: నాగర్‌కర్నూల్

క్ర. సం.	[illegible]	[illegible]	[illegible]	[illegible]	పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏదైనా హక్కులు గల ఇతర వ్యక్తులు	సరిహద్దులు				చెట్లు		నిర్మాణం	
1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
1	211	పట్టా	మెట్ట	1.16	గాలిమూడి రత్నమ్మ భర్త స్వామినాథం గాలిమూడి వాల్మీశ్వరయ్య తండ్రి లింగమ్మ	212	224	213	208	లేవు	లేవు	లేవు	లేవు
మొత్తము				1.16									

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టం, 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయదమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12లో గల అధికారాలను జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు, ప్రత్యేక ఉపకలెక్టర్, యంజిఎల్ఐయస్‌పి నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించుకోవచ్చును.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి జిల్లా కలెక్టర్ గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ,విక్రయాలు లేదా ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టర్, యం.జి.ఎల్.ఐ.యస్.పి. నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలను దాఖలు చేసుకోవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును,లేనిచో స్వీకరించబడదు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయం పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms.No.51, తేది:26-07-2017 ద్వారా భూసేకరణ, నష్ట పరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము, 2013లోని అధ్యాయము-2 మరియు అధ్యాయము-3 అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహార భద్రత నుంచి మినహాయింపు ఇవ్వడము జరిగింది.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే.) (ఎఫ్ఏసి), యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్, నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR Ro.No.1185/LA-PP/Advt/Pub/2022-23

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ -శాఖ
జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి వారి ప్రాథమిక ప్రకటన

ఫారం-6
(ప్రాథమిక ప్రకటన)
సెక్షన్ 11(1) ఆఫ్ ది యాక్ట్ 30/2013 చూడుము)

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. ఫైల్ నెం.జి/3115/2022 తేది: 31-01-2023
గెజిట్ నెం. 01/2023 తేది: 31-01-2023
ఫైల్ నెం.సి/229/2022 తేది: 21-01-2023

తెలంగాణ ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలము దాతార్‌పల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.30.11 గుంటల భూమి ప్రజాప్రయోజనార్థం అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ 16వ ప్యాకేజి క్రింద నృసింహ సాగర్ (బస్వాపూర్) రిజర్వాయర్ నిర్మాణము/ఏర్పాటు కొరకు చేయు భూసేకరణలో ముంపుకు గురవుతున్న లప్పానాయక్ తండా/ లక్ష్మీనాయక్ తండా గ్రామం నిర్వాసితులకు ఆర్ & ఆర్ సెంటర్ ఏర్పాటు కోసం దిగువ భూమి అవసరమైయున్నదని భావించినందును భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం, 30/2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

ప్రభుత్వం ఉత్తర్వులు జి.ఓ. ఎం.ఎస్. నెం.35, (ఇ.& సిఎడి) తేది: 30-06-2017 ప్రకారం కాళేశ్వరం ప్రాజెక్టు మినహాయించిన పరిధిలో ఉన్నందున చాప్టర్-2 లోని సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక మరియు చాప్టర్-3లోని ఆహార భద్రత పరిరక్షణ వంటి అంశములు వర్తించవు. కేంద్ర పర్యావరణ శాఖలేఖ నెం. J-12011/1/2017-IA-R, Government of India, Ministry of Environment, Forest & Cliamte Change (IA.I.Division), date. 22.12.2017 ద్వారా ఇట్టి ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులు ఇచ్చినట్లుగా రిక్విజిషన్ అథారిటీ వారు రిక్విజిషన్ నందు తెలియపరచినారు.

కావున ఈ ప్రాజెక్ట్‌కు క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతార్‌పల్లి గ్రామములో విస్తీర్ణం ఎ.30.11 గుంటల భూమి యొక్క వివరములు, ఈక్రింద చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

గ్రామము: దాతార్ పల్లి మండలము: చింతపల్లి జిల్లా : యాదాద్రి భువనగిరి

భూసేకరణ ఉద్దేశ్యం : నృసింహ సాగర్ (బస్వాపూర్) రిజర్వాయర్ నిర్మాణము/ఏర్పాటు కొరకు చేయు భూసేకరణలో లప్పానాయక్ తండా/లక్ష్మీనాయక్ తండా గ్రామం నిర్వాసితులకు ఆర్ & ఆర్ సెంటర్ ఏర్పాటు గురించి

క్ర. స.	సర్వే నెంబర్ విస్తీర్ణం	భూమి రకం (ఖుష్కి/తరి) పట్టా/ ప్రభుత్వ/ ఇనాం	భూ సేకరణ చేయు విస్తీర్ణం (ఎకరాలు)	పట్టాదారు పేరు తండ్రి పేరు	అనుభవదారు పేరు / తండ్రి పేరు	వివిధ కట్టడములు మరియు చెట్లు రకము
1	2	3	4	5	6	7
1	294 30-16	లావునిపట్టా	0.35		కల్లె లక్ష్మీ భర్త సర్వయ్య	(3) వేప, (12) సీతాఫలి చెట్లు
2		లావునిపట్టా	0.26 1/2	కూర సత్తయ్య తండ్రి సర్వయ్య	ఉన్నా మహత భర్త రాజు	(3) వేప, (8) సీతాఫల
3		లావునిపట్టా	0.26 3/4	కూర లక్ష్మీ నర్సమ్మ భర్త సాయిలు		(2) వేప, (6) సీతాఫల
4		లావునిపట్టా	0.26 3/4	కూర నారాయణ తండ్రి సర్వయ్య	ఉన్నా మహత భర్త రాజు	(2) వేప, (2) సీతాఫల (1) రేగుచెట్టు
5		లావునిపట్టా	2.16	పెంటబోయిన బాలమ్మల్లయ్య తండ్రి రామయ్య	పెంటబోయిన బాల మల్లయ్య తండ్రి రామయ్య	(3) వేప, (10) సీతాఫల
6		లావునిపట్టా	5.20	మాటూరి అబ్బయ్య తండ్రి గోపయ్య	మాటూరి అబ్బయ్య తండ్రి గోపయ్య	(7) బోరు, (18) వేప, (40) సీతాఫల (2) సైకిల్ (3) పోలుల, (1) చింత, (1) మునగ (2) చిన్నగుడి
7		లావునిపట్టా	1.33	పెంటబోయిన నర్సయ్య తండ్రి వెంకటే నర్సయ్య	పెంటబోయిన నర్సయ్య తండ్రి వెంకటే నర్సయ్య	(6) వేప, (22) సీతాఫల
8		లావునిపట్టా	1.20	మేకల రాజు తండ్రి మల్లయ్య	మేకల రాజు తండ్రి మల్లయ్య	(6) వేప, (22) సీతాఫల
9		లావునిపట్టా	2.05	పెంటబోయిన రాములు తండ్రి పెంటయ్ నర్సు	పెంటబోయిన రాములు తండ్రి పెంటయ్ నర్సు	(3)వేప, (17)సీతాఫల
10		లావునిపట్టా	1.20	మేకల కొమరయ్య తండ్రి నర్సయ్య	మేకల కొమరయ్య తండ్రి నర్సయ్య	(5) వేప, (23)సీతాఫల
11		ప్రభుత్వపోరంబోకు	12-28	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	
	మొత్తం విస్తీర్ణం		30-11			

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) అనుసరించి సంబంధిత వ్యక్తులందరికి తెలియజేయు నిమిత్తం జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాను, ఏదైన పని దినము మరియు పని వేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు రెవెన్యూ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/ జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, రాజస్వ మండలాధికారి, భువనగిరి, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ (12) ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది. సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి అనుమతి లేకుండా ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తేదీ నుండి అనోటిఫికేషనులో ప్రకటించిన భూములకు సంబంధించి ఎటువంటి కొనుగోలు, అమ్మకం, తనఖా మొదలగు చర్యలు చేపట్టరాదు. సెక్షన్ 15 ప్రకారం, ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారీ తరువాత పైన చూపించిన భూములలో ఏలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూసేకరణపై అభ్యంతరములున్నచో ఇట్టి వ్యక్తులు, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన (60) దినముల లోపు భూసేకరణ అధికారి ముందు వారి అభ్యంతరములు వ్రాత పూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండలాధికారి భువనగిరి
సం/- జాయింట్ కలెక్టర్, యాదాద్రి భువనగిరి
సం/- జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR Ro.No.1196/LA-PP/Advt/Pub/2022-23

కార్పొరేట్ శక్తుల అనుకూల బడ్జెట్

- మోడీ మాటలలో నక్కకు నాగలోకానికి తేడా
- బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు సమరశీల పోరాటాలు : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ - నల్లగొండ

ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ 2023-24 ఆర్థిక సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు మాత్రమే అనుకూలమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ పేదరికాన్ని రూపుమాపేదిగా లేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారన్నారు. వ్యవసాయంలో సంక్షోభాన్ని నివారించే విధంగా కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు లేవన్నారు. మోడీ మాటలు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల రుణమాఫీకి రూ.11లక్షల కోట్లను మంజూరు చేయగలిగింది కానీ, రైతుల సంక్షేమం కోసం నాలుగు లక్షల కోట్లను కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. గత బడ్జెట్‌కు ఈ బడ్జెట్ కేటాయింపులు పరిశీలిస్తే.. వ్యవసాయ రంగానికి కేటాయింపులు రూ.28 వేల కోట్లు, ఎరువుల సబ్సిడీలో రూ.50వేల కోట్లకు కోతలు విధించారన్నారు. పంటల బీమా పథకానికి 12 శాతం, ప్రధానమంత్రి కిసాన్ యోజన పథకానికి 13 శాతం కేటాయింపుల్లో తగ్గించారన్నారు. విపత్తుల కారణంగా పంట నష్టపోయిన రైతాంగాన్ని, పంటకు కనీస మద్దతు ధర, క్రాప్ ఇన్సూరెన్స్‌కు కేటాయింపులు లేవన్నారు. పేద, మధ్యతరగతికి ఏమాత్రం ప్రయోజనం లేదని విమర్శించారు. కనీస మద్దతు ధర గ్యారెంటీ చట్టం కోసం రైతులు ఉద్యమిస్తున్న తరుణంలో బడ్జెట్లో ఆ ప్రస్తావని లేదని వాపోయారు. ప్రధాని మోడీ రైతాంగ ద్రోహిగా ఎప్పటికీ మిగిలిపోతారన్నారు. దేశాన్ని అప్పుల కుప్పగా మార్చే కుట్ర చేస్తున్నారన్నారు. మోడీకి నిజాయితీ ఉంటే ఇప్పటికైనా అదానీపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన వాటాను గణనీయంగా తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం రాష్ట్రాల నుంచి వచ్చే పన్నుల్లో కేంద్రం 42శాతం తిరిగి రాష్ట్రాలకు ఇవ్వగా.. ఇప్పుడు దాన్ని 41 శాతానికి తగ్గించిందన్నారు. తెలంగాణకు కేవలం 2.133 శాతం మాత్రమే తిరిగి వస్తోందని.. అది కూడా సకాలంలో కేంద్రం ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర నదులపై కేంద్రం బోర్డులు వేసి, తన ఆధీనంలోకి తీసుకుందని ఆరోపించారు. మంజూరు చేసిన రైల్వేలైన్లకు నిధుల కేటాయింపు తగ్గిందని, దశాబ్దాల తరబడి మంజూరైన కొన్ని పనులు పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంపై కేంద్రం కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తున్నట్టు ఈ బడ్జెట్‌లో స్పష్టమైందన్నారు. 2022-23లో ఉపాధి హామీ చట్టానికి రూ.89,400 కోట్లు కేటాయించగా.. ఈ బడ్జెట్‌లో రూ.60,000 కోట్లకే పరిమితం చేశారన్నారు. ఆహార సబ్సిడీ, గ్యాస్‌పై సబ్సిడీని కూడా తగ్గించారన్నారు. ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రతి ఒక్కరూ సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రాష్ట్ర బడ్జెట్లో రూ.5వేల కోట్లు కేటాయించాలి

- కల్లుగీత కార్మిక సంఘం డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే 2023 - 24 బడ్జెట్‌లో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎంవీ రమణ, బెల్లం కొండ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. వీరికి ఎలాంటి ఆధారం లేదని పేర్కొన్నారు. ప్రమాదమని తెలిసి కూడా బతుకుతెరువు కోసం వృత్తిని చేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 550 మంది ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి జారి పడ్డారనీ, వీరిలో 90 మంది చనిపోయారని తెలిపారు. 460 మంది వికలాంగులయ్యారని పేర్కొన్నారు. వీరికి ఎలాంటి రుణ సౌకర్యం కల్పించలేదని పేర్కొన్నారు. గత బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించినట్టు చెప్పి, ఒక్క పైసా ఖర్చు చేయలేదని గుర్తుచేశారు.

గిరిజన సంక్షేమ టీచర్లకు త్వరలో బదిలీలు, పదోన్నతులు : టీపీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు త్వరలోనే బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టే అవకాశముందని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వై అశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ తెలిపారు. ఈ మేరకు అందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేయాలంటూ గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు వి సర్వేశ్వర్‌రెడ్డిని గురువారం వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. త్వరలోనే బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేస్తామనీ, అందుకవసరమైన శాఖాపరమైన నిర్ణయాలు తీసుకున్నామని హామీ ఇచ్చారని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖలోని అన్ని ఖాళీలను ప్రకటించి నింపాలని కోరారు. బాలికల పాఠశాలల్లో పనిచేస్తున్న 50 ఏండ్లలోపు వయసున్న పురుష ఉపాధ్యాయులకు తప్పనిసరి బదిలీ చేయాల్సి వస్తే ప్రత్యేక పాయింట్లు ఇవ్వాలని సూచించారు. రవాణా సౌకర్యం లేని కొండ ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు బదిలీల్లో అదనపు (హెచ్ఆర్ఏ) పాయింట్లు కేటాయించాలని కోరారు. దీనిపై సర్వేశ్వర్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ అదనపు ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డైలీ వేజ్, అవుట్ సోర్సింగ్
కార్మికుల వేతనాలు చెల్లించాలి

- గిరిజన హాస్టల్ వర్కర్ల వేతనాల కోసం శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తా : ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ - అడిక్ మెట్

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న డైలీ వేజ్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గిరిజన హాస్టల్ వర్కర్ల వేతనాల కోసం శాసనమండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తానని చెప్పారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, హాస్టల్స్ డైలీ వేజ్, అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద గురువారం చేపట్టిన నిరాహార దీక్షలో నర్సిరెడ్డి మాట్లాడారు. 39 నెలలుగా అవుట్ సోర్సింగ్ కార్మికులకు ప్రభుత్వం వేతనాలు చెల్లించకపోవడం దురదృష్టకరమని, అత్యంత చిన్న స్థాయి కార్మికులు, ఆదివాసీ గిరిజనులు శ్రమ చేసినా వేతనాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలకు సంబంధించి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న రూ.9 కోట్ల 15 లక్షల చెక్కుకు వెంటనే క్లియరెన్స్ ఇచ్చి కార్మికులకు అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డైలీ వేజ్ కార్మికులకు సంబంధించిన రూ.13 కోట్ల 65 లక్షల వేతనాల బడ్జెట్‌పై ఆర్థిక శాఖ విధించిన ఫ్రీజింగ్ ఎత్తివేయాలన్నారు. శాశ్వత ప్రాతిపదికన కార్మికులను నియమించాల్సిన గిరిజన విద్యాశాఖలో డైలీ వేజ్, అవుట్ సోర్సింగ్ పేరుతో నియమించడం అన్యాయమని, అలాంటిది వారి వేతనాలు పెండింగ్ పెట్టడం దారుణమన్నారు. వీరందరికీ చట్టబద్ధమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు. పర్మినెంట్ చేయడంతో పాటు నెలనెలా వేతనాలు చెల్లించే విధంగా శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని చెప్పారు. కార్మికుల పోరాటానికి అండగా ఉంటానన్నారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ మాట్లాడుతూ.. గిరిజన కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపటం తగదని, హాస్టల్ వర్కర్స్‌అందరికీ లాక్‌డౌన్ కాలానికి పూర్తిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీవో నెంబర్ 212ను, జీవో నెంబర్ 16ను సవరించి హాస్టల్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి నెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించాలని కోరారు. హాస్టల్ వర్కర్లను మాత్రం 39 నెలలుగా పస్తులు ఉంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యూనిఫామ్ బట్టలు, గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే మార్చిలో రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య ప్రసంగించారు. కార్మికులు సమ్మె చేయడం మూలంగా విద్యార్థుల చదువులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే గిరిజన సంక్షేమ శాఖ విద్యార్థులం దరినీ పోరాటాల్లోకి తీసుకొస్తామని హెచ్చరించారు. గిరిజన కార్మికులకు ఉపాధ్యాయులు అండగా ఉంటారని చెప్పారు. నిరాహార దీక్షకు హాస్టల్ డైలీ వేజ్ అవుట్ సోర్సింగ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు నాయకత్వం వహించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, వివిధ జిల్లాల నాయకులు హిరాలాల్, పద్మ, సంగ్యా నాయక్, రవి, సుమిత్ర, నిలయ్య, అనురాధ, అనిత భాయ్, లక్ష్మణ్ నాయక్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య దీక్షలో ఉన్న నాయకులకు సాయంత్రం నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కె.బ్రహ్మచారి, రాజేందర్, ఎస్ఎఫ్ఐ హైదరాబాద్ అధ్యక్షులు లెనిన్, హాస్టల్ వర్కర్స్ నాయకులు జోడి లక్ష్మి, రమేష్, బాబు సింగ్, ఇ.పద్మ, వివిధ జిల్లాల నుంచి హాస్టల్ వర్కర్లు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్లస్థలాలిస్తాం

- ఆరోగ్య కార్డుల సమస్యను పరిష్కరిస్తాం : హెచ్‌యూజే డైరీ ఆవిష్కరణలో మంత్రి హరీశ్‌రావు
- మంత్రులు సబిత, ప్రశాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి హాజరు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి టి హరీశ్‌రావు చెప్పారు. జర్నలిస్టులకు ఇండ్లస్థలాలిస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్య కార్డుల సమస్యను పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయనీ, అందరికీ మేలు జరిగేలా ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరలో నిర్ణయం తీసుకుంటారని అన్నారు. హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే-టీడబ్ల్యూజేఎఫ్) నూతన సంవత్సరం డైరీని మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, పి సబితా ఇంద్రారెడ్డి గురువారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రుల దృష్టికి హెచ్‌యూజే నాయకులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రయివేట్ ఆస్పత్రుల్లో జర్నలిస్టుల ఆరోగ్య కార్డులను పూర్తిస్థాయిలో అనుమతించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూజే అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బొల్లె జగదీశ్వర్, కోశాధికారి బి రాజశేఖర్, ఉపాధ్యక్షులు ఎం రమేష్, జాయింట్ సెక్రటరీ క్రాంతి, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఈ చంద్రశేఖర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు 7 నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర వైద్యవిద్య సంచాలకుల పరిధిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులకు ఈ నెల ఏడు నుంచి 14 వరకు హైదరాబాద్ వెంగళరావునగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ప్రాంగణంలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయనున్నట్టు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డ్ (ఎంహెచ్ఎస్ఆర్‌బీ) సభ్య కార్యదర్శి తెలిపారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు తమకు కేటాయించిన తేదీని, సెషన్ ను తెలుసుకునేందుకు బోర్డు వెబ్‌సైట్‌ను చూడాలని సూచించారు. వెరిఫికేషన్‌కు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాల్సి ఉంటుంది.

పేదలకు ప్రపంచ స్థాయి విద్య అందించాలి

వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

- రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి వసతి గృహ నిర్మాణానికి శంకుస్థాపన



వసతి గృహ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ-రాజేంద్రనగర్

రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి పేరుతో పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించడానికి అంతర్జాతీయ స్థాయిలో ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని ఆర్థిక మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు ట్రస్టు సభ్యులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని సాగర్ హిల్స్‌లో 15 ఎకరాల్లో నిర్మిస్తున్న రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి వసతి గృహానికి గురువారం మంత్రులు ప్రశాంత్ రెడ్డి, నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి వసతి గృహం నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ రూ.10 కోట్లు, 15 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్టు తెలిపారు. ఇక్కడ వసతి గృహంతోపాటు అంతర్జాతీయ ప్రమాణాల్లో యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. పేద పిల్లలకు ప్రపంచ స్థాయి విద్యను అందించడానికి కృషి చేయాలని ట్రస్ట్ సభ్యులకు సూచించారు. వసతి గృహ నిర్మాణానికి తక్షణం రూ.5 కోట్లు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వసతి గృహ నిర్మాణంతోపాటు పక్కనే ఎకరా స్థలాన్ని రహదారి కోసం ఇవ్వడానికి సీఎం కేసీఆర్‌తో చర్చిస్తానని చెప్పారు. రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి అంటే సీఎం కేసీఆర్‌కు ఎంతో అభిమానం అన్నారు. పేద ప్రజలు చదువుకోవడానికి వసతి గృహాలు, కళాశాలలు కట్టించి ఎంతో మానవ తావాదిగా రాజా బహదూర్ వెంకట రామిరెడ్డి చరిత్రలో నిలిచిపోయారని చెప్పారు. ఆయన ఆశలకు అనుగుణంగా ట్రస్టు సభ్యులు పనిచేయాలని మంత్రి సూచించారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాజా బహదూర్ వెంకటరామిరెడ్డి కళాశాలలో తాను కూడా చదువుకున్నానని చెప్పారు. అప్పట్లోనే బాలికల కోసం ప్రత్యేక వసతి గృహం నిర్మించడం ద్వారా తనలాంటి వాళ్లు ఎందరో అందులో చదువుకొని గొప్ప వాళ్లు అయ్యారని అన్నారు. ఈ సొసైటీకి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, ఎమ్మెల్సీ వాణీదేవి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితాలక్ష్మారెడ్డి, కెప్టెన్ లక్ష్మీకాంత్ రెడ్డి, ధనుంజయ పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా పాలన

- జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధి బృందం సమావేశంలో సీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలకు చేరువగా పాలనను తీసుకెళ్తున్నామనీ, తెలంగాణ చిన్నరాష్ట్రమైనప్పటికీ వివిధ రంగాల్లో గుణాత్మక అభివృద్ధి సాధించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో జాతీయ రక్షణ కళాశాల ప్రతినిధి బృందంతో ఆమె సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. వేసవిలోనూ పరిశ్రమలకు, వ్యవసాయానికి 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. తద్వారా, వ్యవసాయంలో అద్వితీయమైన పురోగతి సాధించామనీ, ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయ వృద్ధి సాధించామని వివరించారు. రాష్ట్రంలో 2014 లో 5.05 లక్షల కోట్ల రూపాయలున్న జీఎస్‌డీపీ 2022 -2023 నాటికి రూ.13.27 లక్షల కోట్లకు చేరుకుందని తెలిపారు. అదేవిధంగా రూ.1 .24 లక్షలు ఉన్న తలసరి ఆదాయం రూ 3 .17 లక్షలకు చేరుకుందని వెల్లడించారు. పరిపాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలను విభజించామని తెలిపారు. పట్టణాభివృద్ధిని ప్రోత్సహించడానికి అనేక కొత్త మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని చెప్పారు. మిషన్ భగీరథ పథకం తాగునీటి సమస్యను తగ్గించడమే కాకుండా అనేక ఆరోగ్య సంబంధిత సమస్యలను పరిష్కరించడంలోనూ దోహదపడిందని తెలిపారు. ఆరోగ్య రంగంలో వివిధ అంశాల్లో అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రాలలో తెలంగాణా ఒకటన్నారు. హరితహారం ద్వారా 7.7 శాతానికి పచ్చదనం పెరిగిందని తెలిపారు. ఎన్‌డీసీ ఫ్యాకల్టీ ఇన్‌ఛార్జి ప్రియాంక్ భారతి నేతత్వంలోని బృందసభ్యులు మాట్లాడుతూ.. పథకాల ద్వారా అట్టడుగు స్థాయిలో ఉన్న ప్రజలకు సాధికారత కల్పించడంతోపాటు టి-హబ్, ఇతర కార్యక్రమాల ద్వారా సాంకేతికతను వినియోగించుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు, ఆరోగ్య శాఖ కార్యదర్శి రిజ్వీ, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు ఇతర ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాలను వివరించారు.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డు ఆఫీసు: 27బికెసి, సి 27, జి బ్లాక్, బంద్రా కుర్లా కాంప్లెక్స్, బంద్రా (ఈస్ట్), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జెనెరల్ ఎకె వైద్య మార్గ్, మలాడ్ (ఈస్ట్), ముంబయి-400097. www.kotak.com

వేలం- ప్రకటన

దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/లు దిగువ సూచించినట్లు బంగారు ఆభరణాలు/వస్తువుల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. రుణగ్రహీత/లు వాయిదాలు మరియు బాకీయున్న బకాయి మొత్తాలను తిరిగిచెల్లించుటలో డిఫాల్టయ్యారు మరియు ఫలితంగా ఏదైతే బకాయి మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత/లను కోరుతూ బ్యాంకు నోటీసులను జారీచేసింది. అయితే, రుణగ్రహీత/లు వారి బాకీయున్న బకాయిలను తిరిగిచెల్లించుట/క్లియర్ చేయుటలో విఫలం చెందియున్నందున, బ్యాంకుపేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను బ్యాంకు వేలం వేస్తుంది. దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం దిగువ ఇచ్చిన ప్రదేశాల వద్ద నిర్వహించబడును.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాల వేలం ఇచ్చట నిర్వహించబడును:

తేది: 13 ఫిబ్రవరి-2023 & 14 ఫిబ్రవరి-2023 & 15 ఫిబ్రవరి-2023 సమయం: ఉ.11.00 గం.లు, ప్రదేశం: సంబంధిత బ్రాంచి ఆవరణలో

ApplApac	వినియోగదారుని పేరు	రాష్ట్రం	సబ్ లోకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2162232	అగర్వాల్ అభిషేక్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్ పటేల్ రోడ్	151.20	14-Feb-23
GLN1946766	అన్నాల వెంకటేష్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	41.40	15-Feb-23
GLN2096190	బాచు చిన్న శ్రీనివాస్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	ఆక్స్‌ఫర్డ్ ప్లాజా	15.70	14-Feb-23
GLN2265152	ఫర్హీన్ బేగం	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	14.60	14-Feb-23
GLN2167835	జగర్ల మధు సుధన్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	24.20	15-Feb-23
GLN2071244	కె. ఫణీందర్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	24.90	15-Feb-23
GLN2204059	లంగటి జైపాల్	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	8.80	15-Feb-23
GLN2125943	మల్లాని మమత	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	122.60	14-Feb-23
GLN2125962	మల్లాని మమత	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	137.20	14-Feb-23
GLN2094300	మనోజ్ బోరా	తెలంగాణ	హైదరాబాద్	చందా నగర్	37.20	13-Feb-23
GLN2128260	మనోజ్ బోరా	తెలంగాణ	హైదరాబాద్	చందా నగర్	35.80	13-Feb-23
GLN2311888	మిర్జా ముజఫ్ఫర్ బేగం	తెలంగాణ	హైదరాబాద్	కరీంనగర్	42.20	13-Feb-23
GLN2354843	పి. అరుణ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	మల్కాజ్‌గిరి	18.50	14-Feb-23
GLN2213809	పానుగంటి శిరీష	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	19.90	15-Feb-23
GLN1636625	పరుచూరి మహేష్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	సనత్ నగర్	17.50	14-Feb-23
GLN2150985	పొట్లూరి వీర నాగ సతీష్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	45.10	14-Feb-23
GLN1883215	ఆర్. రాజ్ కిరణ్	తెలంగాణ	హైదరాబాద్	బి.హెచ్.ఇ.ఎల్ టౌన్స్	35.70	13-Feb-23
GLN2211377	సల్మాన్ రాజు పులంకోట	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	28.90	13-Feb-23
GLN2235974	శేషగిరి రావు సొంతి	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	39.30	14-Feb-23
GLN2318773	షేక్ అమీర్	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	21.40	14-Feb-23
GLN2365625	సునిల్ కుమార్ పట్నాయక్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్ పటేల్ రోడ్	11.10	14-Feb-23
GLN2180646	వంజ సాయి కుమార్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	30.00	15-Feb-23
GLN2060540	ఏదుల్ల రాధిక	తెలంగాణ	హైదరాబాద్	అత్తాపూర్	27.10	14-Feb-23
GLN2320519	ఎక్కిరాల బాబు	తెలంగాణ	హైదరాబాద్	బి.హెచ్.ఇ.ఎల్ టౌన్స్	19.90	13-Feb-23
GLN2386095	అన్నెబోయిన రాజు	తెలంగాణ	హైదరాబాద్	అత్తాపూర్	45.50	14-Feb-23
GLN2219210	అర్వాక్ అజ్మీ	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	20.45	13-Feb-23
GLN2151933	బండ వెన్నెల	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	45.70	14-Feb-23
GLN2062261	బండారి పల్లవి	తెలంగాణ	హైదరాబాద్	మహబూబ్‌నగర్	62.40	13-Feb-23
GLN1891650	బత్తిని ఝాన్సీరాణి	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	25.70	13-Feb-23
GLN2273954	బీర రాజు బాబు	తెలంగాణ	హైదరాబాద్	చందా నగర్	29.80	13-Feb-23
GLN2304685	చెన్నారెడ్డి దీపిక	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	23.20	14-Feb-23
GLN2320412	చెరుకుపల్లి ప్రేమ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	18.80	15-Feb-23
GLN2078477	ధోని సురేష్	తెలంగాణ	హైదరాబాద్	అత్తాపూర్	11.70	14-Feb-23
GLN2200952	ఎలిగేటి స్వప్న	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	30.60	13-Feb-23
GLN2283229	గాదె శ్యామ్	తెలంగాణ	హైదరాబాద్	సనత్ నగర్	27.60	14-Feb-23
GLN2266770	గార్లపల్లి ప్రశాంత్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	23.20	13-Feb-23
GLN2336087	హనుమంతరావు కంకణంపాటి	తెలంగాణ	హైదరాబాద్	చందా నగర్	23.30	13-Feb-23
GLN2410770	ఇటెని రమేష్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	18.00	15-Feb-23
GLN2390560	జాతంగి నవీన్	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	30.30	15-Feb-23
GLN2273095	కనపర్తి లక్ష్మి	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	47.00	13-Feb-23
GLN2351690	కనావత్ శరత్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	రామాంతపూర్	44.00	14-Feb-23
GLN2412661	కాట్రపత్ శ్రీను	తెలంగాణ	హైదరాబాద్	ఎ.ఎస్.రావు నగర్	20.40	14-Feb-23
GLN2226635	యం. గణేష్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	90.80	13-Feb-23
GLN2203771	మండెం పద్మలత	తెలంగాణ	హైదరాబాద్	కూకట్‌పల్లి	31.70	13-Feb-23
GLN2418503	మారం పవన్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	398.10	15-Feb-23
GLN2395251	మహ్మద్ ఉస్మాన్ పాషా	తెలంగాణ	హైదరాబాద్	హబ్సిగూడ	37.50	14-Feb-23
GLN2317381	మహ్మద్ ఇంతియాజుద్దిన్	తెలంగాణ	హైదరాబాద్	సర్దార్ పటేల్ రోడ్	151.80	14-Feb-23
GLN2396769	మహ్మద్ జైనుద్దిన్	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	116.10	13-Feb-23
GLN2397755	మూడావత్ బాల్ రాజ్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	20.00	15-Feb-23
GLN2338837	ముంద్రు శ్యామ్	తెలంగాణ	హైదరాబాద్	సనత్ నగర్	38.40	14-Feb-23
GLN2409815	నడిపల్లి రాజ్ కుమార్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్ నగర్	68.50	15-Feb-23
GLN2415047	నక్కి సాయి రామ్	తెలంగాణ	హైదరాబాద్	పటాన్ చెరు	9.70	13-Feb-23
GLN2230536	నర్సింహ్మా చారీ ఎదికోజు	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	26.50	15-Feb-23
GLN1810508	నెమానా బేగం	తెలంగాణ	హైదరాబాద్	వనస్థలిపురం	43.40	15-Feb-23
GLN2268883	నూనె పిలుపు	తెలంగాణ	హైదరాబాద్	మిర్యాలగూడ	26.30	13-Feb-23
GLN2343459	పెద్దదర్శనం శైలు	తెలంగాణ	హైదరాబాద్	చందానగర్	17.80	13-Feb-23
GLN2227356	పుట్ట రాకేష్	తెలంగాణ	హైదరాబాద్	అమీర్‌పేట్	30.50	14-Feb-23
GLN2389677	పుట్ట రాకేష్	తెలంగాణ	హైదరాబాద్	సనత్‌నగర్	9.20	14-Feb-23
GLN2224730	రవి నారాయణ్ మిశ్రా	తెలంగాణ	హైదరాబాద్	ఎ.ఎస్.రావు నగర్	53.70	14-Feb-23
GLN2285124	రంగా నాథ్ పరవలప్ప	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	19.70	14-Feb-23
GLN1656900	శివ్ గణేష్ అగర్వాల్	తెలంగాణ	హైదరాబాద్	హిమాయత్‌నగర్	48.30	15-Feb-23
GLN2315080	శ్రీనివాస్ సింధం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	41.20	13-Feb-23
GLN2419262	శ్రీనివాస్ సింధం	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	51.50	13-Feb-23
GLN2346129	సిద్రా ఫాతిమా	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	32.40	14-Feb-23
GLN2366254	సిద్రా ఫాతిమా	తెలంగాణ	హైదరాబాద్	కావేరి హిల్స్	21.20	13-Feb-23
GLN2375294	సిద్రా ఫాతిమా	తెలంగాణ	హైదరాబాద్	బంజారాహిల్స్	89.50	14-Feb-23
GLN2188436	సింగతి సౌజన్య	తెలంగాణ	హైదరాబాద్	మంచిర్యాల	17.30	13-Feb-23
GLN2237137	సుధాకర్ తిరవియం	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	13.10	13-Feb-23
GLN1835377	సురభి భార్గవ్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	88.80	15-Feb-23
GLN1835381	సురభి భార్గవ్ రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	దిల్‌సుఖ్‌నగర్	92.30	15-Feb-23
GLN2267545	సయ్యద్ ఖుదా బక్ష్ మహేదవి	తెలంగాణ	హైదరాబాద్	మలక్‌పేట్	32.50	15-Feb-23
GLN2232929	టి. క్రిష్ణా రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	217.50	14-Feb-23
GLN2232948	టి. క్రిష్ణా రెడ్డి	తెలంగాణ	హైదరాబాద్	సోమాజిగూడ	341.70	14-Feb-23
GLN2402620	తాడి జ్యోతిప్రియ	తెలంగాణ	హైదరాబాద్	బిహెచ్ఇఎల్ టౌన్స్	14.00	13-Feb-23
GLN2409738	ఠాకూర్ శంకర్ సింగ్	తెలంగాణ	హైదరాబాద్	సిద్దిపేట్	24.60	13-Feb-23
GLN2364460	ఠాకూర్ అశ్విన్ సింగ్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	42.60	15-Feb-23
GLN2277625	ఉమేష్ కుమార్ కుమావత్	తెలంగాణ	హైదరాబాద్	చంపాపేట్	158.50	15-Feb-23

వేలం రోజున రెండు ఇటీవలి ఫోటోగ్రాఫులతోపాటు వెరిఫికేషన్ కొరకు వారి ఒరిజినల్‌తోపాటు వారి ఫోటో-గుర్తింపు, సంతకం మరియు నివాస రుజువు యొక్క జిరాక్స్ కాపీని దాఖలు చేయవలసిందిగా బిడ్డరుదారులను కోరబడుచున్నది. బిడ్డరుదారులకు ఏ విధమైన నోటీసు ఇవ్వకుండానే వేలం నిర్వహించు యొక్క వేదిక/ తేది/ సమయం మార్పుచేయు లేదా రద్దుచేయు అధికారాలను బ్యాంకు కలిగియుంటుంది.
వేలం ప్రక్రియ యొక్క ఖర్చును వినియోగదారుని ఖాతాకు డెబిట్ చేయబడుతుంది. ఖాతా మొత్తానికి బిడ్ మొత్తం సరిపోని విషయంలో మిగతా మొత్తాన్ని వినియోగదారుని నుండి రికవరీచేయు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.
వేలం యొక్క నియమ & నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, మీరు దిగువ పేర్కొన్న వ్యక్తి/లను సంప్రదించవలసిందిగా కోరబడుచున్నది.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
ఫోన్: 9700699936

మూకదాడులకు తెగబడుతున్న మతోన్మాదులు

- భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం
- మల్లిఖార్జున్‌పై కేసును ఎత్తివేయాలి
- ప్రభుత్వం స్పందించాలి : యూఎస్‌పీసీ ధర్నాలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మతోన్మాదుల మూక దాడులను అరికట్టాలనీ, లేదంటే భావ ప్రకటనా స్వేచ్ఛకే భంగం వాటిల్లే అవకాశముందని యుఎస్‌పీసీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎం మల్లికార్జున్‌పై జరిగిన మతోన్మాద మూక దాడికి వ్యతిరేకంగా గురువారం హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) ఆధ్వర్యంలో మహాధర్నా జరిగింది. యుఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ సభ్యులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, ఎం సోమయ్య, కె భిక్షపతి, బి కొండయ్య అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎ నర్సిరెడ్డి మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ప్రకారం, దాని విలువల ప్రకారం చదువు చెప్పాల్నా వద్దా? చదువు చెప్పేవారిపై కొంతమంది సంఘ వ్యతిరేక శక్తులు మూక దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యంగా ఉండటం సరైంది కాదని చెప్పారు. ఇదే కొనసాగితే ప్రభుత్వ మనుగడకు కూడా ప్రమాదమేనని హెచ్చరించారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తూ, శాస్త్రీయ దృక్పథాన్ని సహించలేని మతోన్మాద శక్తులు చెలరేగిపోవడాన్ని ప్రతిఘటించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు, సామాజిక , విద్యార్థి సంఘాల నేతలు మాట్లాడుతూ రాజకీయాలు మతపరం కాకుండా ప్రజాస్వామ్యయుతంగా, రాజ్యాంగ పరంగా ప్రజల .సామాజిక, ఆర్థిక, అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉండాలని కోరారు. దేశ వ్యాప్తంగా ఇటువంటి దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశాయి. ప్రజాస్వామ్యానికి , సమానత్వానికి ప్రమాదం పొంచి ఉందని తెలిపారు. వీటన్నింటి వెనుక సంఘ్ పరివార్ శక్తులు ఉన్నాయని చెప్పారు. మల్లికార్జున్ పై దాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బడుల్లోకి విధ్వంసకర శక్తుల చొరబాటు అనేది రాజ్య యంత్రాంగ వైఫల్యమే కాకుండా పరోక్షంగా వారికి సహకరించడమేనని అభిప్రాయ పడ్డారు. మతాన్ని నమ్మే స్వేచ్ఛ ఉన్నట్లే.. నమ్మకుండా ఉండే హక్కు కూడా అంతే ఉందన్నారు. శాస్త్రీయంగా బోధన చేసే ప్రజా స్వామిక వాతావరణం కోసం పోరాడాలన్నారు. అకడమిక్ స్వేచ్ఛ లేని ఉపాధ్యాయ వృత్తికి అర్థం లేదనీ, దానికోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ధర్నాలో బాధిత ఉపాధ్యాయుడు ఎం మల్లికార్జున్, స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ టి రమేష్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డీజీ నరసింహారావు, ప్రొ చక్రధర్ రావు, ప్రొ కాశిం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె రమ, నాస్తిక సంఘం అధ్యక్షులు జీడి సారయ్య, కుల నిర్మూలనా సంఘం నాయకురాలు గుత్తా జ్యోత్స్న, కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు, పీడబ్ల్యు అధ్యక్షులు జి ఝాన్సీ , స్వరూప,స్వేచ్ఛ జేఏసీ నాయకులు హన్మంతరావు, జనార్ధన్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి నాగరాజు, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు మహేష్, రామకృష్ణ, ప్రదీప్, యుఎస్‌పీఎస్‌సి స్టీరింగ్ కమిటీ సభ్యులు చావ రవి, ఎం రవీందర్, టి లింగారెడ్డి, వై విజయకుమార్, ఎస్ మహేష్, పి మాణిక్ రెడ్డి, ఎం రఘుశంకర్ రెడ్డి, పి నాగిరెడ్డి పాల్గొన్నారు.

సంపాదకీయం

తైవాన్ పేరుతో చైనాపై అమెరికా దాడి!

తిట్టే నోరు, తిరిగే కాలు ఊరికే ఉండవు. ఎప్పుడూ ఏదో ఒకటి కల్పించుకోకపోతే వాటికి తోచదు. ఉన్మాదులు అది మతం లేదా యుద్ధోన్మాదులు ఎవరైనా సరే వారంతే. ప్రపంచం మీద పెత్తనం తద్వారా తమ కార్పొరేట్లకు లాభాలను తేవటం సామ్రాజ్యవాదుల నిరంతరపని. తమ సరకులకు మార్కెట్ కోసం భారత్‌కు సముద్ర మార్గం కనుగొనాలంటూ నాటి కొలంబస్‌ను సముద్ర యాత్రకు పంపిన స్పెయిన్ పాలకుల మొదలు నేటి అమెరికా ఏలికల వరకు చేస్తున్నది అదే. ఇప్పుడు కొలంబస్‌లతో పని లేదు. దేశాలను ఆక్రమించుకొనేందుకు అవకాశం అంతకన్నా లేదు. సామ్రాజ్యవాదులు గతంలో ప్రపంచాన్ని ఆక్రమించుకొనే క్రమంలో సృష్టించిన అనేక సమస్యలు, వివాదాలతో కొన్ని దేశాలు

> తైవాన్ ప్రాంతం చైనాలో అంతర్భాగమే అని ఐరాస గుర్తించిన సంగతి తెలిసిందే. అమెరికా కూడా ఒకే చైనాను అధికారికంగా గుర్తించి సంబంధాలు పెట్టుకున్న తరువాత ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో రక్తాన్ని చిందించటాన్ని అమెరికా సమాజం అంగీకరించే అవకాశాలు తక్కువ. అందువల్లనే జనంలో కూడా అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు అమెరికా నానా తంటాలు పడుతున్నది.

ఇప్పుడు సతమతమవుతున్నాయి. వాటిని సాకుగా తీసుకుని తమ అజెండాను అమలు జరిపేందుకు పూనుకున్న సామ్రాజ్యవాదులు అందుకోసం గిల్లికజ్జాలను పెట్టుకుంటున్నారు. అందుకు గాను ముందుగా తొత్తులను ప్రయోగిస్తారు.

చైనాలో విలీనం కావాల్సిన తైవాన్ గురించి రెచ్చగొట్టేందుకు ఇటీవల అమెరికా వేగంగా పావులు కదుపుతోంది. దానిలో భాగంగానే ఈ ఏడాది తొలిసారిగా తూర్పు ఐరోపా దేశమైన చెక్ రిపబ్లిక్‌ను పురికొల్పింది. అది హైదరాబాద్ మహా నగరానికి సమానమైన కోటి మంది జనాభా కలిగిన చిన్న దేశం. చైనాతో పోల్చుకుంటే దేనిలోనూ సరితూగలేదు. కానీ అమెరికా, ఐరోపా ధనిక దేశాల అండ చూసుకొని చైనాను గిల్లేందుకు పూనుకుంది. అక్కడ తాజాగా ఎన్నికైన అధ్యక్షుడు పీటర్ పావెల్ సోమవారం నాడు తైవాన్ పాలకురాలు శాయి లింగ్ వెన్‌తో ఫోన్లో మాట్లాడి తైవాన్ వేర్పాటు వాదానికి మద్దతు ప్రకటించాడు. గతంలో ఐరోపాలోని ఏ దేశ అధినేత కూడా ఇలా మాట్లాడలేదు. త్వరలో తాను స్వయంగా ఆమెను కలుసుకుంటానని చెప్పాడు. ఎన్నికల ప్రచారంలో కూడా ఆ మాట చెప్పినప్పటికీ ఎన్నిక తర్వాత అధికారికంగా మాట్లాడినదానికి తేడా ఉంటుంది.



తాము గీచిన గీతను కాలుతో చెరిపేందుకు చెక్ అధ్యక్షుడు పూనుకున్నాడని, చైనా పౌరుల మనోభావాలను గాయపరిచినట్లు చైనా ప్రతినిధి మావో నింగ్ ప్రతిస్పందించింది. చేసిన తప్పును సరిచేసుకొనేందుకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని చైనా డిమాండ్ చేసింది. పీటర్ పావెల్ ఫోన్ సంభాషణ తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని చైనా విదేశాంగ శాఖలో ఐరోపా విభాగ అధిపతి వాంగ్ లుటోంగ్ ట్వీట్ చేశాడు. తైవాన్‌లో జోక్యం చేసుకొని సంబంధాలు నెలకొల్పేందుకు పూనుకున్న లిథువేనియాపై ఇటీవల చైనా ఆంక్షలు విధించింది. ఎన్నికల ప్రచారంలో విలేకర్లు అదే అంశాన్ని పావెల్‌తో ప్రస్తావించగా అయినా సరే ముందుకు పోతానని చెప్పాడంటే వెనుక పశ్చిమదేశాల అండ ఉండబట్టే అన్నది స్పష్టం. తైవాన్ పాలకురాలితో తాను మాట్లాడటం చైనాకు అంగీకారం కాదని తెలిసినప్పటికీ ఒక స్వతంత్ర దేశంగా తమకు ఎవరితో మాట్లాడేందుకైనా హక్కు ఉందని, తానేమీ విచారపడటం లేదని పావెల్ సమర్ధించుకున్నాడు. పావెల్ తైవాన్‌కు వెళ్లే ముందు చైనా స్పందనను పరీక్షించేందుకు మార్చి నెలలో చెక్ పార్లమెంటు స్పీకర్ తైపే వెళ్లనున్నట్లు వార్తలు.

ఇక అసలు సూత్రధారి అమెరికాను చూస్తే 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలతో పాటు తైవాన్‌లో కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. అందువలన ఆ తరుణంలో చైనా ముందుకు పోవచ్చని, 2025లో తైవాన్ పేరుతో చైనాపై దాడికి దిగేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు జనరల్ మినిహాన్ చెప్పినట్లు జనవరి చివరి వారంలో వెల్లడైంది. ఈ అంశాన్ని అనధికారిక లీకుల ద్వారా వెల్లడించారు. రెండు సంవత్సరాల్లో తైవాన్ అంశంపై చైనాతో జరిగే యుద్ధానికి సిద్ధం కావాలని తన ఆధీనంలో నడిచే ఎయిర్ మొబిలిటీ కమాండ్ సిబ్బందితో చెప్పాడు. పోరు జరుగుతున్నపుడు యుద్ధ విమానాలకు ఇంధనం నింపే ప్రక్రియ గురించి జారీ చేసిన ఒక పత్రంలో దీని గురించి పేర్కొనట్లు ఒక టీవీ ఛానల్ పేర్కొన్నది. నిజానికిది అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు.2021లోనే అమెరికా పార్లమెంటుకు అమెరికా నౌకాదళ అడ్మిరల్ ఫిల్ డేవిడ్సన్ చైనా గురించి ఆందోళన వెల్లడిస్తూ 2027కు ముందే తైవాన్ స్వాధీనం జరుగు తుందని అందువలన దాన్ని అడ్డుకొనేందుకు అమెరికా వేగంగా కదలాలని పేర్కొన్నాడు. అనుకుంటున్నదాని కంటే ముందే ఎంతో వేగంగా తైవాన్ విలీన ప్రక్రియకు చైనా పూనుకొనే అవకాశం ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ 2022లో చెప్పాడు.జనరల్ మినిహాన్ ఆసియా పసిఫిక్ కమాండ్ ఉప అధిపతిగా ఆ ప్రాంతాన్ని సందర్శించిన తరువాత వైమానిక విభాగ అధిపతిగా బాధ్యతలు స్వీకరించాడు. అతనితో పాటు అనేక మంది మిలిటరీ అధికారులు కూడా సన్నాహాలు జరగాలని చెబుతున్నారు.

ఒక వైపు యుద్ధోన్మాదం మరోవైపు చైనాతో తలపడితే భారీ ప్రాణ నష్టం జరుగుతుందనే భయం కూడా అమెరికాలో ఉంది. వేల కిలోమీటర్ల దూరం వెళ్లి చైనా మీద టాంకులతో పోరుకు దిగటం సరికాదని, క్షిపణి, వైమానిక దాడుల మీద కేంద్రీకరించాలని సూచించేవారు కూడా ఉన్నారు. చైనాను దారికి తెచ్చేందుకు అవసరమైన నౌకలు, ఆయుధ నిల్వలకు పెట్టు బడులు పెట్టటం లేదని మాజీ నౌకా అధికారి సేత్ క్రాప్‌సే వంటి వారు హెచ్చరిస్తున్నారు. ఇటువంటి గుంజాటనలు ఉండగా పౌరుల స్పందన గురించి భయం కూడా ఉంది. తైవాన్ ప్రాంతం చైనాలో అంతర్భాగమే అని ఐరాస గుర్తించిన సంగతి తెలిసిందే. అమెరికా కూడా ఒకే చైనాను అధికారికంగా గుర్తించి సంబంధాలు పెట్టుకున్న తరువాత ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో రక్తాన్ని చిందించటాన్ని అమెరికా సమాజం అంగీకరించే అవకాశాలు తక్కువ. అందువల్లనే జనంలో కూడా అనుకూల వాతావరణాన్ని సృష్టించేందుకు అమెరికా నానా తంటాలు పడుతున్నది. అభూత కల్పనలతో ప్రచారదాడి జరుపుతున్నది. అనవసరంగా తమతో పెట్టుకుంటే తగిన శాస్తి చేస్తామని గతంలో చైనా అధినేత షీ జిన్‌పింగ్ హెచ్చరించిన సంగతి తెలిసిందే !



పేదల బడ్జెటా..పెద్దల బడ్జెటా?

> తెలంగాణలోని విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీతో పాటు ఆదిలాబాద్‌లో అపార సహజ వన రులను కలిగివున్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పునరుద్ధరణకు అవకాశమున్నప్పటికీ కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు.



- వనం నాగయ్య,
9441877695

కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన 2023-24 బడ్జెట్ పేదలను దోచి పెద్దలకు పెట్టేలా ఉన్నది. ఇది అంకెలగారడీ తప్ప అభివృద్ధికి ఉపయోగపడేలా లేదని విశ్లేషకులు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. రూ.45లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆద్యంతం తెలుగు రాష్ట్రాలకు పెద్దగా ఒరగబెట్టిందేమీ లేదన్న వాదన విద్యావంతులు, మేధావుల నుంచి వ్యక్తమవుతోంది. తెలంగాణ లోని కొన్ని జిల్లాల్లో బడ్జెట్ ప్రతులను రోడ్లపై దహనం చేసి ప్రజలు తమ నిరసనలు తెలియజేస్తున్నారు. దేశానికి అన్నంపెట్టే రైతు సంక్షేమమే ధ్యేయంగా ఇటీవల కేసీఆర్ 'అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్..' అనే నినాదాన్ని దేశానికి సందేశంలా పంపారు. ఆ నినాదం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటో మొన్నటి కేంద్ర బడ్జెట్‌ను చూసిన తరువాత ప్రజలకు అర్థమవుతోంది. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో తెలంగాణ రాష్ట్రానికి చాలా వరకూ కేంద్ర బడ్జెట్‌లో తీవ్ర నిరాశ కలిగించింది.ఇది తెలంగాణకు ఉద్దేశపూర్వకంగా చేసిన నష్టమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజా బడ్జెట్‌ను నిశితంగా పరిశీలించిన వారికి అందులోని డొల్లతనం తెలుస్తుంది.

అన్నిరంగాల్లో కోతలే..

ప్రధానంగా దేశంలో సుమారు 60కోట్ల మందికి పైగా ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. ప్రపంచంలోని అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం అని హర్షం వ్యక్తం చేసిన కేంద్ర ప్రభుత్వం ఆ పథకానికి జాతీయ హోదాను కానీ, అందుకు సంబంధించిన చర్చ కానీ బడ్జెట్‌లో లేకుండా చేశారు. పాలమూరు ఎత్తిపోతలపై కూడా మాటలేకుండా పోయింది.ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా ఎరువులు, ఆహారం, పెట్రో ఉత్పత్తులపై భారీగా సబ్సిడీ కోత విధించి రాబోవు కాలంలో మరింత కష్టాలున్నాయని చెప్పకనే చెప్పారు. ప్రధానంగా ఎరువుల సబ్సిడీని రూ.2,25,220కోట్ల నుండి రూ.1,75,100 కోట్లకు కుదించారు. ఆహార రంగం విషయంలోనూ రూ.2,87,194కోట్ల సబ్సిడీని ఏకంగా 1,97,350 కోట్లకు, పెట్రో ఉత్పత్తులైన గ్యాస్, తదితర అంశాలపై రూ.9,171కోట్ల సబ్సిడీని రూ.2,257కోట్లకు కోత విధించారు. ఈ లెక్కన మొత్తం ఈ మూడు రంగాల్లోనే భారీగా 28శాతం సబ్సిడీలకు మంగళం పాడారు. తెలంగాణలో దాదాపు సగటున 55లక్షల ఎకరాల్లో పత్తి పంట సాగుచేస్తున్నారు. కానీ ప్రస్తుత బడ్జెట్‌లో పత్తి రైతులకు కష్టకాలంలో మద్దతుగా నిలవాల్సిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ)కి కేంద్ర బడ్జెట్‌లో కేటాయించింది శూన్యమనే చెప్పాలి. ఇక్కడ దేశీయంగా ఉత్పత్తి అవుతున్న పత్తిని కాదనీ, విదేశాల నుండి పత్తిని దిగుమతి చేసుకోవాలన్న తపన కనిపిస్తోందన్న చర్చ కూడా ఉంది. మద్దతు ధరను కూడా గత చరిత్రలో ఎన్నడూ లేనంతగా సున్నా చేశారు. క్రమక్రమంగా ఎంఎస్‌పీని కుదిస్తూ వచ్చారు. 2020-21 బడ్జెట్‌లో రూ. 2,288కోట్ల నిధులు కేటాయించిన కేంద్రం, 2022-23లో రూ.15కోట్లకు కుదించి తాజా బడ్జెట్‌లో ఏకంగా జీరో చేసింది.అంటే భవిష్య త్తులో మద్దతు ధరల విషయంలో ప్రతికూల పరిస్థితుల్లోనూ సాయం ఏమీ ఉండదనే సంకేతాన్ని పంపింది. తెలంగాణలోని విభజన చట్టంలో పొందుపరిచిన బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట్ కోచ్ ఫ్యాక్టరీతో పాటు ఆదిలాబాద్‌లో అపార సహజ వన రులను కలిగివున్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పునరుద్ధరణకు అవకాశమున్నప్పటికీ కేంద్రం ఏమాత్రం పట్టించుకోలేదు.

> మానవ వాదానికి బీజాలు విజ్ఞాన శాస్త్రంలోనే ఉన్నాయి. ఏ మతం లోనూ లేవు. అందుకే జ్ఞానాన్ని మత రహిత స్థాయికి తెచ్చుకోవాలి. ప్రాపంచిక దృక్పథంతో, విశాలభావాలతో మానవ జాతి అంతా ఒకటేనని జన్యుశాస్త్రం అందించిన "జ్ఞానాన్ని" స్వీకరిస్తే ప్రతి ఒక్కరూ మానవవాదులే అవుతారు.

> చిత్తశుద్ధి గల యువతీ యువకులు హేతు వాదులైతే, నిరీశ్వర వాదులైతే, సైన్సు కార్యకర్తలయితే... వారు రాజకీయంగా ఎదిగి అధికారం చేపట్ట గలిగితే ఈ ప్రపంచం రూపురేఖలు మారతాయి. అప్పుడే మానవత్వం వెల్లి విరిస్తుంది. మతాల పరిధిలో 'జ్ఞానాన్ని' గిరికీలు కొట్టి స్తున్న కుట్రను బద్దలు కొట్టి పైకి ఎదిగితేనే... ఎవరికైనా "జ్ఞానం - అంటే ఏమిటీ?" అనే జ్ఞానోదయం అవుతుంది.

'జ్ఞానాన్ని' మతరహిత స్థాయికి తేవాలి!

మతం చుట్టూ తిరిగేదే 'జ్ఞానం' అనే ఆలోచన సమాజంలో బాగా నాటుకు పోయింది. ఏ దేశమైనా, ఏ మతమైనా ఇదే భావనని జనంలో స్థిరపరిచాయి. కానీ, కాలం గడుస్తున్న కొద్దీ జ్ఞానానికీ మతానికీ దూరం పెరుగుతూ వచ్చింది. జ్ఞానం - ఏమతం చుట్టూ ప్రదక్షిణలు చేయదని సర్వ స్వతంత్రంగా ఎదుగుతుందని, తనను నమ్ముకున్న జనం ఎదుగుదలకు తప్పక తోడ్పడుతుందని తేలింది. మనిషి, మనిషిగా మారడానికి - మారి, నిలబ డడానికీ, నిలబడి ఎదగడానికీ జ్ఞానం... అంటే విజ్ఞానం - నిరంతరం కృషి చేస్తూనే ఉంటుంది. అతణ్ణి ఈర్ష్యా ద్వేషాల నుంచి, అసూయ ప్రతీకారాల నుంచి, మూఢ నమ్మకాల నుంచి బయట పడేసి, నైతిక జీవిగా కొనసాగడానికి దోహదం చేస్తుంది.



డాక్టర్ దేవరాజు
మహారాజు

మానవ వాదానికి బీజాలు విజ్ఞాన శాస్త్రంలోనే ఉన్నాయి. ఏ మతం లోనూ లేవు. అందుకే జ్ఞానాన్ని మత రహిత స్థాయికి తెచ్చుకోవాలి. ప్రాపంచిక దృక్పథంతో, విశాలభావాలతో మానవ జాతి అంతా ఒకటేనని జన్యుశాస్త్రం అందించిన "జ్ఞానాన్ని" స్వీకరిస్తే ప్రతి ఒక్కరూ మానవవాదులే అవుతారు. విజ్ఞాన శాస్త్రాన్ని తన సృజనాత్మకతతో సాంకేతిక శాస్త్రంగా తీర్చిదిద్దుకోగల సామర్థ్యం కేవలం మనిషికే ఉంది. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచిని పెంపొందించడానికి

> ఇక్కడ భూమి మీద సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్లనే కొద్దిమంది పరిపాలకులు కోట్ల మంది జనాన్ని అదుపులో పెట్టగలుగుతున్నారు. మరి ఈ సాంకేతిక పరిజ్ఞానం దేవీ దేవతల మీద పనిచేయడం లేదు. ఎందుకంటారా? వారు నిజంగా ఉంటే పని చేసేది లేని వాళ్ళమీద ఎలా పనిచేస్తుందీ చెప్పండి?అయితే, అందుకు కారణం కూడా ఉంది. భ్రమ భ్రమలతో కలుస్తుంది. వాస్తవాలు వాస్తవాలతో మాత్రమే అతుకుతాయి.


మాత్రమే ఉపయోగించు కోవాలి. మనిషిలోని స్వార్థం వెర్రితలలు వేస్తే సాంకేతిక పరిజ్ఞానం మానవ వినాశనానికి దారితీస్తుంది. ఆ విషయం కూడా గుర్తుంచుకోవడం మంచిది. 'విజ్ఞానాన్ని, మర రహిత స్థాయికి ఎందుకు తీసుకుపోవాలి? మతం ఉంటే నష్టమేమిటి?' అని ఎవరైనా ప్రశ్నిస్తే అందుకు మనం ఈ విధంగా సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది. అబద్దాలతో నిజాలు జత కట్టవు. వాస్తవాలు ఊహల్లో తేలిపోవు. ఊహల్లో తేలిపోతే తేలిపోవచ్చు... కానీ, అవి అప్పుడు వాస్తవాలుగా మిగలవు.

మత గ్రంథాలలో ఉన్న స్వర్గ నరకాలకు అడ్రస్‌లు లేవు. భూమి అడుగున ఉన్న పాతాళ లోకానికి వెళ్ళే సొరంగ మార్గం ఎవరికీ తెలియదు. లోకాలన్నింటినీ మోసే ఆదిశేషు పరిమాణం ఎంతో తెలియదు. దానిమీద పవళించే విష్ణుమూర్తి అతాపతా తెలియదు. శిలువెక్కిన ప్రభువు మొబైల్ నెంబరేమిటో తెలియదు. పరలోకం ఏ గుగూల్ మ్యాప్‌లోనూ దొరకదు. ఆకారమే లేని అల్లాయ కనీసం తన ఇమెయిల్ ఐడీ అయినా... ఎవరికైనా ఇచ్చాడా? ఇవ్వలేదే. శతాబ్దాలుగా భక్తులెవరూ తమ దేవీ దేవతల మొబైల్ నెంబర్లు సంపాదించలేకపోయారు. గ్రహాలన్నీ దేవతలకు నివాసాలని అంటారు కదా? మరి, రాకెట్లలో గ్రహాంతరయానం చేసే మన 'మానవ మాత్రులకు' వారు ఎక్కడా కనపడరెందుకూ? అయినా, గతంలో విశ్వసించినట్టు గ్రహాలు దేవతల నిలయాలని ఇప్పుడు ఎవరూ విశ్వసించడం లేదు. ఇక్కడ భూమి మీద సాంకేతిక పరిజ్ఞానం పెరగడం వల్లనే కొద్దిమంది పరిపాలకులు కోట్ల మంది జనాన్ని అదుపులో పెట్టగలుగుతున్నారు. మరి ఈ సాంకేతిక పరిజ్ఞానం దేవీ దేవతల మీద పనిచేయడం లేదు. ఎందుకంటారా? వారు నిజంగా ఉంటే పని చేసేది లేని వాళ్ళమీద ఎలా పనిచేస్తుందీ చెప్పండి?

అయితే, అందుకు కారణం కూడా ఉంది. భ్రమ భ్రమలతో కలుస్తుంది. వాస్తవాలు వాస్తవాలతో మాత్రమే అతుకుతాయి. నిన్న రాత్రి నిద్రలో కన్న కలలు ఇవ్వాళ రాత్రికూడా కను - ప్రమాదం లేదు. కానీ, పొద్దున వాస్తవంలో మోటారు సైకిల్‌పై వెళుతూ రాత్రి కన్న కలలు కంటానంటే ఏక్సిడెంట్ అవుతుంది. నువ్వు బతికి ఉంటావో లేదో కూడా తెలియదు. ఒక వాస్తవాన్ని భ్రమలతో కలుపుతానంటే ఇలాగే ప్రమాదాలు జరుగుతాయి. వాస్తవాల ఆధారంగా బతికే వాడికే తనకు జ్ఞానం ఉందన్న స్పృహ ఉన్నవాడికే విజ్ఞానం అందుబాటులో కొస్తుంది. మతాల మాయలో పడితే తెలివి తేటలు కాదు గదా మూర్ఖత్వం అబ్బుతుంది! అప్పుడు అందుకు తగిన వేషం ఒకటి వేసుకుని ఎంచక్కా వ్యాపారం చేసుకోవచ్చు. సిగ్గూ ఎగ్గూ, నైతికత అన్నీ వదిలేసినవాడు ఇక ఏం చేస్తాడూ? తోటి మనుషుల్ని మోసం చేస్తాడు. అన్ని మతాల గురువులు, ప్రభోదకులు, ముల్లాలు, పాస్టర్‌లు, పురోహితులు, ప్రవచన కారులు చేస్తున్న పని ఇదే!

పాకే జంతువు నుండి పక్షిరావడం, వానరం నుంచి మనిషి రావడం అనేది వీరు తెలుసుకోరు. తెలుసుకున్నా అర్థం చేసుకోరు. ఆత్మజన్మ, పునర్జన్మల గూర్చిన పరిజ్ఞానమే 'జ్ఞానం' అని అనుకుంటూ ఉంటారు. మనిషి గుండెలో అంగుష్ఠ దేహం ఉంటుందనీ, మరణించినప్పుడు అది బ్రహ్మ రంధ్రం గుండా బయటికి పోతుందని నమ్మే వీరు, మనిషి కర్మానుసారం అతని చావు పుట్టుకలుంటాయని విశ్వసిస్తారు. అంతే కాదు, గత జన్మలో వారు చేసిన మంచీ చెడుల పర్యవసానంగానే వారి తల్లీదండ్రుల నిర్ధారణ జరుగుతుందని విశ్వసిస్తారు. ఆధునిక జన్యుశాస్త్రం చెప్పే వంశ పారంపర్య లక్షణాలు వీరికి విచిత్రంగా తోస్తాయి. ఒకరకంగా అలాంటి విషయాలు నమ్మాలంటేనే వీరికి ఇబ్బందిగా ఉంటుంది. విస్కీ తాగడం అలవాటయిన వాడికి కొబ్బరినీళ్ళు ఆరోగ్యానికి మంచిదని చెపితే వింటాడా? ఇలాంటి వారి వితండ వాదనలు చిత్ర విచిత్రాలుగా ఉంటాయి.

గతంలో బ్రాహ్మణార్యులు జనాన్ని బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అని నాలుగు వర్ణాలుగా విభజించారు. మానవ జాతి అంతా ఒకటే అయినప్పుడు ఈ విభజనలు



ఎందుకూ? అని మనమంటాం. అందుకు "మనుషుల్లో రక్తం గ్రూపులు నాలుగులేవా? అవి ఒక దానితో ఒకటి కలుస్తాయా?" అని ఎదురు ప్రశ్న వేస్తారు. నిజమే! ఆ అతి తెలివి ప్రశ్నకు సంతోషించాలో లేక ఏడవాలో అర్థం కాదు. ఇది ఒక తప్పు ప్రశ్న. ఎందుకంటే, రక్తం నాలుగు గ్రూపులు మనువాదులు విభజించిన ఆ నాలుగు వర్ణాల వారిలో కూడా ఉన్నాయి. అత్యవసర పరిస్థితిలో శూద్రుడి రక్తం బ్రాహ్మణుడికి ఇవ్వొచ్చు. క్షత్రియుడి రక్తం వైశ్యుడికీ ఇవ్వొచ్చు. ఎవరి రక్తం ఎవరికైనా ఇవ్వొచ్చు. కేవలం ఆ రక్తం గ్రూపు కలవాలి అంతే! అంటే ఏమిటీ? మనుషుల రక్తమంతా ఒక్కటే అని కదా? కుల మతాలకు, లింగ భేదాలకు అతీతంగా రక్తం ఒకరిది ఒకరికి ఇవ్వడం జరుగుతున్నప్పుడు మనుషుల్లో భేదం ఎక్కడుందీ? రక్తమార్పిడి ఖండాంతరంగా జరపొచ్చు. ఖండాంతర వివాహాలు చూస్తూనే ఉన్నాం. ఆ రకంగా జనులందరినీ విశ్వజనులుగానే పరిగణించాలి.

ఇటీవల వంద, రెండు వందల సంవత్సరాల చరిత్ర చూసుకుని మాది గొప్ప వంశం, మా కులం గొప్పది, మా మతం గొప్పది అని విర్రవీగడం హాస్యాస్పదమైన విషయం. ఇంకా వెనక్కి వెళ్ళి చూసుకుంటే వేల సంవత్సరాల క్రితం మన పూర్వీకులు ఎక్కడ ఉండేవారో, ఎలా ఉండేవారో, ఎటు నుండి ఎటు వలస వెళ్ళారో, వారి మత విశ్వాసాలేవో, ఎవరు ఎవరిని పెండ్లి చేసుకున్నారో ఎవరికి తెలుసు? అందువల్ల ఏదో రెండు, మూడు తరాల వంశ చరిత్ర చూసుకుని విర్రవీగడం మూర్ఖత్వం అవుతుంది. ఇంకా కొంచెం వెనక్కి వెళితే, అందరమూ ఆ మహా మిశ్రమ మానవ జాతి నుంచి వచ్చిన వాళ్ళమేనని తెలుసుకుంటాం! మానవ వాదులుగా మారడానికి తెలుసుకోవల్సిన మొదటి అంశం - జ్ఞాన గుళిక ఇదే! ఈ విషయాలన్నీ ఇక్కడ ఎందుకు చెప్పుకుంటు న్నామంటే, తాము విశ్వ జనులమని భావించుకునే కొందరైనా కొంచెం భిన్నంగా ఆలోచిస్తారే మోనని..! మనుషులు ఇలా విభజింపబడి ఉండాల్సిందేనని గట్టిగా విశ్వసించే వారిని, అంధ విశ్వాసాల్లోనే వెలుగులున్నాయని భ్రమించే వారిని మనం ఉన్నఫళంగా ఏమీ చేయలేం. ఆలోచించుకోవడానికి వారికి కొంత సమయం ఇవ్వాల్సి ఉంటుంది.

శుభ్రత కావాలనుకునే వారికి శుభ్రతను ఇవ్వగలం. బురదలో దొర్లే వారిని ఏం చేయగలం? ఆ కంపు ఆ బురద సౌఖ్యంగా ఉందనుకునే వారికి ఏమని చెప్పగలం? మార్పు అంతర్గతంగా వారిలోంచే రావాలి. వారు తమ వివేకాన్ని కొద్ది కొద్దిగా ఉపయోగిస్తూ ఉంటే, తప్పకుండా మార్పు వస్తుంది. దీనివల్ల ఈ సమాజం ఈ ఇరవ ఒకటవ శతాబ్దంలోకి వచ్చిందో ముందు గ్రహించుకోవాలి. దేవుడు, దయ్యం, ఆత్మ, పరమాత్మ, ఆధ్యాత్మికత, ధ్యానాల వల్ల రాలేదు. కేవలం వైజ్ఞానిక స్ఫూర్తితోనే, వైజ్ఞానిక పరిశోధనలతోనే వచ్చింది. ఇవే మనల్ని ఇంకా ముందుకు తీసుకుపోతాయి. మనిషి తను కష్టపడే తత్వాన్ని, నిజాయితీని, నైతికతను వదిలేస్తే ఎదురయ్యే ప్రమాదాలు చాలా ఉన్నాయి. వదిలేయకుండా ఉండగలగడమే జ్ఞానం!

పొరపాటున జనం పెత్తందారీ వ్యవస్థకు లొంగిపోతే గనక, తీరని నష్టాన్ని ఎదుర్కొవాల్సి వస్తుంది. ఇక్కడ మరొక పెద్ద ప్రమాదం పొంచివుంది. పెత్తందారీ సంస్కృతి గనక సాంకేతిక శాస్త్రాన్ని తన ఆధీనంలోకి తీసుకుంటే, అది మానవ స్వేచ్ఛనే హరిస్తుంది. అంతే కాదు, మానవ జాతిని తుదముట్టించే ప్రమాదం కూడా ఉంది. పరిస్థితులు అంతగా విషమిస్తే వటిని అదుపులోకి తేవడానికి అసలు మనిషే ఉండడు కదా? విజ్ఞాన శాస్త్రం రెండంచుల కత్తి లాంటిది. ఎటు వాడుతున్నాం? ఎంత వాడుతున్నాం?

> వాస్తవాల ఆధారంగా బతికే వాడికే తనకు జ్ఞానం ఉందన్న స్పృహ ఉన్నవాడికే విజ్ఞానం అందుబాటులో కొస్తుంది. మతాల మాయలో పడితే తెలివి తేటలు కాదు గదా మూర్ఖత్వం అబ్బుతుంది! అప్పుడు అందుకు తగిన వేషం ఒకటి వేసుకుని ఎంచక్కా వ్యాపారం చేసు కోవచ్చు. సిగ్గూ ఎగ్గూ, నైతికత అన్నీ వదిలేసిన వాడు ఇక ఏం చేస్తాడూ? తోటి మనుషుల్ని మోసం చేస్తాడు. అన్ని మతాల గురువులు, ప్రభోదకులు, ముల్లాలు, పాస్టర్‌లు, పురో హితులు, ప్రవచన కారులు చేస్తున్న పని ఇదే!

ఎలా వాడుతున్నాం? వంటి తెలియాలి. విజ్ఞాన శాస్త్రాన్ని ఎలా వాడుకోవాలో తెలుసుకోవడమే జ్ఞానం. దీని మీద మత ఆధిపత్యం ఉండకూడదు. ఎందుకంటే, గతంలో ముక్కు మూసుకుని చేసిన తపస్సుల వల్ల ఎవరూ ఏమీ సాధించలేదు.

ఇక ముందు కూడా సాధించలేరు. సాధించారని చెప్పుకునే మహిమలు కేవలం అసత్యాలు మాత్రమే! ఆ పద్ధతులు మానేసి మనిషి తనలోని స్వార్థాన్ని, కుత్సిత బుద్ధిని తగ్గించుకుంటే సత్వరం ఇంకా మంచి ఫలితాలు వస్తాయి. చిత్తశుద్ధి గల యువతీ యువకులు హేతు వాదులైతే, నిరీశ్వర వాదులైతే, సైన్సు కార్యకర్తలయితే... వారు రాజకీయంగా ఎదిగి అధికారం చేపట్ట గలిగితే ఈ ప్రపంచం రూపురేఖలు మారతాయి. అప్పుడే మానవత్వం వెల్లి విరిస్తుంది. మతాల పరిధిలో 'జ్ఞానాన్ని' గిరికీలు కొట్టి స్తున్న కుట్రను బద్దలు కొట్టి పైకి ఎదిగితేనే... ఎవరికైనా "జ్ఞానం - అంటే ఏమిటీ?" అనే జ్ఞానోదయం అవుతుంది.

> పొరపాటున జనం పెత్తందారీ వ్యవస్థకు లొంగిపోతే గనక, తీరని నష్టాన్ని ఎదుర్కొవాల్సి వస్తుంది. ఇక్కడ మరొక పెద్ద ప్రమాదం పొంచివుంది. పెత్తందారీ సంస్కృతి గనక సాంకేతిక శాస్త్రాన్ని తన ఆధీనంలోకి తీసుకుంటే, అది మానవ స్వేచ్ఛనే హరిస్తుంది.

- వ్యాసకర్త: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు విజేత, జీవశాస్త్రవేత్త.

2023-24 వ్యవసాయ బడ్జెట్‌లో కోతలు

బడ్జెట్ 2023-24ను పార్లమెంట్‌లో ప్రవేశపెడుతూ ప్రపంచంలోనే భారతదేశంలో వ్యవసాయ రంగానికి నిధులు పెద్ద ఎత్తున కేటాయించామని, సేంద్రియ వ్యవసాయంలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉన్నామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. బడ్జెట్ ప్రవేశ పెడుతున్న సందర్భంగా బిజెపి ఎంపీలు పదేపదే బల్లలు చరిచారు. సంతోషం వ్యక్తం చేశారు.కానీ గతేడాది ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను తగ్గించిన సందర్భంలో కూడా బల్లలు చరవడం విచారకరం.2023 బడ్జెట్‌లో ఉన్న పద్దులను రివైజ్డ్‌లో తగ్గించారు. ఆ ప్రాతిపదికన 2023-24కు బడ్జెట్ కొంత పెంచినట్టు చూపారు. వాస్తవానికి వ్యవసాయ బడ్జెట్‌లో కిసాన్ సమ్మాన్ రూ. 71,379 కోట్లు, ఇతర ఆర్థిక సంస్థలకు (వడ్డీమాఫీ)కి రూ.21,050 కోట్లు, ఉత్తర రాష్ట్రాలకు సహాయంగా రూ.11,552.35 కోట్లు, రాష్ట్రాలకు 8,326.57 కోట్లు కేటాయింపులు చూపారు. ఈ పథకాలు తొలగిస్తే వ్యవసాయరంగానికి కేటాయింపులే లేవు. గత బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి 1. వడ్డీమాఫీ, 2. కిసాన్ సమ్మాన్, 3. ఫసల్‌బీమా, 4. మార్కెట్ జోక్యం పథకం, 5. పంటల సంవర్ధనకు స్పష్టంగా కేటాయింపులు చూపారు. ఈ సారి బడ్జెట్‌లో స్పష్టమైన వివరాలు ఇవ్వకుండా పంటల సంవర్ధన పేరుతో, ఆర్థిక సంస్థల పేరుతో పెద్ద మొత్తాలు కేటాయించారు. కిసాన్ సమ్మాన్ యేటా రూ.6,000లకు మరో రూ.2,000లు అదనంగా ఇస్తున్నానని ప్రకటించిన మోడీ అందుకు తగిన కేటాయింపులు బడ్జెట్‌లో చూపలేదు. రాబోయే ఎన్నికలకు ఉపయోగపడే బడ్జెట్‌గా దీనిని రూపొందించినప్పటికీ వ్యవసాయరంగానికి 2022-23 బడ్జెట్ కేటాయింపుల్లో రూ.1,24,000 కోట్లకు బదులు రాబోయే సంవత్సరం రూ.1,17,489 కోట్లకు తగ్గించారు. ఈ బడ్జెట్ వ్యవసాయ ఉత్పత్తిని, ఉత్పాదకతను పెంచదు. 6.35 కోట్ల ఎకరాలలో హార్టికల్చర్ వేసినప్పటికీ వాటికి తగిన నిధులు కూడా కేటాయింపులో చూపలేదు. 2022-23 సంవత్సరానికి వరి పంట విస్తీర్ణం 1.5 కోట్ల ఎకరాలు తగ్గింది. ఏటా పండుతున్న 12 కోట్ల టన్నుల బియ్యం ఈ సంవత్సరం 10.5 కోట్ల టన్నులకు పడిపోయినట్లు ముందస్తు అంచనాలు చెప్తున్నాయి. ప్రస్తుతం భారత దేశం నుండి ఎగుమతి అవుతున్న నూకలు, బియ్యాన్ని నిషేదించారు. వ్యవసాయోత్పత్తుల దిగుమతులు వంటనూనెలు, పత్తి, పప్పులు, పంచదారలను తగ్గించబోతున్నట్టు ప్రకటించలేదు. పైగా దిగుమతులపై సుంకాలు ఎత్తివేశామని చెప్తున్నారు. భారత దేశం ధనిక దేశాలకు దిగుమతి కేంద్రంగా తయారవుతున్నది. 140 కోట్ల ప్రజల ఆహార భద్రతను కాపాడాల్సిన ప్రభుత్వం వ్యవసాయానికి మొత్తం బడ్జెట్‌లో 3.2 శాతం మాత్రమే కేటాయింపులు చేసింది.



సారంపల్లి మల్లారెడ్డి
9666174897

పరిశోధన బడ్జెట్

వ్యవసాయ పరిశోధనలు అత్యంత కీలకం. 1965 నుండి 85 వరకు విస్తృతమైన వ్యవసాయ పరిశోధనలు చేసి దేశాన్ని ఆహారంలో స్వయం సమృద్ధం చేశారు. అలాంటిది దేశంలోని పరిశోధనలన్నింటిని మూసి వేసి విదేశాల నుండి విత్తన టెక్నాలజీని దిగుమతి చేసుకుంటున్నాం. మ్యాన్‌శాంటో, బేయర్, డూపా యింట్, కార్గిల్, సిన్‌జెంట లాంటి కంపెనీలు అమెరికా, జర్మని, స్విట్జర్లాండ్ నుండి విత్తన టెక్నాలజీని దిగుమతి చేసుకోవడం వల్ల ఇక్కడి వాతావరణానికి ఆ విత్తనాలు పనిచేయక మొలకెత్తడం లేదు. పరిశోధన కేటాయింపులు పరిశీలిస్తే ఐసిఎఆర్‌కు కేటాయించింది 5 వేల కోట్లకు మించలేదు. ఇందులో కూడా సిబ్బందికి వేతనాలు పోగా పరిశోధనలకు మిగిలేది అతి తక్కువ. పరిశోధనలు వ్యవసాయానికి ప్రాణత్యాగం వంటివి. కొన్ని పరిశోధనల ఫలితాలు 4, 5 సంవత్సరాల తరువాతగానీ రావు. సుదర్ఘీకాలం మారుతున్న వాతావరణానికి అనుకూలంగా నిరంతరం పరిశోధనలు కొనసాగించాలి. పరిశోధనల నిలుపుదల అంటే వ్యవసాయ రంగానికి ఆత్మహత్యా సదృశం లాంటిది. ప్రస్తుత కేటాయింపులకు రెట్టింపు కేటాయింపులు చేయాలి.

పశుసంవర్ధక శాఖ

ఈ శాఖ బడ్జెట్‌లో గత బడ్జెట్‌పై 400 కోట్లు మాత్రమే పెంపుదల చేశారు. గత బడ్జెట్‌ను రివైజ్డ్‌లో రూ.800 కోట్లు తగ్గించారు. దేశంలో పశు అభివృద్ధికి తగిన విధంగా బడ్జెట్ లేదు. డైరీ, చేపలు కూడా ఇందులోనే కలిసి ఉన్నాయి. ఆర్థికమంత్రి బడ్జెట్ సందర్భంగా చేపల అభివృద్ధికి రూ.6,000 కోట్లు కేటాయించినట్లు చెప్పడంతో అందరూ సంతోషించారు. కానీ, వాస్తవాలు అందుకు భిన్నంగా ఉన్నాయి. డైరీ అభివృద్ధిలో భారత దేశం ప్రపంచంలోనే ముందున్నది. 28 కోట్ల టన్నుల పాల ఉత్పత్తితో ప్రథమ స్థానంలో ఉన్నాం. ప్రాసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసి పాల ఉప ఉత్పత్తులను 3వ ప్రపంచ దేశాలకు ఎగుమతులు చేయాలి. అలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ పశు సంవర్ధక శాఖకు నిధుల కేటాయింపు చాలా తక్కువగా ఉంది. పశు సంవదర్ధనకు రూ.2,650 కోట్లు మాత్రమే కేటాయింపు చూపారు. పాల అభివృద్ధికి రూ.849 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో రూ. 837 కోట్లు కేటాయించారు. నేడు పాల ఉత్పత్తిపై, చేపల పరిశ్రమపై కోట్లాది మంది ఆధారపడి ఉండడమేగాక, పౌష్టికాహారంగా ఉపయోగపడే ఈ ఉత్పత్తులను విస్తృతంగా పెంచాలి. 70 శాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. దళిత, గిరిజన, మైనార్టీ, బిసి వర్గాలలో 5 సంవత్సరాలలోపు పిల్లలు పౌష్టికాహార కొరత వల్ల నేటికి ఎక్కువ మంది మరణిస్తున్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అర లీటరు పాల చొప్పున ప్రతిరోజు ఇవ్వాలి. అందుకు తగ్గిన బడ్జెట్‌ను కేటాయి ంచాలి. చేపల ఉత్పత్తి కూడా విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం. స్థానిక వినియోగాన్ని పెంచలేకపోతున్నాం. ప్రజల కొనుగోలు శక్తి పడిపోవడం ఇందుకు ఆటంకంగా ఉంది. చేపల ఉత్పత్తిలో ప్రపంచంలోనే 3వ అతిపెద్ద దేశంగా ఉంది. ప్రపంచ ఉత్పత్తిలో 8 శాతం ఉత్పత్తి భారత దేశంలోనే జరుగుతున్నది. ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఒరిస్సా, తెలంగాణ రాష్ట్రాలలో ఉత్పత్తి బాగా జరుగుతున్నది. ఎగుమతుల ద్వారా రూ.334.41 బిలియన్ రూపాయలు మారక ద్రవ్యం సంపాదిస్తున్నది. 7,516 కి.మి సముద్ర తీరం ఉంది. సముద్ర చేపలేగాక దేశీయ చేపలను కూడా పెద్ద ఎత్తున పెంచుతున్నాం. వీటిని మరింత ప్రోత్స హించడానికి తగిన విధంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి. 2.80 కోట్ల మంది ఈ వృత్తిపై ఆధారడి ఉన్నారు. కానీ, బడ్జెట్ మాత్రం కేటాయింపులలో నిరాశ పరిచింది. అందుకు భిన్నంగా ప్రధానమంత్రి, ఆర్థికమంత్రి ప్రకటనల్లో పశుసంవర్ధక శాఖను బాగా అభివృద్ధిలోకి తెస్తున్నట్లు చెప్పారు. కానీ వాస్తవాలు వీటికి విరుద్ధంగా ఉన్నాయి. సహజ సంపదలను కూడా వినియోగించుకొని దేశా భివృద్ధికి తోడ్పడడానికి వ్యవసాయోత్పత్తులతో పాటు అనుబంధ రంగాలను కూడా అభివృద్ధి చేయాల్సి ఉంది. గొర్రెలు, మేకల పెంపకం, పందుల పెంపకం, బాతులు, కోళ్ళ పెంపకం లాంటి వాటి వల్ల గ్రామీణ ఉపాధిని జీవన ఆదాయాన్ని పెంచడానికి వీలు ఏర్పడుతుంది. జపాన్, స్విట్జర్లాండ్ లాంటి చిన్న దేశాలలో ఈ వృత్తులపైన ప్రజలకు ఆదాయం పెంచడమేగాక, పౌష్టికాహార లోపం లేకుండా చేశారు. తమ అవసరాలకు మించిన వాటిని మాత్రమే ఎగుమతులు చేస్తున్నారు. కానీ, భారత దేశం తన ప్రజలను పౌష్టికాహార లోపానికి గురిచేసి కార్పోరేట్ల లాభాల కోసం ఎగుమతులు చేస్తున్నది. అందుకు అనుగుణంగా బడ్జెట్‌లో కోతలు విధించారు. గత 8 సంవత్సరాలుగా మాటలు చెప్పడమే తప్ప ఆచరణలో ఏ వృత్తి అభివృద్ధిలోకి రాలేదు అనేది అంకెల ద్వారా తెలుస్తున్నది. విదేశీ సర్వే సంస్థలు కూడా భారత దేశ వ్యవసాయ దివాలా విధానంపై అనేక నివేదికలు రూపొందించాయి. అయినప్పటికీ ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోవడం లేదు. ప్రస్తుత బడ్జెట్‌లో ప్రాథమిక రంగమైన వ్యవసాయ, అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో కనీసం 8 శాతం నిధులు కేటాయించాలి. అప్పుడే అనుబంధ రంగాలు అభివృద్ధిలోకి వస్తాయి.



రంగం	2021-22 వాస్తవం	2022-23 బడ్జెట్	2022-23 రివైజ్డ్	2023-24 బడ్జెట్
వ్యవసాయరంగం	114840	124000	110254	115531
పరిశోధనలు	8440	8513	8659	9504
పశు సంవర్ధకశాఖ	2584	3918	3105	4327

ఆరు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నవతెలంగాణ-చింతకాని

మున్నేటి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు చింతకాని ఎస్ఐ పొదిల వెంకన్న తెలిపారు. చిన్న మండవ సమీపంలోని మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ట్రాక్టర్లను పట్టుకున్నారు. ట్రాక్టర్లపై కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

నవతెలంగాణ- ఖమ్మంరూరల్

ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటనపై ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో పొన్నెకల్లులోని కిట్స్ కళాశాలలో బి.టెక్ చదువుతున్న ఖమ్మం నగరానికి చెందిన సుశాంత్, సోయల్ ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై ఈనెల 1వ తేదీన కళాశాలకు వెళ్తుండగా మార్గమధ్యలో మండలంలోని కోదాడ క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. దీంతో ఇద్దరికి గాయాలు అయ్యాయి. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సుశాంత్‌ని మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తీసుకెళ్లారు.సంఘటనపై సుశాంత్ సోదరి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.



పెద్దగోపతి పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి

నవతెలంగాణ-కొణిజర్ల

మండల పరిధిలోని పెద్దగోపతిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తరగతికి వెళ్లి విద్యార్థులతో ప్రతి సబ్జెక్టు గురించి మాట్లాడి విద్యార్థుల నైపుణ్యం ఎలా ఉందో తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు కొన్ని సూచనలు చేసి మన ఊరి మన బడి కార్యక్రమం ఎలా జరుగుతుందని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు అధ్యక్షతన స్టాఫ్ మీటింగ్ నిర్వహించి ఉపాధ్యాయులకు కొన్ని సూచనలు చేశారు.

కలకోటలో ఉచిత వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ - బోనకల్

ఆరోగ్యంపై ప్రజలందరూ నిత్యం అప్రమత్తంగా ఉంటూ వైద్యపరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ మండల ప్రజలకు సూచించారు. మండలంలోని కలకోట గ్రామంలో ఉచిత మెగా హెల్త్ చెక్ క్యాంపును బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థం మేఘ శ్రీ హాస్పిటల్స్, ఎస్ఎస్ రావు మల్టీస్పెషాలిటీ దంత వైద్యశాల ఖమ్మం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ క్యాంపులో 120 మంది రోగులకు ఉచితంగా రక్తపరీక్షలు, ఈసిజి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ మందులు పంపిణీ చేశారు. ఈ క్యాంపులో ప్రముఖ దంత వైద్య నిపుణులు జంగా నిఖిల్ కుమార్, కాన్సర్ వైద్య నిపుణులు నల్లమల శిల్ప, డాక్టర్ బి వెంకట్‌లు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ యంగల దయామణి, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్నాథ్, కుప్పల నిఖిల్, యంగల గిరి, పండగ గోపి, ఇవాంజిలిన్, యంగల రాములు, కిరణ్, ఉజ్వల్ చరణ్, గోపి తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలి

ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి వినతి

నవతెలంగాణ-కూసుమంచి

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, ఫిక్స్ వేతనాలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, బడ్జెట్ సమావేశాలలో తమ తరఫున తమ సమస్యలను శాసనసభలో ప్రస్తావించాలని గురువారం తెలంగాణ ఆశా కార్యకర్తల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిన్నింటి రమ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాసరావు, సిఐటియు తిరుమలాయపాలెం మండల కన్వీనర్ వసపొంగు వీరన్న, జిల్లా సహాయ కార్యదర్శి జ్యోతి, జిల్లా నాయకులు మాచర్ల సుభద్ర, కత్రం ఉమాదేవి, రెంటాల లీలావతి, ఉపేంద్ర, లీలావతి, నాగేంద్ర, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

పోలీసు నియామకాల్లో పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణ

నవతెలంగాణ- కల్లూరు

పోలీస్ నియామక ప్రక్రియ శారీరక శిక్షణ దేహదారుఢ్య పరీక్షలకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం ఫిబ్రవరి ఒకటో తారీకు నుండి ఫిబ్రవరి 15వ వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పి. వీర రాఘవయ్య ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏడు మార్కులు కలిపిన సమయంలో అర్హత సాధించిన అభ్యర్థులకు పోలీస్ నియామక శారీరక దేహదారుఢ్య పరీక్షల్లో పాల్గొనటానికి తర్ఫీతునిచ్చుటకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు క్రీడా ప్రాంగణం నందు ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

12న లోక్‌అదాలత్

నవతెలంగాణ-కొణిజర్ల

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు 12వ తారీఖున కోర్టు నందు జరగబోయే లోక్ అదాలత్‌పై మండలంలోని తనికెళ్ళ, అమ్మపాలెం, రాజ్య తండా గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్ కోయిన్ని శంకర్‌రావు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచుతూ పంచాయతీ ఆఫీసులలో రైతు వేదికలలో కంటి వెలుగు జరిగే క్యాంపుల వద్ద స్కూల్ పిల్లల ద్వారా టీచర్స్ ద్వారా మెసేజ్ పంపిస్తూ కరపత్రాలు అంటించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసులు, యాక్సిడెంట్ కేసులు, ఇతర చలానా కేసులు ఇరువర్గాలు రాజీ పడినట్లయితే 12వ తారీకు అటువంటి సమస్యలను పరిష్కరించుకోవచ్చని రాజీమార్గమే రాజమార్గమని అన్నారు.

ప్రమాదవశాత్తు సాగర్‌కాల్వలో పడి ఇద్దరు రైతుల గల్లంతు

నవతెలంగాణ- కల్లూరు



వరికి నీరుపెట్టేందుకు సాగర్‌కాల్వలో పైపు వేసేందుకు దిగుతుండగా ముగ్గురు రైతులు కాలు జారి పడిపోయారు. వీరిలో ఇద్దరు రైతులు గల్లంతయ్యారు. నాగార్జునసాగర్ ప్రధాన ఎడమ కాల్వ కప్పల బంధం లిఫ్టు సమీపంలో కప్పలబంధం గ్రామానికి చెందిన గుర్రాల లక్ష్మారెడ్డి (54), లక్కిరెడ్డి రాంరెడ్డి (45), షేక్ ఫుల్లాసాహెబ్‌లు గురువారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఎన్ఎస్పీ కాలవలో సైబన్ పైపు వేసేందుకు కాలువలోకి దిగుతుండగా కాలుజారి కాలువలో పడిపోయరు. సమాచారం తెలుసుకున్న గ్రామస్తులు కాల్వలో గాలించి షేక్ ఫుల్లా సాహెబ్‌ని రక్షించారు. మరో ఇద్దరు వ్యక్తుల కోసం గాలిస్తున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఎస్సై బి కొండలరావు, ఎన్ఎస్పి అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గజ ఈతగాళ్లను రప్పించి కాలవలో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి 9 గంటల వరకూ ఆచూకీ లభించలేదు.

www.praja.khammam@gmail.com

నవతెలంగాణ

5 **ఖమ్మం**

శుక్రవారం 03 ఫిబ్రవరి 2023

అదానీ వ్యవహారంపై జేపీసీతో సమగ్ర విచారణ జరిపించాలి

నవతెలంగాణ-ఖమ్మంప్రాంతీయప్రతినిధి



అదానీ వ్యవహారంపైన, హిండెన్ బర్గ్ నివేదికపైనా తక్షణమే పార్లమెంట్‌లో చర్చ జరిపి, జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) లేదా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ (రాజ్యసభ) నాయకుడు కే.కేశవరావు, లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు,పార్టీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. న్యూఢిల్లీలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ఈ ఆర్థిక అంశంపై పార్లమెంట్ ఉభయ సభల్లో చర్చ జరపాలని వాయిదా తీర్మానం నోటీస్ ఇస్తే సభ ఆర్డర్లో లేదనే కారణంతో సభను వాయిదా వేసి, వెనక్కిపోవడం బాధాకరమని పేర్కొన్నారు. యావత్ ప్రతిపక్ష సభ్యులంతా ఈ అంశంపై చర్చ జరపాలని పట్టుబడుతున్నా కేంద్రం కావాలనే పార్లమెంట్లో చర్చ జరపకుండా వెనక్కిపోతుందని అన్నారు. ఎప్పుడైనా ఏ సమస్యపైనా అయినా పార్లమెంట్లో చర్చించొచ్చు అన్న కేంద్రం ఎంతో ముఖ్యమైన ఈ సమస్యపై ఎందుకు చర్చ జరపకుండా తప్పించు కుంటుందని ప్రశ్నించారు.

ఎండిపోతున్న మొక్కజొన్న పంటలను కాపాడండి

రోడ్డెక్కిన అన్నదాతలు



- నీటిపారుదలశాఖ కార్యాలయం ఎదుట ఆందోళన
- డిఈఈని గదిలో పెట్టి తాళం వేసిన రైతులు
- సీఈ హామీతో ఆందోళన విరమణ

నవతెలంగాణ - బోనకల్

ఎండిపోతున్న మొక్కజొన్న పంటను కాపాడాలని అన్నదాతలు గురువారం బోనకల్ బ్రాంచ్ కెనాల్ బ్రిడ్జి ముందు రాస్తారోకోకు దిగారు. పోలీసులు జోక్యంతో ఆ తర్వాత నీటిపారుదల శాఖ కార్యాలయానికి చేరుకొని డిఈఈని గదిలో బంధించి గదికి తాళం వేసి కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. బోనకల్ మండలంలో యాసంగిలో 14,500 ఎకరాలలో అన్నదాతలు మొక్కజొన్న పంటను సాగు చేశారు. నాగార్జునసాగర్ ఆధారంగానే అనేక గ్రామాలలో మొక్కజొన్న పంటను అన్నదాతలు సాగు చేశారు. సాగర్ నీటిని పంటలకు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో అన్నదాతల పెద్ద ఎత్తున సాగర్ కాలువల కింద మొక్కజొన్న పంట సాగు చేశారు. ప్రధానంగా నారాయణపురం, ఆళ్లపాడు మైనర్ల కింద ఆళ్లపాడు, గోవిందాపురం ఏ, రావినూతల, నారాయణపురం, చిరునోముల, చిన్న బీరవల్లి తదితర గ్రామాలలో పెద్ద ఎత్తున మొక్కజొన్న పంటను అన్నదాతలు సాగు చేశారు. నీటిపారుదల శాఖ అధికారులు మాటలను నమ్మి అన్నదాతలు మొక్కజొన్న పంటను సాగు చేయగా వారబందీ పేరుతో రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నదాతల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వారబంది అని చెబుతూనే వారబందిని కూడా అమలు చేయకుండా రోజుల తరబడి సాగర్ నీటిని నిలిపివేయటం వలన పొట్ట దశకు వచ్చిన మొక్కజొన్న పంట ఎండిపోతుందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. అయినా నీటిపారుదల శాఖ అధికారులలో సరైన స్పందన కనిపించకపోవడంతో వలు గ్రామాలకు చెందిన అన్నదాతలు వైరా- జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై బోనకల్ బ్రాంచ్ కెనాల్ బీబీసి బ్రిడ్జి ముందు అన్నదాతలు పెద్ద ఎత్తున హాజరై రాస్తారోకోకు దిగారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలిసిన బోనకల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఏఎస్ఐ కోడిగంటి నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ అద్దంకి ఆనందకుమార్‌లు ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లారు. ఆందోళన వలన వాహనాలు భారీగా నిలిచిపోయాయని దీనివల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడిందని, వెంటనే ఆందోళన విరమించాలని రైతులకు సూచించారు. దీంతో అన్నదాతలు బోనకల్లులోని నీటిపారుదల శాఖ డిఈఈ కార్యాలయానికి చేరుకున్నారు. రైతులు నీటిపారుదల శాఖ కార్యాలయానికి వచ్చే సమయానికి డిఈఈ పబ్బతి శ్రీనివాస్ కార్యాలయంలోనే ఉన్నారు. దీంతో అన్నదాతలు తీవ్ర ఆగ్రహంతో డిఈఈని గదిలో ఉంచి తాళం వేసి కార్యాలయం ముందే ధర్నాకు దిగారు. ఒకవైపు పంటలు ఎండిపోతుండగా నీటిపారుదల శాఖ ఈఈ రామకృష్ణ వారబందీ పేరుతో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు విమర్శించారు.

రైతుల ఆందోళన చేస్తున్న విషయాన్ని డీఈఈ ఫోన్ ద్వారా రామకృష్ణకు సమాచారం అందించారు. తాను సాగర్ కాలవలపై ఉన్నానని, నీటిని విడుదల చేస్తూ పర్యవేక్షిస్తున్నానని వారబందీ ప్రకారం నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు. బోనకల్ నీటిపారుదల శాఖ కార్యాలయం వద్దకు రావాలని అన్నదాతలు పట్టుబట్టారు. అందుకు రామకృష్ణ తాను కాలవలపై ఉన్నానని అక్కడకు రాలేనని స్పష్టం చేశాడు. దీంతో కొద్దిసేపు అన్నదాతలు ఆందోళన చేసి విరమించారు. ఆ తర్వాత డిఈఈ గదికి రైతులు తాళం తీసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గూగులోతు రమేష్, రైతుబంధు మండల కన్వీనర్ వేమూరి ప్రసాద్‌రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చేబ్రోలు మల్లికార్జునరావు, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, రైతులు పారా ప్రసాద్, బుక్య బద్రునాయక్, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

సీఈ శంకర్ నాయక్ హామీతో ఆందోళన విరమణ

డిఈఈ శ్రీనివాస్ సమస్యను ఫోన్‌లో ఈఈ రామకృష్ణకు వివరించారు. ఈఈ బోనకల్ నీటిపారుదల శాఖ కార్యాలయానికి రావాలని రైతులు పట్టుపట్టారు. దీంతో ఈఈ బోనకల్ నీటిపారుదల శాఖ కార్యాలయానికి వచ్చారు. రైతులతో దాదాపు ముప్పావు గంట పాటు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రైతులు సాగునీటి సమస్యతో పంటల ఎండిపోతున్న పరిస్థితిని ఆయనకు వివరించారు. దీంతో రామకృష్ణ సమస్యను సిఈ శంకర నాయక్‌కు వివరించారు. డ్యాము నుంచే తక్కువ నీరు వస్తున్నాయని, అందువలన బోనకల్ బ్రాంచ్ కెనాల్‌కి తక్కువ నీటిని విడుదల చేస్తున్నామని రైతులకు తెలిపారు. దీనికి తోడు పైభాగాన నీటి వినియోగం ఎక్కువగా ఉన్నందువలన సమస్య ఏర్పడుతుందని రైతులకు వివరించారు. చివరకు సిఈ రెండు మూడు రోజులలో పూర్తిస్థాయిలో సాగర్ నీటిని బీబీసీకి విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు కూడా రామకృష్ణ ఫోన్‌లో సమస్యను వివరించారు. ఆయన కూడా నీటి విడుదలకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైతులు తమ ఆందోళన విరమించారు.

వారం రోజులు నీటి సరఫరా బంద్

నవతెలంగాణ-వైరా



మండలంలోని 25 గ్రామాలకు వారం రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప కార్య నిర్వహణ అధికారి మిషన్ భగీరథ గ్రిడ్ వైరా గురువారం ప్రకటించారు. మిషన్ భగీరథ నిర్వహణలో నిర్వహించబడుతున్న బోడేపూడి సుజల స్రవంతి రక్షిత మంచినీటి పథకం ఇంటేక్ వెల్ లోకి వైరా ప్రాజెక్ట్ నుండి నీరు రాని కారణంగా నీటి సరఫరా నిలిపివేసి మరమ్మతులు చేపట్టాల్సి ఉన్నందున వారం రోజుల పాటు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. కనుక గ్రామ పంచాయతీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వారం రోజులుగా గ్రామాలకు మంచినీటి సరఫరా లేదు. 2002లో ప్రారంభమైన బోడేపూడి సుజల స్రవంతి పథకం ద్వారా వైరా, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండల గ్రామాలకు వైరా ప్రాజెక్ట్ నుండి రక్షిత మంచినీరు విడుదల చేశారు. మిషన్ భగీరథ పథకం వచ్చిన తరువాత గతంలో ఉన్న సుజల స్రవంతి పథకం ద్వారా కేవలం వైరా మండలంలోని 22 గ్రామ పంచాయతీలకు మరో మూడు శివారు గ్రామాలకు మంచి నీరు సరఫరా చేస్తున్నారు. ఈ స్కీమ్‌కు ప్రాజెక్ట్ లోతట్టులోని దూర ప్రాంతం నుండి నీరు వచ్చేందుకు పైపు లైన్లు వేశారు. ఇప్పటికీ 20 ఏళ్ల దాటి నందున పైపు లైన్లు సిల్ట్ (మట్టి)తో నిండి పోయి ఫిల్టర్ బెడ్స్ వరకు సరఫరా కావలసిన నీరు రానందున పైపులకు పై బాగంలో రంధ్రాలు పెట్టి కొద్దీ వారాలు స్కీమ్ నడిపారు. కానీ ప్రాజెక్ట్ ఆయకట్టు కింద రబీ వరి సాగు చేస్తున్నందున ప్రాజెక్ట్ నీటి మట్టం తగ్గి పోయి మంచినీటి స్కీమ్ పైపులు బయట పడినవి. వారం రోజులుగా నీరు రాక స్కీమ్ మూత పడింది. భగీరథ నీళ్ళు రావటం లేదని కొంత మంది సర్పంచ్‌లు వారం రోజులుగా అధికారులకు ఫోన్ చేస్తున్నారు. కొన్ని గ్రామాలలో గతంలో ఉన్న మంచినీటి పథకాలు మూత పడినవి. వాటి నిర్వహణ పంచాయతీలకు భారంగా మారింది. కనీస మరమ్మతులకు కూడా నిధులు లేక సతమతం అవుతున్నారు. మిషన్ భగీరథ వచ్చిన తరువాత నీటి కుళాయి బిల్లులు వసూలు చేయాల్సిన అవసరం లేదని గ్రామ పంచాయతీలకు జిఓ పంపారు. అంతే గాక 6 నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు రాక అవస్థలు పడుతున్న తరుణంలో గ్రామ పంచాయతీలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయటం ఎలా సాధ్యమని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆనందరావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్

నవతెలంగాణ-వైరాటౌన్

మరణించే వరకు సిపిఐ(ఎం) పార్టీ జండాతో, ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం అవుతూ నికరమైన కమ్యూనిస్టుగా నిలబడ్డ గొర్రెముచ్చు ఆనందరావు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. గురువారం వైరా మండలం, వల్లాపురం గ్రామంలో సిపిఐ (ఎం) గ్రామ శాఖ సభ్యులు, సిఐటియు వైరా మండల కమిటీ సభ్యులు అమరజీవి కామ్రేడ్ గొర్రెముచ్చు ఆనందరావు సంస్మరణ సభ గ్రామ కార్యదర్శి బాజోజు రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన అమరజీవి గొర్రెముచ్చు ఆనందరావు స్మారక స్థూపాన్ని పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భుక్యా వీరభద్రం, బొంతు రాంబాబు ఆవిష్కరించారు. అనంతరం సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ మాట్లాడుతూ నిబద్ధత కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు గొర్రెముచ్చు ఆనందరావు ఆశయాల సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎం) వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, మండల కార్యదర్శివర్గ సభ్యులు తూము సుధాకర్, రైతు సంఘం నాయకులు వనమా చిన్న సత్యనారాయణ, షేక్ మజీద్ బి, షేక్ పాతిమాబేగం, గొర్రెముచ్చు నవీన్, గొర్రెముచ్చు జైపాల్, గొర్రెముచ్చు నాగరాజు, గొర్రెముచ్చు జయరాజు, మద్ది వెంకటనారాయణ, గొర్రెముచ్చు కనకయ్య, గొర్రెముచ్చు యాకోబు, గొర్రెముచ్చు లాజరు, గొర్రెముచ్చు శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.



105 వసంతంలోకి అడుగుపెట్టిన 'గుడిపూడి పిచ్చమ్మ'

నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్న ఉక్కు మహిళ

నవతెలంగాణ - బోనకల్



మండల పరిధిలోని రామాపురం గ్రామానికి చెందిన గుడిపూడి పిచ్చమ్మ బుధవారంతో 105వ సంవత్సరంలోకి అడుగు పెట్టారు. 105 సంవత్సరాలు వచ్చినా తన పనులన్నీ తానే సొంతంగా చేసుకుంటూ ఇతరులపై ఆధారపడకుండా జీవనం కొనసాగిస్తుంది. గుడిపూడి పిచ్చమ్మకు నలుగురు కుమారులు, నలుగురు కోడళ్ళు, ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు అల్లుళ్ళు, పదిమంది మనవళ్లు, నలుగురు మనవరాళ్లు, 9 మంది ముని మనవళ్లు, నలుగురు ముని మనవరాళ్లతో కలిపి మొత్తం 37 మంది కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపుతున్నారు. 105వ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులందరూ ఈ బామ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

బడ్జెట్ ప్రతులు దహనం

నవతెలంగాణ- ఖమ్మం

వ్యవసాయ కార్మికులకు, ఆహార భద్రతకు, రైతులకు, బడ్జెట్ తగ్గించడం అన్యాయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మంలోని నిర్మల స్కూల్ వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, సిఐటియు, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ వ్యతిరేకంగా బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో వ్యవసాయ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతుంటే ఉపాధికి బడ్జెట్‌ను 40 శాతం తగ్గించడం అన్యాయం అన్నారు. వెంటనే బడ్జెట్ ని పెంచాలని డిమాండ్ చేశారు. ఆహార భద్రతకు బడ్జెట్ తగ్గించడాని వ్యవసాయ కార్మికులకు పేదలకు తీవ్ర అన్యాయం అని ఆక్షేపించారు. కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులు ఇచ్చి కొనసాగించాలని డిమాండ్ చేశారు . రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక అనేక మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటుంటే, రైతులకు పెంచాల్సిన బడ్జెట్ తగ్గించడం తీవ్ర అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీకాంత్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, టి రాధాకృష్ణ, బందం శీను, గొర్రె మేకల సంఘం జిల్లా అధ్యక్షులు చింతలచెరువు కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా నాయకులు మాచర్ల గోపాల్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం ప్రభాకర్, పి మురళి, రైతు సంఘం నాయకులు మందా సైదులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : మోదీ ప్రభుత్వ చివరి పూర్తి బడ్జెట్‌ను ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో నిరుద్యోగ యువతకు అసలు ప్రాధాన్యత లేదని, బీజేపీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాల కల్పన పూర్తి బూటకమే అని, వచ్చే ఎన్నికల్లో నిరుద్యోగ యువత మోడీని గద్దె దించుతారని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. గురువారం ఖమ్మంలోని ఎన్ఎస్పీ క్యాంప్ రోడ్డుపై నిరుద్యోగులకు, యువతకు ప్రాధాన్యత లేని కేంద్ర బడ్జెట్‌ని తిరస్కరించాలని డి.వై.యఫ్.ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్, చింతల రమేష్, పఠాన్ రోషిని ఖాన్, పదముత్తమ్ ఉష, సుజాత, శీలం వీరబాబు, కూరపాటి శ్రీను, గుమ్మ ముత్తారావ్, రామిశెట్టి సురేష్, దిండు మంగపతి, కనపర్తి గిరి, శభాష్ రెడ్డి, మంగయ్య సునీల్, సోమయ్య పాల్గొన్నారు.

ఖమ్మంరూరల్ : బడ్జెట్లో దళితులకు సక్రమంగా నిధులు కేటాయించలేదని మండల పరిధిలోని నాయుడుపేట వద్ద కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) ఆధ్వర్యంలో గురువారం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర నాయకుడు పాపిట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు నందిగామ కృష్ణ, ఉప్పలయ్య, బాలరాజు, జానయ్య, నాగయ్య, సునీల్, వెంకటేష్, సుశీల, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్డులో గురువారం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొన్నెకంటి సంగయ్య, నాయకులు నంద్ర



ప్రసాద్, ఉరడీ సుదర్శన్‌రెడ్డి, సిద్దినేని కోటయ్య, నందిగామ కృష్ణ, వడ్లమూడి నాగేశ్వరరావు, తోట పెద్ద వెంకటరెడ్డి, వేగినాటి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, బిక్షం, శానం వీరబాబు, గోగుల నాగరాజు, బాబురావు పాల్గొన్నారు.

కల్లూరు : వ్యవసాయ సంక్షోభానికి పరిష్కారం చూపని కేంద్ర బడ్జెట్ ప్రతులు రైతు సంఘం ఆధ్వర్యంలో యజ్ఞ నారాయణపురం గ్రామంలో గురువారం దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జునరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు సామినేని హనుమంతరావు, వ్యకాస మండల కమిటీ సభ్యులు రావి వెంకట సత్యం, రైతులు రావి అజయ్, మండేపూడి పెద్దనాసరయ్య, సామినేని సత్యం, మండేపూడి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

వైరాటౌన్ : కేంద్ర బడ్జెట్లో వ్యవసాయరంగానికి భారీ నిధులు కోత విధించండం రైతాంగాన్ని తీవ్ర నిరాశకు గురి చేసిందని, వ్యవసాయ రంగాన్ని కంపెనీలు పరం చేయుటకు ప్రోత్సాహం ఇచ్చే చర్య బడ్జెట్లో ఉందని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు గురువారం వైరా బస్టాండ్ సెంటర్లో బడ్జెట్ పత్రాలు దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, సుంకర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, మచ్చా మణి, బోడపట్ల రవీందర్, కొంగర సుధాకర్, తోట కష్ణవేణి, వాసిరెడ్డి విద్యా సాగర్‌రావు, పల్లెబోయిన కృష్ణ, ఇమ్మడి సుధీర్, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, వేల్పుల రాములు, పాపగంటి రాంబాబు, కిన్నెర మోతి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తిరోగమన బడ్జెట్ అని ఇది దళిత వ్యతిరేక మనువాద మతోన్మాద బడ్జెట్ అని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. గురువారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత బస్టాండ్ ఎదుట మనువాద మతోన్మాద దళిత వ్యతిరేక కేంద్ర బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బొట్ల సాగర్, చర్మకారుల సంఘం, కెవిపిఎస్ నగర నాయకులు సూరారపు బాలరాజు, గుద్దేటి వెంకయ్య, దోసపాటి నాగరాజు, ఉపేందర్, నాని, భద్రం తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లి : కేంద్రం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ రైతాంగ, కార్మిక, దళిత వ్యతిరేక బడ్జెట్ అని సీపీఐ(ఎం), సీఐటీయూ, రైతు సంఘం నాయకులు విమర్శించారు. గురువారం సత్తుపల్లి పట్టణ రహదారిపై బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు, బడేమియా, వలీ, వెంకటేశ్వరరావు, చంద్రంబాబు, అశోక్, కుమార్, సైదా, మీరా, బాష, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేంద్రప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉపాధిహామీ, ఆహార సబ్సిడీ, రైతుల ఇన్‌పుట్ సబ్సిడీల కేటాయింపులలో భారీగా కోత విధించి పేదల నోట్లో మట్టికొట్టేలా వ్యవహరించిందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ 2023 బడ్జెట్‌ను నిరసిస్తూ గురువారం గంగారంలో సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో వ్యకాస సత్తుపల్లి మండల కార్యదర్శి కువ్వారపు లక్ష్మణరావు, కమలమ్మ, నారాయణ, భద్రమ్మ, రత్తయ్య, కుమారి పాల్గొన్నారు.



అక్రమ బిల్డింగ్‌పై చర్యలు తీసుకోండి

డిప్యూటీ కమిషనర్ మల్లేశ్వరికి వినతి

నవతెలంగాణ-ఖమ్మం కార్పొరేషన్

ఖమ్మం నగరంలో నడిబొడ్డున మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా భారీ బిల్డింగ్ నిర్మాణాలు జరుగుతున్న వాటిపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ కమిషనర్ మల్లేశ్వరికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ మాట్లాడుతూ.. నూతన బస్టాండ్ ఎదురుగా బైపాస్ రోడ్ డీసీసీబీ బ్యాంకు పక్కనే భారీ బహుళ అంతస్తుల భవనం మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా కట్టారని ఆరోపించారు. కనీస నిబంధనలకు పాటించకుండా సెట్ బ్యాక్ లేకుండా బిల్డింగ్ కడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. చివరికి బిల్డింగ్ మెట్లు రోడ్ కాల్వ మీదకి వచ్చి ట్రాఫిక్ కు ఇబ్బందిగా మారిందని ఆరోపించారు. నూతన కార్పొరేషన్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ బిల్డింగ్ లు నిర్మాణం జరుగుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు అని ఆరోపించారు. ఇటువంటి కట్టాడాలు వల్ల ట్రాఫిక్ కు ఇబ్బంది గా మారి ప్రమాదాలు కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, యండీ గౌస్, నాగేశ్వరరావు, జె వెంకన్న బాబు, ఎస్.కె.హుస్సేన్, డి.నాగరాజు, మచ్చా సూర్యం, సిహెచ్. భద్రం, కాంపాటి వెంకన్న, పి.వాసు పాల్గొన్నారు.



రావెళ్ల ఆశయ సాధనకు ఉద్యమించాలి

నవతెలంగాణ-నేలకొండపల్లి

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి రావెళ్ల సత్యనారాయణ ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త ఉద్యమించాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రావెళ్ళ భవనంలో రావెళ్ల సత్యనారాయణ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కె.వి చారి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల పక్షాన నిరంతరం అలుపెరుగని పోరాటం చేసిన రావెళ్ల సత్యనారాయణ ఉద్యమస్ఫూర్తి నేటితరానికి ఆదర్శనీయమన్నారు. తన ఇంటినే ఉద్యమ కేంద్రంగా మార్చి పేదల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి ఉద్యమించడమే రావెళ్ళ సత్యనారాయణకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, మారుతి కొండలరావు, బండి రామమూర్తి, మందడపు మురళీకృష్ణ, వల్లంచెట్ల భాస్కరరావు, శేషుబాబు, సామల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ : భూమి భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన ప్రజాద్యమంలో జీవితాన్ని త్యాగం చేసి పేదల జీవితాల్లో రావెళ్ల సత్యం వెలుగులు నింపి పేదల పెన్నిధిగా నిలిచారని సీపీఐ (ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం అన్నారు. పోరాటయోధుడు, అమరజీవి రావెళ్ల సత్యం 38వ వర్ధంతిని ముదిగొండ మచ్చా వీరయ్య భవనంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు పురిమెట్ల సాయిరాం, సిపిఐ(ఎం) నాయకులు పుచ్చకాయల లక్ష్మయ్య, వేల్పుల భద్రయ్య, కట్టకూరి ఉపేందర్, బట్టు రాజు, ఉప్పు భాస్కర్, కుర్రి ఉపేందర్, యరదేశి నాగేశ్వరరావు, మారుతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సర్వేంద్రియానాం...నయనం ప్రధానం : ఎంఎల్‌ఏ సండ్ర

నవతెలంగాణ- సత్తుపల్లి

మానవ శరీరంలోని అన్ని ఇంద్రియాల్లోకెల్లా కళ్లు ప్రధానమైనవని, కళ్లు కనపడకపోతే మనకు అంతా అంధకారమేనని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గురువారం సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లిలో కంటివెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సండ్ర ప్రారంభించారు. అనంతరం కంటిపరీక్షలు చేయించుకున్న వారికి ఎమ్మెల్యే సండ్ర కళ్లజోళ్లను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎంపీపీ దొడ్డా హైమవతిశంకరరావు, ఎంపీడీవో సుభాషిణి, ఎంపీటీసీ సభ్యురాలు నాగజ్యోతి, నాయకులు దొడ్డా శంకరరావు, దాసరి శ్రీధర్‌రెడ్డి, స్పెషలాఫీసర్ ధన్‌రాజ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-కారేపల్లి

అనారోగ్య బాధలు భరించలేక పురుగుమందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం గుట్టకిందిగుంపులో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం గుట్టకిందిగుంపుకు చెందిన ఈసాల పాపయ్య(50) వ్యవసాయ పనులు చేస్తుండే వాడు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరి చికిత్స చేయించు కున్న ఆరోగ్య కుదుట పడలేదు. దీంతో జీవితంపై విరక్తి చెందిన పాపయ్య గత నెల 29వ తేదిన ఇంట్లో ఎవరులేని సమయంలో పురుగుమందు సేవించాడు. వాంతులో చేసుకుంటున్న పాపయ్యను గమనించిన కుటుంబ సభ్యులు అతనిని ఖమ్మం అసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి పాపయ్య మృతి చెందాడు. మృతుని కుమారుడు పిర్యాదు మేరకు ఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అయ్యగారిపేట కాలనీని సందర్శించిన సింగరేణి జీఎం

నవతెలంగాణ-సత్తుపల్లి

సత్తుపల్లి పట్టణం అయ్యగారిపేటలో సింగరేణి ఏర్పాటు చేసిన కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ కాలనీని గురువారం సంస్థ కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేశ్ సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో జీఎం మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు కోరుకున్నట్లు కాలనీలో మురికికాలువలు, స్ట్రీట్‌లైటింగ్‌లను అతిత్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండల పరిషత్ పాఠశాల సౌకర్యాల కల్పనలో భాగంగా హెచ్‌పీ మోటార్ ఏర్పాటు, మైదానాన్ని చదును చేసేందుకు మట్టి తోలకాలు, బల్లల వితరణ చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ ఏజీఎం సూర్యనారాయణ, జేవీఆర్ ఓసీ పీవో నరసింహారావు, సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, సీనియర్ పీవోలు దేవదాస్, ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాసులు, సివిల్ జేటీవో టీవీరావు, సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కాలనీవాసులు పాల్గొన్నారు.

పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-వేంసూరు

అంగన్వాడీ కేంద్రాలలో చదువుతున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఐసిడిఎస్ పీడీ సిహెచ్.సంధ్యారాణి అన్నారు. గురువారం మండల పరిధిలోని చోడవరం, పల్లెవాడ అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని స్థానిక వృద్ధుల శరణాలయంలో ఉంటున్న వృద్ధుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సిడిపిఓ కొండమ్మ, సూపర్వైజర్ కమల, సిబ్బంది రత్న కుమారి, లక్ష్మి ఉన్నారు

అనాథ పిల్లలకు చేయూత దైవ సేవతో సమానం

నవతెలంగాణ-పెనుబల్లి

అనాథ విద్యార్థులకు అందించే చేయూత దైవ సేవతో సమానమని మండల పరిధిలోని ఉప్పల చలక కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం నవచైతన్య స్వచ్ఛంద సేవ సంస్థ సత్తుపల్లి ఆశ్రి సొసైటీ హైదరాబాద్. డిస్ట్రిక్ట్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఖమ్మం సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలో చదువుతున్న అనాథ విద్యార్థులకు అవసరమైన బ్లాంకెట్స్, నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, ఎరైజర్స్, మార్కర్స్‌తో పాటుగా సోప్స్, పౌచ్‌లు పాఠశాలకు పల్స్ ఆక్సీ మీటర్లను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు బొల్లిపోగు సురేష్, గాదె నాగు, సంబారు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కంటి వెలుగు పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి

నవతెలంగాణ-నేలకొండపల్లి

కంటి వెలుగు కార్యక్రమం పట్ల వైద్య సిబ్బంది చిత్తశుద్ధితో వ్యవహరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రి పరిసరాలను కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో పనిచేస్తున్న ఆశాలు, ఏఎన్ఎంలు, పిఎంఓఓ డాక్టర్స్ ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కంటి వెలుగు శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించాలన్నారు. ప్రతిరోజు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్, కంటి వెలుగు డాక్టర్ మణిబాబు, హెచ్ఈఓ వీరన్న, చంద్రశేఖర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

పవర్ ట్రిప్‌తో నిలిచిన గూడ్స్

నిలిచిన రాకపోకలు

నవతెలంగాణ-కారేపల్లి



పవర్ సమస్య రైల్వే లైన్‌కు తాకింది. కొత్తగూడెం - డోర్నకల్ రైల్వే విద్యుత్ లైన్ ట్రిప్ కావటంతో ఆ ట్రాక్‌పై ఉన్న గూడ్స్ రైలు మధ్యలోనే నిలిచిపోయింది. కొత్తగూడెం నుండి డోర్నకల్ వెళుతున్న బొగ్గు లోడ్‌తో ఉన్న గూడ్స్ రైలు కారేపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని ఇల్లందు, పేరుపల్లి గేట్ల మధ్యలో నిలిచిపోయింది. గూడ్స్ రైలు గేట్ల మధ్యలోకి రాగానే విద్యుత్ సమస్య తలెత్తింది. దీంతో గూడ్స్ రైలు ఇంజన్ పేరుపల్లి గేటులోగార్డు బోగీ ఇల్లందు రైల్వే గేటులో ఉండిపోయింది. గంటన్నర పాటు రెండు గేట్లలో గూడ్స్ రైలు నిలవటంతో కారేపల్లి - మాధారం, కారేపల్లి - ఇల్లందు మధ్య రాక పోకలు పూర్తిగా నిలిచిపోయాయి. గేట్లు ఎప్పటికి తీస్తారో రైల్వే సిబ్బంది సైతం తెలియక పోవటంతో రైల్వే సిబ్బందితో ప్రయాణికులకు వాగ్వివాదంకు దిగారు.

గంటల తరబడి నిరీక్షణ

భద్రాచలం రోడ్(కొత్తగూడెం) - డోర్నకల్ మధ్య కరోనా సమయం నుండి రైల్వే ట్రాఫిక్ విపరీతంగా పెరింగింది. బొగ్గు రవాణాకు అటంకంగా ఉన్నాయని సాకుతో రైల్వే అధికారులు ప్యాసింజర్ రైళ్లను సైతం రద్దు చేశారు. గూడ్స్ రైళ్ల రాకపోకలతో నిత్యం రైల్వే గేట్లు మూసి వేసి ఉంటున్నాయని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితిలో అసుపత్రులకు వెళ్లాలన్నా గేట్లు మూసివేసి ఉంటుండటంతో ఏమి చేయాలో పాలుపోవటం లేదని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైల్వే అధికారులు గేట్ల మూసివేతపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

గోడౌన్ నిర్మాణాన్ని పరిశీలించిన నాబార్డ్ జిఎం

నవతెలంగాణ-నేలకొండపల్లి



మండలంలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో 300 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో నూతనంగా నిర్మించిన గోడౌను బుధవారం నాబార్డ్ జిఎం వెంకటేష్ సందర్శించారు. ఈ సందర్భంగా సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సహకార సంఘాన్ని బలోపేతం చేసేందుకు రైతులు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా జిఎం వెంకటేష్‌ను సొసైటీ చైర్మన్ డిసిఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో నాబార్డు ఖమ్మం డిడిఎం సుజిత్, సహకార బ్యాంకు జిఎం వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి బ్రాంచ్ మేనేజర్ ఇందు, సూపరింటెండెంట్ గోపిరెడ్డి, సొసైటీ చైర్మన్ నాగుబండి శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు సిహెచ్.భాస్కర్‌రెడ్డి, కలకుంట్ల శ్రీను, వేనేపల్లి నాగేశ్వరరావు, బాలాజీ, చల్లగుండ్ల వెంకటరామయ్య, సీఈవో జగదీష్, సంఘం సిబ్బంది, రైతు మిత్రులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఆర్కే మృతి

నవతెలంగాణ-కారేపల్లి



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కారేపల్లి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన డాక్టర్ కొండా రాధాకృష్ణమూర్తి(ఆర్కె) (65)గురువారం కన్నుమూశారు. బుధవారం బీపీ ఎక్కువ కావటంతో కుటుంబ సభ్యులు ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు నాగేంద్ర, జ్యోతిబాసులు ఉన్నారు. రెండు నెలల క్రితమే భార్య మంగతాయి మృతిచెందింది. ఎర్రబోడు, మాణిక్యారం గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులుగా పేదలకు ప్రాథమిక వైద్యాన్ని అందుబాటులో ఉంచారు. డాక్టర్ ఆర్కే మృతదేహంపై సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, ఆదివాసిగిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వజ్జా రామారావులు సీపీఐ(ఎం) పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వజ్జా రామారావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ దివంగత మాజీ ఎంపీ డాక్టర్ వై.రాధాకృష్ణమూర్తి ప్రజావైద్యశాల బాటలోనే ఎర్రబోడులో ప్రజావైద్యశాలను నడిపి అందరికి అందుబాటులో ఉంటూ డాక్టర్ కొండా రాధాకృష్ణమూర్తి వైద్య సాయం అందించారని కొనియాడారు. అమరజీవులు కొత్తూరు క్రిష్ణమూర్తి, అడప గోపయ్య, దమ్మాలపాటి వెంకటయ్య, మాలంపాటి వెంకటేశ్వర్లు, కుర్సం మల్లూరులతో సన్నిహితం ఉంటూ సీపీఐ(ఎం) విధానాలను ప్రజలకు వివరించేవారన్నారు. వైద్యంలో వ్యాపారధృక్పధం పెనవేసుకున్నా తాను నమ్మిన సిద్ధాంతంకు అనుగుణంగా వైద్య సేవలందించి ఈప్రాంత ప్రజల మన్నలను పొందారన్నారు. తన కుమారుడి పేరును పశ్చిన బెంగాల్ ముఖ్యమంత్రి పేరు పెట్టుకొని ఆదర్శవంతమైన జీవితం గడిపిన నేత డాక్టర్ ఆర్కే అని అన్నారు. జర్నలిస్టుగా సైతం ప్రజా సమస్యలను వెలికి తీస్తున్నారన్నారు. అయన లేని లోటు కుటుంబానికే కాక ఈ ప్రాంత వైద్య రంగానికి, పార్టీకి తీరని లోటన్నారు. డాక్టర్ ఆర్కే కు నివాళ్లు అర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు పండగ కొండయ్య, కుర్సం శ్రీను, యనమగండ్ల రవి వాసం నాగేశ్వరరావు, పాకాలపాటి తిరపతయ్య సర్పంచ్ కుర్సం సత్యనారాయణ, టీజేఎఫ్ జిల్లా నాయకులు బోనగిరి యాదగిరి, టీఆర్ఎస్‌నాయకులు అడప పుల్లారావు,దమ్మాలపాటి ప్రసాద్, కడియాల రాజు, కాంగ్రెస్ నాయకులు కడియాల సుధాకర్, గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు దుద్దుకూరి సుమంత్, గండమల వెంకటేశ్వర్లు, రమేష్, సందీఫ్, గుగులోత్ బాబులాల్ తదితరులు ఉన్నారు.

ప్రమాదాలు జరగకుండా ఉత్పత్తి సాధించాలి

- సింగరేణి సీఎండీ శ్రీధర్ ఆదేశం

- ఏరియా జీఎంలతో వీడియో కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సత్తుపల్లి

గనిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలని సింగరేణి సంస్థ ఛైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం సంస్థ ఏరియా జీఎంలతో సీఎండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సత్తుపల్లి క్యాంపు కార్యాలయం నుంచి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేశ్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనగా సీఎండీ మాట్లాడుతూ జనవరి నెలలో అధిక ఉత్పత్తి సాధించిన కొత్తగూడెం ఏరియా బృందాన్ని అభినందించారు. రానున్న రెండు నెలలు కీలకమని, రోజుకి 2.50లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ రిమూవల్, రోజుకి 49500 టన్నుల ఉత్పత్తిని రక్షణతో సాధించాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తామని జీఎం రమేశ్ ఎండీకి సమాధానమిచ్చారు. కార్యక్రమంలో అధికారులు నారాయణరావు, సూర్యనారాయణ, ఎస్.వెంకటాచారి, నరసింహారావు, రఘురామిరెడ్డి, సామ్యూల్ సుధాకర్, రమేశ్, రవీందర్, యోహాన్, శేషశ్రీ, రమణారెడ్డి, దేవదాస్, విజయసందీప్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రులకు కృతజ్ఞతలు

వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత

నవతెలంగాణ - ఖమ్మంకార్పొరేషన్



తమపై నమ్మకంతో వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్‌కు మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత తెలిపారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారంలో మార్కెట్ చైర్మన్ దోరేపల్లి శ్వేత మాట్లాడుతూ.. మార్కెటింగ్ శాఖలో ఖమ్మం మార్కెట్ ప్రథమస్థానంలో నిలిపడమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. రైతులకు ఎలాంటి కష్టం రానీకుండా రైతుకు సరైన గిట్టుబాటు ధరకు కల్పించడమే దేహమని అన్నారు. మంత్రులు ఇచ్చిన హామీ తోనే మార్కెట్ ని త్వరలో మోడల్ మార్కెట్ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకోల్లు నీరజ, ఎమ్మెల్సీ తాత మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఇంచార్జ్ ఆర్‌జెసి కృష్ణ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ చిన్ని కృష్ణారావు, మెంతుల శ్రీశైలం, మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణమూర్తి, వేములపల్లి వెంకటేశ్వరరావు, ప్రియాంక, గౌరి, జేడీఎం మల్లేశం, డీఏవో విజయనిర్మల, మార్కెట్ కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

తొలిరోజు మార్కెట్‌ను సందర్శించిన శ్వేత

వ్యవసాయం మార్కెట్‌ని తొలి రోజు ఉదయం మార్కెట్ జెండా పాటకు మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత హాజరయ్యారు. మార్కెట్‌ని సందర్శించి రైతులతో మాట్లాడారు. మార్కెట్ లో దళారి వ్యవస్థను తొలగించి రైతులకు నేరుగా మంచి ధర కల్పించడమే తన ధ్యేయమన్నారు. ఎకరాకు మిర్చి ఎంత దిగుబడి అవుతుంది...ఎంత ఖర్చు అవుతుంది అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు నాణ్యమైన విత్తనాలు వాడి అధిక ధరను పొందాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎక్.అఫ్జల్, మార్కెట్ కార్యదర్శి రుద్రాక్షల మల్లేశం, అధికారి రాజశేఖర్ పాల్గొన్నారు.

మట్టి తోలకాలను అడ్డుకున్న రైతులు

నిలిచిపోయిన రోడ్డు పనులు

నవతెలంగాణ-వైరా



వైరా నుండి పాలడుగు వరకు అధ్వాన్నమైన ఆర్అండ్‌బి రోడ్డు మరమ్మతులు ఎట్టకేలకు ప్రారంభించగా అనుమతి పొందిన కొండకుడిమ గుట్ట మట్టిని తోలకుండా మాజీ సర్పంచ్ దారా వెంకటయ్య ఆధ్వర్యంలో మట్టి టిప్పర్లను నిలిపి వేశారు. రోడ్డు పనులకు రెండు బిడ్లుగా 4 కోట్ల రూపాయలు మంజూరైనవి. రోడ్డుకు అవసరమైన మట్టి మండలంలో దొరకటం లేదనే కారణంతో సంవత్సర కాలంగా పనులు చేపట్టలేదు . ప్రజాందోళనలు అధికమై ప్రభుత్వంపై విమర్శలు తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వి పి గౌతం మండలంలోని కొండకుడిమ గుట్ట నుండి మట్టి తోలుటకు వైరా తాసీల్దార్ అరుణను ఆదేశించారు. ఆ మేరకు కొండకుడిమ గ్రామ పంచాయతీకి ఏ 1 నోటీసులు ఇచ్చారు. గ్రామ పంచాయతీ తీర్మానం చేసి అభ్యంతరాలు ఉంటే తెలపాలని వారం రోజులు గడువుతో జిపి కార్యాలయంలో నోటీస్ పెట్టారు. ఎవరి నుండి అభ్యంతరాలు రాక పోవటంతో మట్టి తోలకానికి అభ్యంతరం లేదని తహశీల్దార్‌కు లేఖ ఇచ్చినట్లు సర్పంచ్ డి.శ్రీనివాసరావు తెలిపారు. మట్టి తోలకం ప్రారంభం అయిన మొదటి రోజే రైతులు కొందరు అడ్డుకున్నారు. వీరి వాదన ఏమంటే గుట్టపై హరితహారంలో మొక్కలు నాటించి, గ్రామీణ ఉపాధి హామీ పథకంలో వేలాది రూపాయల పనులు చేయించి ఇప్పుడు మొక్కలు ధ్వంసం చేస్తూ పరిసరాలను ధ్వంసం చేయటం సరికాదని అంటున్నారు. కాగా మట్టి తోలకానికీ నెలకు రూ.89 వేల చలానా కట్టి రెవెన్యూ మైనింగ్ అనుమతులు తీసుకుని మట్టి తోలుతున్నట్లు ఆర్అండ్‌బి ఎఈ ప్రవీణ్ తెలిపారు. తమ వాహనాలు ఆగకుండా రక్షణ కల్పిస్తే పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టర్లు అంటున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ- రఘునాథపాలెం



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం నగర కాంగ్రెస్ కార్యాలయం రఘునాథపాలెంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. 16వ డివిజన్ కొత్తూరుకు చెందిన బాబురావుకి 30వేల రూపాయలు, టేకులపల్లి కేసీఆర్ టవర్‌కి చెందిన ఉమకి 10వేల రూపాయలు, 8వ డివిజన్ వైఎస్సార్ కాలనీకి చెందిన ప్రశాంతికి 14వేల రూపాయలను, వేపకుంట్లకు చెందిన అజ్మీరా కౌసల్యకి 27వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం బల్లేపల్లిలో కాంగ్రెస్ నాయకులు అలిస్యం సూరయ్య నూతన గృహప్రవేశానికి హాజరయ్యారు. పోలీస్ ఈవెంట్స్ లో లాంగ్ జంప్‌లో కాలు విరిగి చికిత్స పొందుతున్న అంగోతు నరసింహారావును తన స్వగృహం వేపకుంట్ల గ్రామంలో పరామర్శించారు. బలపేటలో 8వ డివిజన్‌కు చెందిన కోట మురళికృష్ణ-పరిమళ కుమార్తెల ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో 2వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లాకవత్ సైదులు, ఖమ్మం నియోజక వర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, బాలాజీ, సుబ్బారెడ్డి, వేపకుంట్ల మాజీ సర్పంచ్ రేమల్లే రమేష్, భూక్యా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్

నవతెలంగాణ- ఖమ్మం

ఖమ్మం నగరంలోని వీడిఓస్ కాలనీలో రూ.4.50 కోట్లతో నిర్మిస్తున్న సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయి. ఖమ్మం నగర ప్రజల సౌకర్యార్థం కూరగాయలు, పండ్లు, మాంసాహారం, చేపలు తదితరుల నిత్యావసర వస్తువులు అన్ని ఒకే చోట ప్రజలకు అందుబాటులోకి రానుంది. రోజు రోజుకు వేగంగా వ్యాప్తి చెందుతున్న ఖమ్మం నగర ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆధునాతనంగా నిర్మిస్తున్నారు. మార్కెట్ 2.01 ఎకరాల్లో సువిశాలమైన ప్రాంగణంతో సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌లో 65 వెజ్ స్టాల్స్, 23ఫ్రూట్ స్టాల్స్, 46నాన్-వెజ్ స్టాల్స్ మొత్తం-134 స్టాల్స్‌తో అన్ని సౌకర్యాలు ఒకే చోట ప్రజలకు అందుబాటులో ఉండనున్నాయి. హైదరాబాద్ తరువాత అంతటి ఘనమైన వసతులతో, ప్రజలకు నిత్యం అవసరమయ్యే కూరగాయలు, వెజ్ అండ్ నాన్ వెజ్, పండ్లు తదితర వస్తువులను ఒకే చోట అందుబాటులో రానుంది. అందుకు అధికారులు, సిబ్బంది వడివడిగా నిర్మాణ పనులు దగ్గరుండి పూర్తి చేసేందుకు ఆయా పనుల్లో నిమగ్నమయ్యారు. వాల్ పేయింటింగ్స్, షేడ్స్, పార్కింగ్, నీటి వసతి, విద్యుత్, తదితర సౌకర్యాలు ఇప్పటికే సమకూర్చారు. మరో వారం రోజుల్లో ఆయా వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌ను మంత్రి కేటిఆర్ చే లాంఛనంగా ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.

సమస్యల పరిష్కారానికే 'గుడ్ మార్నింగ్' కార్యక్రమం

జెడ్పీ చైర్మెన్ లింగాల కమల్‌రాజు

నవతెలంగాణ-మధిర



జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గురువారం ఉదయం మధిర మున్సిపాలిటీ పరిధిలో గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమంలో భాగంగా 13, 14వ వార్డులలో మార్నింగ్ వాక్ చేస్తూ సమస్యల పరిష్కారంతో పాటుగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజలతో ఆయన నేరుగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధిర మున్సిపల్ అభివృద్ధి కోసం రూ.30 కోట్ల కేటాయించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రజలంతా మద్దతుగా ఉండాలని కోరారు. ప్రజలందరి సహకారంతో మధిర పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని గుడ్ మార్నింగ్ మధిర కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇంత పెద్ద ఎత్తున నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి, మున్సిపల్ మరియు ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కి, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌కు, పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన జడ్పీ చైర్మన్

మధిరలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. గురువారం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కళాశాల ఆవరణం, తరగతి గదులను అలానే విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలను ఆయన పరిశీలించిన అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బందితో మాట్లాడి అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనులను అడిగితెలుసుకున్నారు. త్వరలోనే కళాశాల అభివృద్ధి విషయం రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHAIK MUSTAFA KAMAL (Old Name),** S/o. Shaik Mahaboob Ali R/o. H.No. 8-4-303/1, Nizampet, Khammam City, Khammam Dist.-507 001. Telangana State. Have changed my name as **SHAIK MUSTAFA (New Name),** here after my name known as **SHAIK MUSTAFA (New Name),** S/o. Shaik Mahaboob Ali.

Date : 01-02-2023 Place : KHAMMAM

NAME CHANGE

I, **BADAVATH PARVATHI, W/O. B. HASYA,** H.NO. 15-07-307/1, ROTARY NAGAR, KHAMMAM MUNICIPAL CORPORATION, KHAMMAM DIST. 507 002. I HAVE CHANGED MY NAME AND HENCE FORTH CALLED AS **BHUKYA PARVATHI,** W/O. **B. HASYA,** FOR ALL PURPOSES.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా..! **ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం రెవెన్యూ పరిధిలో గల ఇ.నెం. 4-9, సర్వే నెం. 154,159,165 అను నెంబరుతో గల స్థిరాస్తి ఇంటిని శ్రీ వందనం నాగేశ్వరరావు, తండ్రి : కృష్ణమూర్తి,** నివాసం: ఏదులాపురం అను వారు లోగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము, కూసుమంచి వారి నందు రిజిస్టర్ కాబడిన క్రయ దస్తావేజు నెం. 8698/2012, తేదీ : 05-11-2012 ద్వారా క్రయము పొంది యజమాని అయి ఉన్నారు. సదరు స్థిరాస్తిని టాటా క్యాపిటల్ హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ఖమ్మం బ్రాంచ్ (టిసిహెచ్ఎఫ్ఎల్) నందు తనఖా చేసి ఋణమును పొందదలచినారు. కావున ఇట్టి స్థిరాస్తిపై ఎవరికయినా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు గాని ఉన్నట్లయితే నేటి నుండి 7 రోజులలోగా లిఖితపూర్వకముగా తెలియపరచగలరు. లేని పక్షములో ఇట్టి స్థిరాస్తిపై ఎటువంటి అభ్యంతరములు గానీ ఆక్షేపణలు గానీ లేవని భావించబడును.

ఇట్లు

కె. ఉపేందర్‌రెడ్డి, న్యాయవాది,
ఇ.నెం. 15-9-85, కవిరాజ్ నగర్,
ఖమ్మం. సెల్ : 9121369901
(నా క్లయింట్ టిసిహెచ్ఎఫ్ఎల్ వారి నిబంధనల ప్రకారం జారీ చేసిన ప్రకటన)

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-జూలురుపాడు



రాబోయే బడ్జెట్ సమావేశంలో రాష్ట్ర విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని ఫిబ్రవరి రెండవ తేదీన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపులో భాగంగా వైరా ఎమ్మెల్యే లావుడియా రాముల నాయక్‌కి ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు బోడ అభిమిత్ర అధ్యక్షతన మెమొరడం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని అన్నారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, ఎంఈఓ పోస్టులు భర్తీ చేయాలని కోరారు.

రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలి

- ఏఐకేఎస్ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-ములకలపల్లి



మండల వ్యాప్తంగా రైతులకు 24 గంటల విద్యుత్‌ను ఇవ్వాలని తెలంగాణ రైతుసంఘం (ఏఐకేఎస్) మండల కార్యదర్శి ఊకంటి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన ములకలపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊకంటి మాట్లాడుతూ ప్రస్తుతం వరినాట్లు ముమ్మరంగా ఉన్నాయని, ఈ సమయంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ధర్నాలో ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మాట్లాడారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ట్రాన్స్కో ఏఈకి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొగ్గల ఆదినారాయణ, గోపగాని లక్ష్మీనరసయ్య, ఊకంటి కిషోర్, కూరం సందీప్, లలితారావు, వెంకటేశ్వర్లు, వినోద్, శ్రీరాములు, నాగులు పాల్గొన్నారు.

మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-టేకులపల్లి

ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో, బద్దుతండా పంచాయతీ నంద్యాతండాలో పోస్టర్ ఆవిష్కరణ గురువారం చేసినట్లు తెలిపారు. ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షురాలు నోముల కళావతి, జిల్లా నాయకురాలు బద్దుతండా పంచాయతీ సర్పంచ్ భూక్య చిన్ని మాట్లాడారు. రాష్ట్ర 3వ మహాసభలు ఫిబ్రవరి 7,8 తేదీలో మహబూబాబాద్ పట్టణంలో జరిగే మహాసభలకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, కార్యదర్శి తొటకూరి చిట్టమ్మ, చింత లాలమ్మ లక్ష్మి కౌసల్య, రాజేశ్వరి, కమల, వసంత, కృష్ణవేణి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు హర్ష, మండల కార్యదర్శి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.



విశ్రాంత ఉపాధ్యాయుడుకు సన్మానం

నవతెలంగాణ-జూలురుపాడు

యువ చైతన్య వెల్ఫేర్ సొసైటీ హుస్నాబాద్ సిద్ధిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ నెల 29న జాతీయ పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో భాగంగా పాపకల్లు గ్రామానికి చెందిన (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా) విశ్రాంత ఉపాధ్యాయుడు మద్దిశెట్టి వెంకటేశ్వరరావు విద్యాసేవ రత్న జాతీయ పురస్కారంతో ఘనంగా సన్మానించారు. విద్యాపరంగా వెంకటేశ్వరరావు చేసిన ఉత్తమ సేవలకు గాను ఆయన పనిచేసిన పాఠశాలలో ప్రతి చోట అనేకమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆయన ఎనలేని కృషి చేశారు. గతంలో అనేక ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు పొందిన వారికి పొడిదే సతీష్ కుమార్ శాసనసభ్యులు హుస్నాబాద్ నుండి విశిష్ట సేవా విద్యారత్న అవార్డు, పోలోజు రాజ్ కుమార్, వంగల శాంతి కృష్ణ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత, పోలోజ్ రాజ్ కుమార్, వంగల శాంతి కృష్ణ ఆచార్య గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ గ్రహీత, వెంపటి శ్రావణి ప్రపంచ ప్రఖ్యాత నృత్య దర్శకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నుండి, పోలోజు రాజ్ కుమార్, మారంపల్లి సుధాకర్, జెడ్పీ చైర్మన్, నుండి బహుమతి ప్రదానం చేశారు.



ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి వెంచర్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

నవతెలంగాణ-కొత్తగూడెం

చుంచుపల్లి మండల పరిధిలోని రామాంజనేయ కాలనీలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్ వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చుంచుపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ రామాంజనేయ కాలనీలో సర్వే నెం.137/3ఆ/1/1లో ఒక ఏకరం పదకొండు కుంటలు, సర్వే నెం.137/3ఆ/2 ఒక ఏకరం ముప్పై ఐదు కుంటల భూమి ఉండగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిని, చెరువును సైతం కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రభుత్వ ఉద్యోగులు అవినీతి పంచాయతీ, రెవెన్యూ అధికారుల అండదండలతో కబ్జాలకు పాల్పడి ఏజెన్సీ నిబంధనలకు వ్యతిరేకంగా, పంచాయతీ చట్టాలకు వ్యతిరేకంగా అక్రమ పద్ధతిలో అనుమతి లేకుండానే వెంచర్ వేసిన వ్యక్తులపై, వారికి సహకరిస్తున్న పంచాయతీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, రావుల శివ, వంగా రవిశంకర్, పవన్ కళ్యాణ్, తుమ్మ వంశీ తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయ కమిటీ చైర్మెన్‌గా నర్సారెడ్డి ఎన్నిక ఏకగ్రీవం

నవతెలంగాణ-పినపాక



ఈ బయ్యారం సాయిబాబా దేవాలయ ఆలయ నూతన కమిటీ చైర్మన్‌గా ముక్కు నర్సారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. గురువారం మండల పరిధిలోని ఈ బయ్యారంలో గల శ్రీ సాయిబాబా ఆలయం 10వ వార్షికోత్సవ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం ముక్కు వెంకట నర్సారెడ్డి మాట్లాడుతూ సాయిబాబా ఆలయ కమిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఎన్నికైన అనంతరం ఆయనను రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి అంబడిపూడి ప్రసాద్ శర్మ బీఆర్ఎస్ సోషల్ మీడియా సందీప్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 22 గెజిట్ కోసం చర్చించాలి

- విప్ రేగా కాంతారావుకి వినతి

నవతెలంగాణ-మణుగూరు

అసెంబ్లీ సమావేశాలలో కాంట్రాక్ట్ కార్మికుల జీవో నెంబర్ 22ను చర్చించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం చేయాలని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆయనకు వినతి పత్రం అందజేసి, మాట్లాడారు. నేటి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో షెడ్యూల్డ్ ఏరియా కాంటాక్ట్ కార్మికుల సమస్యలను చర్చించాలన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ మణుగూరు ఏరియా అధ్యక్షులు ఏ.మంగీలాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కే.గురుమూర్తి, కే.రవికుమార్, వి.శంకర్ నాయక్, ఎం.వెంకటేశ్వర్లు, జి.సాయికుమార్, ఎం.ట్రైసన్, వినయ్ కుమార్, కే.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పోడు భూములకు హక్కు పత్రాలివ్వాలి

శాటిలైట్ పేరుతో గిరిజనులను మోసం చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదు

- కలెక్టర్, పీవో వెంటనే చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు

నవతెలంగాణ-కొత్తగూడెం



రాష్ట్రంలో పోడు భూములకు హక్కు పత్రాలు వెంటనే ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, గురువారం కొత్తగూడెం మంచికంటి భవన్‌లో మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పోతినేని మాట్లాడుతూ పోడు సాగు దారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 82737మంది 2,94,890 ఎకరాలకు దరఖాస్తు చేసుకున్నారు. వారందరికీ హక్కు పత్రాలు ఇచ్చే విధంగా కలెక్టర్, ఐటీడీఏ పీవోలు చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఎక్కువ మంది దరఖాస్తులు తిరస్కరిస్తున్నారనే ప్రచారం జరుగుతోందని, ఫారెస్ట్ అధికా రులు శాటిలైట్ సర్వే పేరుతో దరఖాస్తులు తిరస్కరించాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే అటవీ హక్కుల చట్టం వచ్చిన తర్వాత పలు దఫాలుగా సర్వేలు చేశారని, అయినా పట్టాలు ఇవ్వలేదనని విమర్శించారు. ఇప్పటికే డిఎల్‌సీ ఆమోదించిన వారికి వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఫిబ్రవరి 10వ తేదీన మండల కార్యాలయాల ముట్టడి

హక్కు పత్రాల సాధనకు ఫిబ్రవరి 10వ తేదీన మండల కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ పిలుపు నిచ్చారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు, ఏజె.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మందలపు జ్యోతి, ఎంబీ.నర్సారెడ్డి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, కున్సోత్ ధర్మా, రేపాకుల శ్రీనివాస్, అన్నవరపు సత్యనారాయణ, కొండపల్లి శ్రీధర్, నిమ్మల వెంకన్న, సరియం కోటేశ్వరరావు, భూక్యా రమేష్, కొండబోయిన వెంకటేశ్వర్లు, దొడ్డ లక్ష్మి నారాయణ, మోరంపూడి శ్రీనివాస్, గద్దల శ్రీను, గడ్డం స్వామి, బత్తుల వెంకటేశ్వర్లు, జి.పద్మ, యు.నాగేశ్వరరావు, కారం నరేష్, పాయం నర్సింహారావు, రాములు, యాసా నరేష్, జంగిలి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

రేగాని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జీఎం

నవతెలంగాణ-మణుగూరు



విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావుని ఏరియా నూతన జనరల్ మేనేజర్ దుర్గం రాంచందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం క్యాంపు కార్యాలయంలో రేగా కాంతారావుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారితో ప్రత్యేక సమావేశమై పలు అంశాల మీద చర్చించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పోశం నర్సింహారావు, సింగరేణి ఎస్ఓటు జీఎం లలిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపకానికి చర్యలు

- రాష్ట్ర పరిశీలకులు కే.కిషన్ రావు

నవతెలంగాణ-పాల్వంచ



తెలంగాణలో అడవులు ఉండటం కాదు అడవుల్లోనే తెలంగాణ ఉండాలన్న సీఎం సూచనల మేరకు రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనం పెంపకానికి చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర పరిశీలకులు తెలిపారు. గురువారం కలెక్టరేట్ సముదాయంలో గార్డెన్ లాన్ మొక్కలతో పాటు పచ్చదనాన్ని ఆయన పరిశీలించి, మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఏడవ గార్డెన్ అర్బన్ ఫార్మింగ్ ఫెస్టివల్ 2023 నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల కార్యాలయంలో పచ్చదనం పెంపకానికి చేపట్టిన చర్యలను కేవీ ప్రవీణ్ కుమార్, యూసఫ్ అలీ, అధికార బృందం పరిశీలన చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు మహబూబాబాద్, వనపర్తి, మహబూబ్నగర్ జిల్లా కలెక్టరేట్‌లో పచ్చదనం పెంపకానికి చేపట్టిన చర్యలు పరిశీలించినట్లు చెప్పారు. ఫిబ్రవరి నెలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న ఈ పోటీలకు జిల్లా కలెక్టర్లు పచ్చదనం పెంపకానికి చేపట్టిన చర్యలను ప్రామాధికంగా తీసుకొని రాష్ట్రస్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ జిల్లా కలెక్టర్ కార్యాలయాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలతో పాటు వైద్య కళాశాలలో, యూనివర్సిటీలలో పెంపకాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న ఉద్యాన శాఖ సిబ్బంది కిషోర్ కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ అంగన్వాడీ స్కూల్స్‌గా మార్చేందుకు చర్యలు

నవతెలంగాణ-భద్రాచలం



జిల్లాలోని అంగన్వాడి పాఠశాలలను అనేక రకాలైన వసతి సౌకర్యాలు కల్పించి మోడల్ అంగన్వాడి స్కూల్‌గా మార్చడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్ రాజ్ అన్నారు. బుధవారం రాత్రి ఐటీడీఏ సమావేశ మందిరంలో 9 మారుమూల మండలాలలో నడపబడుతున్న 77 అంగన్వాడి సెంటర్లకు, ప్రధానమంత్రి ఆది ఆదర్శ్ గ్రామీణ యోజన పథకం కింద మౌలిక వసతులు కల్పించడానికి, టెండర్ల ద్వారా వివిధ రకాలైన సామాగ్రిని ఎంపిక చేసి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. అంగనవాడీ సెంటర్లకు సరఫరా చేసే వస్తువుల టెండర్ ప్రక్రియను ఏడు ఏజెన్సీల నుండి తీసుకువచ్చిన సామాన్లను ఆయన పరిశీలించి టెండర్ ప్రక్రియ ప్రారంభించారు. సుమారు రెండు కోట్ల లోపు రూపాయల వ్యయంతో పిల్లలకు సంబంధించిన 16 రకాల ఆట వస్తువులు టెండర్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. టెండర్ ప్రక్రియలో ఖరీదైన మన్నికైన వస్తువులనే ఎంపిక చేసామని, వీటిని త్వరలో ఏజెన్సీల ద్వారా 77 అంగన్వాడి సెంటర్లకు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యుఓ స్వర్ణలత లేనీన, ఎస్ఓ సురేష్ బాబు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, సీడీపీఓలు శ్రీ చైతన్య, డి.సలోమి, ఎం.లక్ష్మీ ప్రసన్న, ఖమ్మం, హైదరాబాద్, వరంగల్ నుండి వచ్చిన ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి పేద ఇంటి ఆడబిడ్డలకు వరం : ఎంపీపీ

నవతెలంగాణ-పినపాక

కల్యాణ లక్ష్మి పథకం ఎంతోమంది పేద ఇంటి ఆడబిడ్డలకు వరం లాంటిదని ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గల ఎంపీపీ కార్యాలయంలో సింగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో కల్యాణ లక్ష్మి లబ్దిదారులకు విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు ఎంపీపీ, సర్పంచ్ కొరస లక్ష్మీరూపావతి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వీరభద్రం, పినపాక సర్పంచ్ గొగ్గల నాగేశ్వరరావు, లబ్దిదారులు పాల్గొన్నారు.

నేడు ఉచితంగా కంటి, షుగర్, బీపీ పరీక్షలు

నవతెలంగాణ-ఇల్లందు



నేడు శుక్రవారం శరత్ మాక్స్ విజన్ వారిచే ఉచిత కంటి, షుగర్, బీపీ పరీక్షలు సీపీఐ(ఎం) ఆఫీసులో నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అబ్దుల్ నబి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. లోపాలున్నవారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. పట్టణ మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేటి నుండి ఫ్రెండ్స్ క్రికెట్ టోర్నమెంట్స్

నవతెలంగాణ-దుమ్ముగూడెం

నేటి నుండి గౌరవరం గ్రామంలో గౌరవరం గ్రామపంచాయతీ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో చర్ల, దుమ్ముగూడెం మండలాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వహణ కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశక్తి గల క్రీడాకారులు తమ టీమ్ పేర్లు నిర్వహణ కమిటీకి తెలియజేయాలన్నారు. ప్రతి క్రీడాకారుడికి ఆధార్ కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. ఎంట్రీ పీజు రూ.1200 చెల్లించాలన్నారు. గెలుపొందిన జట్టుకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు రూ.20 వేలు షీల్డు, రూ.15 వేలు, రూ.10 వేలు, నాల్గవ బహుమతి రూ.5 వేలు షీల్డు అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం ఉయిక రమేష్ 8309815615, సోడి సురేష్ 9908731890, కుంజా ధర్మ 6304196708, నాగార్జున 6302920445 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చాన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన అవసరం

నవతెలంగాణ-కొత్తగూడెం

ప్రతి ఒక్కరికి వ్యక్తిగత పరిశుభ్రత చాల అవసరమని జిల్లా డిపిహెచ్ఎన్ఓ అన్నామేరి అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శిఖాకారి కార్యాలయం శిక్షణను ఇచ్చే శిక్షకులకు, రెసిడెన్సియల్ విద్యాసంస్థల వార్డెన్లకు, ప్రిన్సిపాల్స్‌కు, టీచర్స్, వైద్య సిబ్బందికి, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుధ్యము, పౌష్టికాహార అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం మున్సిపాల్ కార్యాలయంలో శిక్షణను ఇచ్చారు. శిక్షణలో దాదాపు 85 మందికి కరదీపికలను అందించి విద్యార్థులకు ఆరోగ్యము, వ్యక్తిగత పరిశుభ్రతపై ఎలా వివరించాలో తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ ఫైజ్ మొయిద్దిన్, హిల్త్ ఎడ్యుకేటర్ టి.విజయకుమార్, సునిత, శారద తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాలను సందర్శించిన జెడ్పీటీసీ

నవతెలంగాణ-బూర్గంపాడు



మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా గురువారం బూర్గంపాడులో గల కస్తూరిబా పాఠశాలను జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత సందర్శించారు. అక్కడ పిల్లలు ముచ్చటించి భోజనం, వసతి, చదువు, వివరాలు అడిగి తెలుసు కున్నారు. అలాగే అక్కడ ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ భూపల్లి నరసింహారావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాదిక్ పాషా, వార్డ్ నెంబర్ సౌకత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

చీరాగ్ ఫౌండేషన్ సేవలు వెలకట్ట లేనివి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రాజేందర్

నవతెలంగాణ-కొత్తగూడెం



చీరాగ్ ఫౌండేషన్ సేవలు వెలకట్ట లేనివని, తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ దిండిగల రాజేందర్ అన్నారు. గురువారం చుంచుపల్లి బాబూ క్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చిరాగ్ ఫౌండేషన్ యుఎస్ఏ వారి ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న 50 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ రూ.15 వేల విలువ చేసే పుస్తకాలను రాజేందర్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా మన ఊరు మన బడి పథకంలో బాగంగా జిల్లాలో కొన్నింటిని కార్పొరేట్ స్థాయిలో పాఠశాల ల భవనాలను తీర్చి దిద్దు తున్నట్లు చెప్పారు. పాఠశాల విద్యార్థులకు విశిష్ట సేవలు చేస్తున్న చీరాగ్ ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మధుర వాణి, హెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ జయరామ్ నాయక్, ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, లక్ష్మీ నారా యణ, శంకర్, భీమా లు తదితరులు పాల్గొన్నారు.

మారాయిగూడెం మినీ జాతరకు పోటెత్తిన భక్తులు

- జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన కొమ్ము నృత్యాలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం



గిరిజనులు ఆరాధ్య దేవతలు, కోరిన భక్తుల కొంగుబంగారంగా కోర్కెలు తీర్చే తల్లులు, చిన్నమేడారంగా దిన దినాభివృద్ధి చెందుతున్న మారాయిగూడెం సమ్మక్క, సార్లమ్మల మినీ జాతర ఉత్సవాలు గురువారం మూడవ రోజు భక్తులతో పోటెత్తింది. మినీ జాతర ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు కార్యక్రమంలో భాగంగా సమ్మక్క గద్దెను శుద్ధి చేసి భక్తులకు దర్శనం కల్పించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు చత్తీష్‌ఘడ్ రాష్ట్రం నుండి వేలదిగా భక్తులు తరలి వచ్చి సమ్మక్క సార్లమ్మల గద్దెలను దర్శించుకుని మొక్కుబడులు, బంగారం చెల్లించుకున్నారు. జాతర ఉత్సవాలలో భాగంగా గిరిజన సాంప్రదాయ నృత్యాలు, కొమ్ము డాన్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శివశత్తులు పూనకాలతో ఊగిపోయారు. టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడులు పార్టీ నాయకులతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవరబాలలు సోడి శాంతమ్మ, అచ్చమ్మలతో పాటు ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.



ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం

నవతెలంగాణ-చంద్రుగొండ

తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ బస్సులో ప్రయాణం చేయడం సురక్షితం, సుఖమయం అని ఆర్టీసీ ఎస్టీఐ బిఎస్ రాణి అన్నారు. గురువారం ప్రజా రవాణా చైతన్య రథం ఆర్టీసీ సేవా పథకాలను పాటలు, నాటికల ద్వారా వివరించారు. ఎంపీటీసీ ధారా బాబు మాట్లాడుతూ ఆర్టీసీ కల్పిస్తున్న రాయితీలను పొంది ఆర్టీసీ బలోపేతానికి ప్రయాణికులు సహకరించాలని కోరారు. ఏఎస్ఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు వారి తల్లిదండ్రులను ప్రయాణించేలా చైతన్య పరచాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిఆర్పి సామెల్, జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎండి.నరసింహారావు, కండక్టర్ బత్తుల నాగేశ్వరరావు, కళాకారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



6న అంగన్వాడీల మహాధర్నా

దుమ్ముగూడెం : అంగన్వాడీ టీచర్లు, ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐటీయూసీ అనుబంధ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదీన హైదారాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద జరిగే దర్నాను జయప్రదం చేయాలని సంఘం నాయకురాళు పిలుపునిచ్చారు. గురువారం రేగుబల్లి గ్రామంలో జరిగిన అంగన్వాడీ టీచర్ల సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ సులోమికి అందజేశారు. యూనియన్ నాయకురాళ్లు పాయం రత్నకుమారి, సాధనపల్లి చిన్నారి, పూనెం నర్సమ్మ, చెల్లాయిపాప, వేధాభాయి, హేమలత, లక్ష్మీ, వెంకటరత్నం, లక్ష్మీదేవి, లలిత, తదితరులు పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి : సీఐటీయూ

కొత్తగూడెం : పురుషులతో సమాన పని చేసినప్పుడు వేతనం సమానంగా ఎందుకు ఇవ్వడం లేదని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి.పద్మ యజ మానులకు, ప్రభుత్వాన్ని ఆమె ప్రశ్నించారు. శ్రామిక మహిళలుగా వివిధ షాపుల్లో పనిచేస్తున్న శ్రామిక మహిళల ఇబ్బందులను, వారి స్థితిగతులను, వారికి ఉన్న సమస్యలపై శ్రామిక మహిళ సమన్వయ కమిటీ (సిఐటియూ) సభ్యులు కె.సత్యతో కలిసి సర్వే నిర్వహించారు. ఈ సర్వే చేస్తున్న క్రమంలో అనేక సమస్యలు వెలుగు చూశాయి. సుమారు 12 గంటల పని విధానం ఉందన్నారు. మహిళల పట్ల, వారి శ్రమను గుర్తించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

యువత క్రీడల్లో మరింతగా రాణించాలి : జడ్పీటీసీ

బూర్గంపాడు : విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో రేగా విష్ణు మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో మండలంలోని 19 గ్రామ పంచాయతీలలోని వాలీబాల్ క్రీడాకారులకు 50 వాలీబాల్ కిట్లను అందజేశారు. వీటిని జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసి డెంట్ జలగం జగదీష్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని పేర్కొన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు గెలుపోటముల విలువలు తెలిసి, మానసిక స్థైర్యం అలవడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, వేపలగడ్డ సర్పంచ్ కుంజా చిన్నబ్బాయి, కృష్ణ సాగర్, సర్పంచ్ కొడెం వెంకటేశ్వర్లు, సారపాక టౌన్ పార్టీ అధ్యక్షులు కొనకంచి శ్రీను, పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు గోనెల నాని, కార్మిక విభాగం మండల అధ్యక్షులు మర్రి సాంబారెడ్డి, రైతు విభాగం మండల అధ్యక్షులు మేకల నరసింహారావు, మైనారిటీ విభాగం మండల అధ్యక్షులు సాదిక్ పాషా, గ్రామ అధ్యక్షులు సోహెల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

IN TILE COURT OF THE
HON'BLE PRL.SENIOR
CIVL JUDGE
AT KOTHAGUDEM
.H.M.O.P.No 33 of 2020

Between:
Kanukuntla Sampath Kumar
....Petitioner
AND
Kanukuntla @ Madasi Shireesha
......Respondent

To,
Kanukuntla @ Madasi Shireesha, W/o Sampath Kumar, Age: 32 years, Occ: Household, R/o:D/o: Madasi Shanthakumari, W/o: Late Danaiah, Writer Basthi, Yellandu Town & Mandal, Bhadradr-Kothagudem District, Telangana State.

NOTICE

Whereas the above named petitioner filed the case for H.M.OP dated: 07-01-2020 At R/o:D/o: Madasi Shanthakumari, W/o: Late Danaiah, Writer Basthi, Yellandu Town & Mandal, Bhadradr-Kothagudem District, Telangana State. The petitioner filed for Divorce against the respondent. Respondent not received any notice from the Hon'ble court, the hon'ble court ordered published the publication respondent appear before the Hon'ble court on or before 06-02-2023 for your appearance or your appointed an advocate in the above case.Hence you are hereby directed to appear before the above said court at **10-30A.M. on: 06-02-2023** either in person or through your counsel, failing which matter will be decided in your absence, decided exparty.

(By Order of the Court)
Kothagudem
Dt.02.02.2023
B. Madhavarao
A. Aparendra Prasad
S.Praveen Kumar
B. Devadas, Dodda Prasad
Advocates, Kothagudem
Bhadradri Kothagudem Dist.

రాముని హుండీ ఆదాయం రూ.2 కోట్లకు పైగానే

భద్రాచలం : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. హుండీ లెక్కింపు ద్వారా ఆదాయం రూ.2,20, 91,906 లభించింది. బంగారం 250 గ్రాములు, వెండి 2 కేజీలు వచ్చినవి. ఇది 84 రోజుల హుండీ ఆదాయం అని దేవస్థానం అధికారులు తెలిపారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కొత్తగూడెం బ్రాంచ్ (11085), కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
E mail: sbi.11085@sbi.co.in

ఈ వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ & రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 కింద బ్యాంకుకు తనకా చేసిన స్థిరాస్తులు అమ్మకం)
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికృత అధికారి అయినా దిగువ సంతకదారుడు (SARFAESI) చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ పేర్కొన్న ఆస్తులను స్వాధీన పరుచుకున్నారు. దిగువ రుణ ఖాతాకు చెందిన ఆస్తులను "ఎలా ఉన్నది అలా ప్రాతిపదికన మరియు అక్కడ ఏది ఉంటే అదే ప్రాతిపదిక"న పై ఆస్తిని(SARFAESI చట్టం 2002 క్రింద) ఈ-వేలం పద్ధతిలో ఆస్తిని విక్రయించుట ద్వారా బ్యాంకు బకాయి రాబట్టవలనవి దిగువ సంతకం దారు ప్రతిపాదించుచున్నారు.
రుణ గ్రహీతల పేరు: శ్రీమతి భూక్య సునీత W/o శ్రీ లకావత్ విజయ కుమార్ మరియు లకావత్ విజయ కుమార్ S/o లకావత్ మంగయ్య
అకౌంట్ నెంబర్: 38476091712, 38476132478
బకాయి మొత్తం రూ. 25,64,178/- (ఇరవై ఐదు లక్షల అరవై నాలుగు వేల ఒక వంద డెబ్బయి ఎనిమిది రూపాయలు మాత్రమే)
[(i) హోమ్ లోన్ మొత్తం రూ.25,15,110/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల పదిహేను వేలు నూట పది రూపాయలు మాత్రమే) ii) సురక్ష మొత్తం రూ. 49,068/- (నలభై తొమ్మిది వేల అరవై ఎనిమిది రూపాయిలు మాత్రమే)] as on 02-08-2022 మరియు వడ్డీ + ఖర్చులు ఇతరములు
డిమాండ్ నోటీసు తేది: 02-08-2022
ఆస్తి షెడ్యూలు: (డాక్యుమెంట్ ప్రకారం)
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, వేపలగడ్డ గ్రామం, 2వ అంతస్తులో ఉన్న నివాస ఫ్లాట్ నం.203, 1200.00 చ.అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన "K K TOWERS", కార్ పార్కింగ్ ప్రాంతంలో పాటు భూమిలో 58.00 చ.గ.లకు సమానమైన భూమి యొక్క అవిభక్త వాటాతో సహా 889.50 Sq.yds = 673.72 Sq.Mts ప్లాట్ నెం యొక్క 13,14,15,16 లేఅవుట్‌లోని TLP నెం: 5.2013/WPOలోని సై.నెం 203/AA/1, 203/AA మరియు 205/A నెంబర్లలలో ఉంది, శ్రీమతి భూక్య సునీత W/o శ్రీ లకావత్ విజయ్ కుమార్ మరియు శ్రీ లకావత్ విజయ్ కుమార్ S/o శ్రీ లకావత్ మంగయ్య ప్రాతినిధ్యం వహించిన GPA హోల్డర్ భూక్య సునీత, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం: 3067/2019 తేదీ 04/06/2019, SRO కొత్తగూడెం.

సరిహద్దులు
తూర్పు: ఆకాశం, **పడమర:** ఆకాశం, **ఉత్తరం:** ఆకాశం, **దక్షిణం:** ఆకాశం
ఈ వేలం తేది: 17-02-2023
రిజర్వు ధర: రూ. 30,14,000/-(అక్షరాల ముప్పై లక్షల పద్నాలుగు వేల రూపాయలు మాత్రమే)
ధరావత్తు: రూ. 3,01,400/- (అక్షరాల మూడు లక్షల ఒక వెయ్యి నాలుగు వందల రూపాయలు మాత్రమే) 10% శాతం.
సమయం: 17-02-2023 సాయంత్రం 4 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు.
ఆఖరి తేది: 17-02-2023
చెల్లింపులు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ (11085), కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం (జిల్లా)
బిడ్ పెంపుదల: రూ. 10,000/-(అక్షరాల పదివేల రూపాయలు మాత్రమే)
(ప్రతి ఐదు నిమిషాలకు గరిష్టంగా అపరిమిత పొడిగింపుకు లోబడి)
1) e-వేలం online లో ఎలా ఉన్నవి అలా ప్రాతిపదికన మరియు అక్కడ ఏది ఉంటే అది ప్రాతిపదికన నిర్వహించబడును. e-వేలం బ్యాంకు చే ఆమోదించబడిన సర్వీస్ ప్రొవైడర్ పోర్టు లో (www.bankeauctions.com) నందు నిర్వహించబడును. e-వేలం టెండర్ల డాక్యుమెంట్ కు సంబంధించిన ఆన్‌లైన్ బిడ్ ఫామ్ డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం యొక్క సాధారణ నియమాలు, నిబంధనలకు ఎ) C1 auctioneers limited. http://www bankeauctions.com. బి) www.sbi.co.in ను సందర్శించగలరు.
2) ఆసక్తి గల బిడ్డర్లు ధరావత్తు జమకు సంబంధించిన DD (Demand Draft) ఆ ధరవి మరియు e- వేలంలో పాల్గొనేందుకు అవసరమైన రిక్వెస్ట్ లెటర్ (1) గుర్తింపు రుజువు (KYC) ఓటర్ ఐడి లేదా డ్రైవింగ్ లైసెన్సు లేదా పాస్పోర్ట్ మొ. (2) ప్రస్తుత చిరునామా సమాచారం కోసం రుజువు పత్రం (3) బిడ్డరు యొక్క పాన్ కార్డు వినియోగంలో ఉన్న e-mail ID (4) బిడ్డర్ల యొక్క సంప్రదించవలసిన మొబైల్ నెం. లేదా ల్యాండ్ లైన్ నెం. యొక్క ధ్రువీకరించే కాపీలను అధికృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తగూడెం బ్రాంచ్ (11085), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు తేదీ:17-02-2023 సాయంత్రం 4 గంటల లోపు సమర్పించవలెను. మరియు ఒరిజినల్స్‌ను స్కాన్ చేసిన కాపీలను అధీకృత అధికారి యొక్క e-mail కు పంపవలెను.
3) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తగూడెం బ్రాంచ్ (11085), వారిచే అర్హత పొందిన బిడ్డర్లు e - వేలంలో పాల్గొనేందుకు అవసరమైన user ID, Password లను అర్హత పొందిన బిడ్డర్ల యొక్క పాన్ కార్డులను తనిఖీ చేసిన తర్వాత e- వేలం యొక్క పోర్టల్ www.bankeauctions.com గారిని హైదరాబాద్ మొబైల్ నెంబర్ 9700333933, Help line e-mail ID: bikkina.gandhi@c1india.com, support @bankeauctions.com వారిచే user ID and password లను అందించబడును.
4) ఆసక్తిగల బిడ్డర్లు దయచేసి ఆస్తిని తనిఖీ చేయుటకు ఆస్తి లేదా ఈ వేలం యొక్క ఇతర వివరములకు బ్రాంచ్ మేనేజర్ మరియు అధికృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తగూడెం బ్రాంచ్ (11085), Cell: 9866337335, 9381287255.
5) సెక్యూరిటైజేషన్ అండ్ రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద సూచించబడిన నియమాలు/ నిబంధనలు ప్రకారం అమ్మకం నిర్వహించబడును. మా టెండర్ దరఖాస్తులోని ఇతర నిబంధనలు మరియు షరతులకు బిడ్డరందరూ కట్టుబడి ఉండాలి.
6) రిజర్వు ధర కంటే తక్కువకు ఆస్తులను విక్రయించబడదు. వేలంలో ఎక్కువ ఇవ్వగోరు బిడ్డరు వెంటనే అమ్మకం ధరలో ధరావత్తుతో కలుపుకొని 25% ను చెల్లించవలెను. మిగతా సొమ్మును అమ్మకం తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించవలెను.
గమనిక: ఒకవేళ పైన పేర్కొనబడిన ఈ వేలం తేదీ నాటికి బకాయిలు చెల్లించకపోతే రుణాల యొక్క రుణ గ్రహీతకు/ హామీదారులకు ఇది ఈ వేలం యొక్క అమ్మకం గురించి చివరి నోటీసుగా గమనించగలరు.
తేది: 02-02-2023 — **అధీకృత అధికారి,**
ప్రదేశం: కొత్తగూడెం — **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.**

జనసముద్రంగా మారిన వనం

- ఎదురు గుట్టల గద్దెలవద్దకు చేరుకున్న సమ్మక్క
- నేటితో ముగియనున్న సమ్మక్క- సారక్క జాతర
- వేలాదిగా తరలి వచ్చిన భక్తజనం

నవతెలంగాణ-చర్ల

చర్ల మండలం సుబ్బంపేట పంచాయతీ పరిదిలోని ఎదిర గుట్టలు (అబ్బురాసిబండలు) వద్ద వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. దేవరని వనం నుండి సమ్మక్క తల్లిని ఆలయ కమిటీ నిర్వాహకులు గద్దెల వద్దకు తీసుకు వచ్చారు. చత్తీస్గడ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుండి భక్తులు వేల సంఖ్యలో హజరై తమతమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పూనకాలతో ఊగిపోయారు. జాతరకు వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని



ఏర్పాట్లను ఆలయకమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు నిర్వహించారు. తహశీల్దారు భరణి బాబు ప్రత్యేక పర్యవేక్షణ నిర్వహించారు. మూడు రోజులపాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన వన జాతర నేటితో ముగియనున్నది.

సంక్షేమ పథకాలు పొందడానికి ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలి

- కలెక్టర్ అనుదీప్

నవతెలంగాణ-పాల్వంచ



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందడానికి ప్రజలు తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలోని మిని సమావేశపు హాలులో ఆధార్ అప్డేట్ ప్రక్రియపై జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఆధార్ ఆధారంగా సేవలు కొనసాగుతున్నాయని సూచించారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో రానున్న నెల రోజుల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 0-6 సంవత్సరాలు ఉన్న చిన్నారులకు అంగన్ వాడి కేంద్రాల ద్వారా ఆధార్ కార్డు జనరేట్ చేయాలని అంగన్వాడీ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి కార్యాలయంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని డిఆర్‌ఓకి సూచించారు. ప్రతి 10 ఏండ్లకు ఓసారి ఆధార్ అప్డేట్ చేయాల్సి ఉన్నదని, తప్పనిసరిగా ప్రజలందరూ ఆధార్ అప్డేట్ చేపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఏ మండలం కూడా ఆధార్ కేంద్రం లేకుండా ఉండడానికి వీల్లేదని ఆయన స్పష్టం చేశారు. అత్యంత ప్రాధాన్యంతో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో 40 వేల మంది చిన్నారులకు ఆధార్ నమోదు చేసేందుకు అంగన్వాడి కేంద్రాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సంక్షేమ అధికారికి సూచించారు. ఆధార్ బయోమెట్రిక్ పడని లబ్ధిదారులు రేషన్ తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్నారని జిల్లా పౌర సరఫరాల అధికారి నుండి అట్టి జాబితా సేకరించి సమస్య పరిష్కారానికి రాష్ట్ర కార్యాలయానికి సిఫారసు చేయాలని చెప్పారు. ఆధార్ లేని విద్యార్థులు జిల్లాలో 1852 మంది ఉన్నారని వారి నమోదు కోసం ప్రత్యేక డ్రైవర్ నిర్వహించాలని, ఎమ్మార్సీలకు లక్ష్యాన్ని నిర్దేశించి విద్యార్థులకు ఆధార్ నమోదుకు చర్యలు చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ మధుసూదన్ రాజు, డీపీఓ రమాకాంత్, జడ్పి సీఈఓ విద్యాలత, జిల్లా వైద్యాధికారి డా.శిరీష, సంక్షేమ అధికారి లేనీనా, డీఈఓ ప్రసాద్, డిఆర్వో అశోక్ చక్రవర్తి, అదనపు ఎస్పీ నందిరామ్, ఏవో గన్యా, పోస్టల్ పర్యవేక్షకులు ఆర్.సంతోష్, ఈడీఎం విజయ సారధి, ఉదయ్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ వినయ్, మీ సేవ జిల్లా మేనేజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంవత్సరానికి 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడమే లక్ష్యం

నవతెలంగాణ-మణుగూరు



వచ్చే ఆర్థిక సంవత్సరానికి 750 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా రోజుకు 2.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరిగే విధంగా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ ఆదేశించారు.గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్లో సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తి పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ ప్రతీ రోజు 2.3 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా తప్పనిసరిగా సాధించాలన్నారు. ఇదే ఒరవడిని మే నెలాఖరు వరకు కొనసాగించాలని సూచించారు. ఏరియాల వారీగా సమీక్షిస్తూ కొత్తగూడెం ఏరియా ఉత్పత్తిలో అగ్రగామిగా ఉండటంపై అభినందనలు తెలిపారు. మణుగూరు, ఇల్లందు మంచి వృద్ధిని కనబరుస్తున్నాయన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డైరెక్టర్ ఫైనాన్స్, పా ఎన్.బలరామ్, సత్యనారాయణరావు, ఎస్.వి.కె. శ్రీనివాస్, జి.వెంకటేశ్వరరెడ్డి, డి.ఎన్. ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ జె.అల్విన్, జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్, జీఎంసీపీపీ సీహెచ్.నరసింహారావు, జీఎం (మార్కెటింగ్) కె.సూర్యనారాయణ కార్పోరేట్ ఏరియా జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రవాణా వ్యవస్థకు సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత : రేగా

నవతెలంగాణ-మణుగూరు



ప్రజారవాణా వ్యవస్థకు సీఎం కేసీఆర్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని సురక్ష బస్టాండ్‌లో మణుగూరు టు హైదరాబాద్ సూపర్ లగ్జరీ బస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం బస్సులో ప్రయాణికులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. సూపర్ లగ్జరీ బస్సు ప్రత్యేకతలను ఆయన అధికారులను అడిగి తెలుసుకుని, మాట్లాడారు. టీఎస్ఆర్టిసి పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో కృషి చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొత్తగూడెం


మణుగూరు

ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికై బడ్జెట్లో నిధులు కేటాయించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి డి.వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రంలోని అన్ని పీహెచ్‌సీలలో ధర్నాలు చేసి, మెమొరాండాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా కొత్తగూడెం అర్బన్ పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు గంగ, సుశీల, దేవి, విజయ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి : ప్రభుత్వం ఆశాలకు ప్రసూతి సెలవులను వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి దుబ్బా ధనలక్ష్మి, కీసరి జయ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మంగపేట ఆసుపత్రి నందు ధర్నా నిర్వహించి మెడికల్ అధికారి సాయి కళ్యాణ్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతిభవన్లో ఆశలతో సమావేశం ఏర్పాటు చేసి రూ.6 వేలు ఫిక్స్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు కాలేదని ఆరోపించారు. ఆశా వర్కర్ల సమస్యలపై రేపు జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాలకు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆశాలు గత 18 ఏండ్ల నుండి రాష్ట్రంలోని పేద ప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్నారని ఆశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లి సుజాత, కుంజా కుమారి, శైలజ, తాటి దుర్గ, ఇందిరా, మెరీ, నాగలక్ష్మి, గరికెపావని, మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేట : ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని వినాయకపురం, గుమ్మడివల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ముందు ఆశా వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఒక్క రోజు దీక్ష చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయా వైద్యాధికారులు రాందాస్, మధుశికలకు అందజేసి, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భారతి, సమత, నాగమణి, విష్ణు కుమారి, విజయలక్ష్మి, భూదేవమ్మ, లక్ష్మి, రమణ, వెంకాయమ్మ, చిలకమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.

పాల్వంచ : ఆశ వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ కే.సత్య డిమాండ్ చేశారు. గురువారం పీహెచ్‌సీలా ముందు ఆశలు ధర్న నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆశాలను కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం ఇవ్వాలని 106 రోజుల ఆశల సమ్మె చేశారన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో తగిన బడ్జెట్ కేటాయించాలన్నారు. అనంతరం సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ ఆశలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు యశోద, స్వరూప, అమల, పార్వతి, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశా వర్కర్ల సమస్యలు ప్రశ్నించాలని విప్, ఎమ్మెల్యే రేగా కాంతారావుకు ఆశా వర్కర్లు వినతి పత్రం సమర్పించారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో ఆశావర్కర్లు రేగా కాంతారావుతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 17 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు ఇస్తున్న నిర్ణయత వేతనానికి సంబంధించి జీవో ఇప్పించాలని కోరారు. సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీ.తారాబాయి, ఎం.విజయ కుమారి, డి.పద్మ, దుర్గ, రాజేశ్వరి, బేబీ, రాణి, శైలజ తదితరులు పాల్గొన్నారు.


కొత్తగూడెం


ములకలపల్లి


అశ్వారావుపేట


పాల్వంచ

ఈ అధికారులు మాకొద్దు బాబోయ్

- ప్రజా ప్రతినిధుల అసమ్మతి స్వరం
- నిరంతరం వేధిస్తున్నారని మండిపడ్డ సర్పంచులు
- ఎంపీపీ ముందే తమ గోడు విన్నవించుకున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పినపాక



ఈ అధికారులతో విసిగిపోయాం ఇక భరించలేకపోతున్నాం అంటూ పినపాక మండలంలో సర్పంచులు, ఎంపీటీసీలు బహిరంగంగానే గళం వినిపించారు. గురువారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో పినపాక ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీఓ శ్రీనివాసరావుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పంచాయతీల్లో పనిచేయాలంటే నే కష్టంగా ఉందని తమ ఆవేదన ఎంపీపీ గుమ్మడి గాంధీ ముందు వెళ్లగొచ్చారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి తీవ్ర ప్రయత్నం చేస్తుంటే అధికారుల తీరు తీవ్ర మచ్చగా అయ్యే అవకాశం ఉందని దీనిపై ఉన్నత అధికారులకు సైతం తెలియజేస్తామని ప్రజా ప్రతినిధులే బహిరంగంగా మాట్లాడుతున్నారు. ఇలాంటి అధికారులు కొనసాగిస్తే మేము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కలెక్టర్ దీనిపై స్పందించాలన్నారు. ఒకే నెలలో సర్పంచులకు 26 షోకాజు నోటీసులు ఇవ్వటమే కాక కొంతమంది పత్రికా రిపోర్టర్లను అడ్డుగా పెట్టుకొని వార్తలు రాయించి ఇబ్బంది పెడుతున్నారని అధికారులపై మండిపడ్డారు. ఎప్పుడు పడితే అప్పుడు మీటింగ్‌ల పేరుతో సైతం ఇబ్బంది పెడుతున్నారని వారు అన్నారు. ఈ విషయమై గౌరవ ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులను ఇబ్బంది గురి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. సర్పంచులు సెక్రటరీలపై ఎంపీడీవో, ఎంపీఓపై అవిశ్వాసం పెడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఏసీడీ వసూళ్ళు నిలిపి వేయాలి

- సీఐటీయూ ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఇల్లందు



విద్యుత్ వినియోగ దారుల నుండి రాష్ట్ర ప్రభుత్వం అడ్వాన్స్ కన్వియేన్స్ డిపాజిట్ (ఏసీడీ) పేరుతో అదనపు డిపాజిట్లు వసూలు చేయటం సరికాదని, దీన్ని వెంటనే నిలిపి వేయాలని కోరుతూ విద్యుత్ కార్యాలయం ఎదుట గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏడీఈ కోటేశ్వరరావు వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం మహిమూద్ అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ ఇల్లందు ప్రాంతీయ కన్వీనర్ అబ్దుల్ నబీ, సంఘం మండల అధ్యక్షులు తాళ్లూరి కృష్ణలు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలు జేబులకు చిల్లులు వేసి అనేక రూపాలలో డబ్బులు వసూలు చేయటం సరికాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామ నాగరాజు, కోటేశ్వరరావు, లక్ష్మణ్ పాసి, కే.కుమార్, భద్రయ్య, జాడి నరసయ్య, మస్తాన్, సామ్య, జి.వెంకటేశ్వర్లు, వెంకన్న, ఎం.లక్ష్మీనారాయణ, కే.వెంకన్న, గోపాల్ పాసి, వీరన్న, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

11వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-టేకులపల్లి

ఈ నెల 4న గోదావరిఖనిలో జరిగే తెలంగాణ గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ టేకులపల్లిలోని కోయగూడెం ఓసిలో గురువారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి రాయల కోటిలింగం మాట్లాడారు. గని కార్మికుల సమస్యల్ని పట్టించుకునే పరిస్థితిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేవని, జరిగిన పార్లమెంట్ సమావేశాలలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉద్యోగుల ఇన్కమ్ టాక్స్‌పై కనీసం చర్చ కూడా చేయలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వినోద్, పోలింగ్ సమ్మయ్య, ఎం.పుటయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

సింగరేణి డైరెక్టర్లను మర్యాదపూర్వకంగా కలిసిన సీఐటీయూ నేతలు

నవతెలంగాణ-కొత్తగూడెం





సింగరేణిలో నూతనంగా నిర్మితులైన కొత్త డైరెక్టర్లను సిఐటియూ నేతలు గురువారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు నాయకత్వంలో సిఐటియు బృందం నూతన డైరెక్టర్లకు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సింగరేణి ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ (పా), ఎస్.బలరాం, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్వి.కె. శ్రీనివాస్, డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ వెంకటేశ్వర రెడ్డిల్ల ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బ్రాంచి అధ్యక్ష కార్యదర్శులు గాజుల రాజారావు, విజయగిరి శ్రీనివాస్, వై.వెంకటేశ్వరరావు, సూరం అయిలయ్య, ఎం.వెంకటేశ్వర్లు, కె.రమేష్ బాబు, బొంకుర భార్గవ్, శ్యాం, కూరపాటి సమ్మయ్య, నాజర్, బొంకురు పోశం, ఎస్.సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-ఖమ్మం



ఖమ్మం జిల్లా సీనియర్ సిటీజన్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ నగర్ శివాలయం వీధిలోని పూరి గుడిసెలలో నివాసం ఉంటున్న పేద వారందరికీ గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. మాఘమాసం పురస్కరించుకొని సాంబశివరావు, జే.ఉపేందర్ రెడ్డి ఆర్థిక సహాయంతో సుమారు 50 మందికి దుప్పట్లను పంపిణీ చేసినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు వి.చంద్రమోహన్, కార్యదర్శి సాదినేని జనార్దన్ రావు, సంయుక్త అధ్యక్షులు రవీందర్ రావు, ఉపాధ్యక్షులు మూల గుండ్ల శ్రీహరి, జిల్లా వెంకటేశ్వర్లు, వీరభద్రం, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, దుర్గయ్య, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేసవిలో పుష్కలంగా ప్రజలకు తాగునీరు అందించాలి

- జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రావు

నవతెలంగాణ-కొత్తగూడెం

తాగు నీరు మానవాలికి ఎంతో అవసరమని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు అన్నారు. పెనుబల్లి పంచాయతీ పరిధిలో రెండు మంచినీటి బోరు పంపులను వేసేందుకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ ప్రజల మంచినీటి అవసరాలు తీర్చడం పాలక వర్గాల బాధ్యతని, ప్రజల అవసరాలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే స్థానిక సంస్థల, నాయకుల బాధ్యతని, దానిలో భాగంగానే పెనుబల్లి ప్రజల అభ్యర్థన మేరకు రానున్న ఎండాకాలంను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య సహకారంతో పెనుబెల్లి పంచాయతికి రెండు మంచినీటి బోరు పంపులను మంజూరు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భాదావత్ శాంతి, ఎంపిటీసి రుక్మిణి, పెనుబెల్లి సర్పంచ్ భాస్కర్, కత్తి నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి



ఆరోగ్యానికి మేలు చేసే డ్రై ఫ్రూట్స్‌లో పిస్తా కూడా ఒకటి. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ నుంచి రక్షించడంతో పాటు మన గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఫైబర్, కార్బోహైడ్రేట్స్, అమైనో ఆమ్లాలు, విటమిన్లు A, K, C, B-6, D, E, ప్రోటీన్, కాల్షియం, మాంగనీస్, ఫోలేట్, ఇతర డ్రై ఫ్రూట్స్ కంటే తక్కువ కొవ్వు, కేలరీలు ఉంటాయి. దీనిని ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి. పిస్తా పప్పులను సాయంత్రం వేళ అల్పాహారంగా కూడా తినవచ్చు. దీనిలోని పోషకాల కారణంగా నిత్యం తినమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. మరి పిస్తా పప్పుల వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

జ్ఞాపకశక్తి: ఈ రోజుల్లో మతిమరుపు చాలా సాధారణం అయిపోయింది. పిస్తా పప్పుతో కొంతవరకు దీనిని అదుపులో ఉంచవచ్చు. ఇందులో చాలా ఖనిజాలు ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. మరింత చురుకుగా చేస్తాయి. పిస్తా తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.

గుండె ఆరోగ్యం: పిస్తా తినడం గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. ప్రతిరోజూ కొన్ని పిస్తాపప్పులను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. గుండెను అన్ని ప్రమాదాల నుంచి కాపాడుతుంది. అందుకే వీటిని గుండెకు అనుకూలమైన ఆహారాలలో ఒకటిగా పరిగణిస్తారు.

క్యాన్సర్ ప్రమాద నివారిణి: పిస్తా తినడం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుందని అనేక పరిశోధనలు సూచిస్తున్నాయి. క్యాన్సర్ నిరోధకంలో సహాయకారిగా పరిగణించే పిస్తాపప్పులో యాంటీ కార్సినోజెనిక్ మూలకాలు కనిపిస్తాయి. ఇవి క్యాన్సర్‌ని నివారించేందుకు తోడ్పడుతాయి.

ఎముకల బలోపేతం: బలమైన ఎముకలకు విటమిన్ డి, కాల్షియం అవసరం. ఈ రెండు పిస్తాపప్పులో ఉంటాయి. అటువంటి పరిస్థితిలో దీని రోజువారీ వినియోగం ఎముకలకు బలాన్నిస్తుంది. ఎముకలకు సంబంధించిన అన్ని వ్యాధుల నుంచి ఉపశమనాన్ని అందిస్తుంది.

కంటి ఆరోగ్యం: కండ్లు మన శరీరంలో అత్యంత ముఖ్యమైన భాగం. వీటి ద్వారానే మనం ప్రపంచాన్ని చూస్తాం. కాబట్టి వాటిని ఆరోగ్యంగా ఉంచడం చాలా ముఖ్యం. కంటికి మేలు చేసే A,E విటమిన్లు పిస్తాపప్పులో ఉంటాయి. కాబట్టి తరచుగా పిస్తా పప్పులను తీసుకోండి.

ఇట్ల చేద్దాం



రంగు పోయే దుస్తుల్ని ఇతర దుస్తులతో కలిపి నానబెట్టినప్పుడు లేదంటే వాషింగ్ మెషీన్‌లో ఉతికేటప్పుడు వాటి రంగు మిగతా వాటికి అంటుకోవడం సహజం. ముఖ్యంగా తెలుపు రంగు దుస్తుల విషయంలో ఎక్కువగా ఇలా జరుగుతుంటుంది. అయితే ఎంత ఉతికినా ఈ రంగు ఓ పట్టాన వదలదు. ఇలాంటప్పుడు ఒక చిన్న తెల్ల గుడ్డ ముక్క తీసుకొని.. దానిపై హెయిర్ స్ప్రే, రబ్బింగ్ ఆల్కహాల్ లేదంటే 90 శాతం ఆల్కహాల్ ఉన్న ఏదైనా ద్రావణం పోసి.. దాంతో మరక పడ్డ చోట పదే పదే తుడుస్తుండాలి. ఇలా చేయడం వల్ల క్రమంగా మరక వదిలిపోతుంది. ఆపై దీన్ని సాధారణంగా ఉతికి ఆరేస్తే సరిపోతుంది.

సమానత్వం వైపు పయనం



37 ఏండ్ల ఖుష్బూ గుప్తా... 2020లో సంభవించిన కరోనా లాక్‌డౌన్‌ల కారణంగా ఆమె భర్త ప్లాస్టిక్ బ్యాగ్‌లను విక్రయించే వ్యాపారాన్ని ఆపివేయవలసి వచ్చింది. ఆ సమయంలో ముగ్గురు పిల్లల తల్లిగా ఉన్న గుప్తా భారత దేశంలోని కోట్లాది మంది స్త్రీలలో ఒకరు. కుటుంబాన్ని పోషించుకోవడానికి గృహ ఆధారిత, గృహనిర్మాణ, వీధి వ్యాపార పనిలోకి వెళ్లింది.

స్వయం ఉపాధి ఉమెన్స్ అసోసియేషన్ (సేవా)... ఇది ఒక మహిళల సమూహం. స్థానిక మహిళా సంఘాలకు లింగ అసమానతలపై అవగాహన కల్పించేందుకు... సమానత్వానికై పోరాడేందుకు కావల్సిన సహాయ సహకారాలు అందిస్తుంది. ముఖ్యంగా ఇండ్లల్లో పని చేసే గృహకార్మికులకు జాతీయ స్థాయిలో సమాన వేతనాలు కల్పించాలని, కార్మిక హక్కులు వర్తింప చేయాలని కృషి చేస్తుంది.

సామాజిక భద్రత

గుప్తాకు స్వయం ఉపాధి ఉమెన్స్ అసోసియేషన్ (SEWA) నుండి సహాయం అందింది. 2020లో ఆమె చేరిన ఆ సంస్థ అప్పటికే 21 లక్షల మంది మహిళలను స్వయం ఉపాధి కల్పించింది. నేడు SEWA మద్దతుతో ఆమె సొంత కుట్టుమిషన్ కొనుక్కుంది. రోజుకు ఎనిమిది గంటలు పని చేస్తుంది. నెలకు రూ. 3500-4000 సంపాదిస్తుంది. ఇప్పుడు ఆమె కుటుంబ ఆదాయానికి గొప్ప సహకారి. SEWA వారి సహకార సేవింగ్స్ బ్యాంక్‌లో ఖాతాతో ప్రభుత్వ సామాజిక భద్రతను పొందుతుంది. ఇక్కడ ఆమె నెలవారీ పెట్టుబడి పెడుతుంది. భర్త ఆమెకు మద్దతు ఇస్తున్నాడు. తన సంఘంలో అజ్వాన్ బెన్ (ఇతర మహిళల నాయకురాలు)గా గౌరవించబడుతుంది. ఓ నివాదిక ప్రకారం అనధికారిక కార్మికులలో 50 శాతం మంది మహిళలు ఉన్నారని డేటా చూపిస్తుంది. అయితే భారతదేశ మొత్తం అనధికారిక శ్రామిక శక్తిలో మహిళలు 23 శాతం మాత్రమే ఉన్నారని అంచనాలు సూచిస్తున్నాయి. మహిళా అనధికారిక కార్మికులు పురుష అనధికారిక వేతన రేట్లలో సగం కంటే తక్కువ పొందుతున్నారు. ప్రధానంగా గృహ, గృహ ఆధారిత పనిలో, దాదాపు సగం మంది వారి కుటుంబాలలో ఏకైక జీవనోపాధిదారులు. అలాగే ఇల్లు, పిల్లలు, పెద్దల సంరక్షణకై అదనపు సమయాన్ని వెచ్చిస్తారు.

మహిళలు సంఘటితమైతే

సాధారణంగా మహిళలు సామాజిక సమస్యలు, భద్రత, మానసిక ఆరోగ్య సమస్యలతో అనేక సవాళ్లను ఎదుర్కొంటారు. ఇటువంటి పరిస్థితుల్లో మహిళా అనధికారిక కార్మికులు తమను తాము సంఘటితం చేసుకుంటే అది వారికి బలం, సంఘీభావం, ధైర్యాన్ని ఇస్తాయి. దేశంలోని అతిపెద్ద మహిళల నేతృత్వంలోని సంస్థల్లో ఒకటైన SEWA వారి మనస్తత్వాలు, మార్గాలకు ఉదాహరణగా బ్రిడ్జ్‌స్పాన్ గ్రూప్ కమ్యూనిటీ ఆధారిత మార్పుపై తన నివేదికలో నమోదు చేసింది. ఈ విధానంలో స్థానిక సమూహాలు సామాజిక మార్పు కోసం పరిష్కారాల రూపకల్పన చేయడంలో చురుకుగా పాల్గొంటాయి. సోనా అశోక్‌బాయి సమతాని అనే 81 ఏండ్ల వీధి వ్యాపారి, మూడవ తరం SEWA సభ్యురాలు, కమ్లా హల్దార్ అనే 62 ఏండ్ల గృహ కార్మికురాలు, యూనియన్‌లో బోర్డు సభ్యురాలు. ఈ ముగ్గురూ SEWAతో కలిసి పని చేయడం వల్ల వారి జీవితాలు, కమ్యూనిటీలలో వారు చూసిన మార్పుల గురించి చెప్పారు.



వ్యవస్థలు మారుతున్నాయి

ఢిల్లీ అంతటా దాదాపు 30,000 మంది మహిళా వీధి వ్యాపారులు ఉన్నారు. SEWA ఢిల్లీలోని 8,300 మంది మహిళలకు ఉపాధి కల్పించింది. వారు తమ వస్తువులను ఐదు వర్క్‌సైట్‌లలో విక్రయించడానికి వీలు కల్పించారు. యూనియన్ ప్రయత్నాలు మొత్తం కమ్యూనిటీకి ఒక మైలురాయి విజయాన్ని అందించాయి. అందులో ఒకటి వీధి వ్యాపారుల చట్టం 2014. "2013, 2014లో మేము జంతర్ మంతర్‌తో పాటు అనేక మంది రాజకీయ నాయకుల ఇళ్ల వద్ద ర్యాలీ చేసాము. ఎట్టకేలకు వీధి వ్యాపారుల బిల్లు ఆమోదం పొందింది. ఇప్పుడు మేము లైసెన్స్‌లను పొందుతున్నాము" అని సమతాని అన్నారు. SEWA సభ్యులు వెండింగ్ సర్టిఫికేట్‌ను పొందుతారు. ఇది వారిని వేధింపులు, తొలగింపు నుండి రక్షిస్తుంది. స్వేచ్ఛగా పని చేసుకుంటూ ఎక్కువ సంపాదించుకుంటారు. సాధారణంగా నెలవారీ లాభాలలో 30 శాతం పెరుగుదలను చూస్తారు. "మొదట పోలీసులు మా మాట వినేవారు కాదు. కానీ ఇప్పుడు మేము ఇప్పుడు మేము SEWA నుండి వచ్చాము అని చెబితే వారు మాకు సమావేశానికి సమయం ఇస్తారు" అని గర్వంగా పంచుకున్నారు.

స్థిరమైన జీవనోపాధి కోసం

SEWA ఢిల్లీలోని 50,000 మంది గృహ కార్మికులతో పని చేస్తుంది. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, ఫ్యాషన్ డిజైన్‌పై శిక్షణను అందజేస్తుంది. వారికి వృత్తి నైపుణ్యాలను నేర్పిస్తుంది. ఢిల్లీలోని అనేక గార్మెంట్, టెక్స్‌టైల్ యూనిట్లకు వారిని లింక్ చేస్తుంది. "మేము ఇకపై ఎవరిపై ఆధారపడటం లేదు. మా గాజులు, బిందీలకు తగినంత డబ్బు సంపాదించగలుగుతున్నాము" అని గుప్తా అంటున్నారు. ఈ గుంపు నుండి సుమారు 350 మంది మహిళలు SEWA స్వంత నిర్మాణ కంపెనీ అయిన రుయాబ్‌లో పనిచేస్తున్నారు. ఇది బ్రాండ్‌లు, వినియోగదారులతో నేరుగా పని చేస్తుంది. మధ్యవర్తులను తొలగిస్తుంది. సురక్షితమైన జీవనోపాధిని నిర్ధారించడంలో సహాయపడుతుంది. మహిళా సేవా అర్బన్ కోఆపరేటివ్ థ్రఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ అయితే ఆర్థిక చేరికలు, ఆస్తుల సృష్టి కోసం SEWA ఒక గ్రౌండ్ అప్ పరిష్కారాన్ని ప్రోత్సహించింది. ఇది ఇప్పుడు 8,000 మంది మహిళల పొదుపులను నిర్వహిస్తోంది. కుట్టు మిషన్ల వంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి నెలకు 1.5 శాతం చొప్పున రుణాలను అందిస్తుంది.

సాధికారత ఏజెన్సీ

SEWA సభ్యులు తమ గుర్తింపును స్థాపించుకోగలిగారు. తమ స్వాతంత్ర్యాన్ని నొక్కిచెప్పగలరు, సవాళ్లను పరిష్కరించడానికి సామూహిక శక్తిని ఉపయోగించుకోగలిగారు. "మొదట నేను కేవలం నా బిడ్డకు తల్లిని, భర్తకు భార్యను. ఇప్పుడు నేను కార్మికురాలిని. నాకంటూ సొంత గుర్తింపు ఉంది" అంటున్నారు గుప్త. యూనియన్ ఇలాంటి వారికి వెన్నెముకగా పనిచేస్తుంది. యజమానుల చేతుల్లో, ఇంట్లో కూడా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భాల్లో వారికి సామూహిక శక్తిని అందిస్తుంది. "మాలో ఒక పెద్ద మార్పు ఉంది" అని ఆమె జోడించారు. "ఒకప్పుడు చాలా విడాకులు ఉండేవి. ఇప్పుడు అలాంటివి మహిళా మండల్ అనే SEWA స్థానిక మహిళా సామాజిక సేవా సమూహంకి నివేదించబడతాయని వారు భయపడుతున్నారు. ఇప్పుడు మాకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు మేము మా పరిష్కారాలను కనుగొంటాము. SEWA వారి కమ్యూనిటీలలోని మహిళల సామూహిక లక్ష్యాలు, అవసరాలను సూచించడానికి నాయకత్వాన్ని, శిక్షణ సభ్యులను కూడా ప్రోత్సహిస్తుంది. ఈ ఏజ్వాన్లు ఉద్యమాలను నిర్మించడానికి, నడిపించడానికి శిక్షణ పొందుతారు. SEWA నాయకత్వంలో అరవై శాతం మంది స్థానిక నాయకుల సమూహాల నుండి ఎన్నుకోబడ్డారు.



"ఇంతకుముందు నేను ఇంటి నుండి బయటకు కూడా అడుగు పెట్టలేదు. నెమ్మదిగా ఇక్కడ 300 నుండి 400 మంది వ్యక్తులు నా గురించి తెలుసుకున్నారు. నేను ఏమైనా చేయగలనని మా కుటుంబం చెబుతోంది. SEWA వారి బహుముఖ కమ్యూనిటీ ఆధారిత విధానం స్త్రీలకు సమానత్వం వస్తుందనే విశ్వాసాన్ని అందించింది. ఈ విశ్వాసమే వారికి కొత్త లక్ష్యాల గురించి కలలు కనడానికి సహాయపడుతుంది. వారికి ధైర్యాన్ని ఇస్తుంది" అని గుప్తా అన్నారు.

శక్తిని అభివృద్ధి చేయడం

SEWA సభ్యులు ఎక్కువగా వారి కుటుంబాలతో చర్చలు జరపగలుగుతారు. సామాజిక స్థలాలను క్లెయిమ్ చేయగలరు. "వారు మనలను ఒంటరిగా అణచివేయగలరు. కానీ ఇప్పుడు మనలో 10 మంది వారిని ఎదుర్కోగలరు" అని హల్దార్ పంచుకున్నారు. ఇప్పుడు సమాజంలో తమకు లభించిన గుర్తింపు పట్ల వారు సంతోషిస్తున్నారు.

- సలీమ

అణగారిన వర్గాలకు అన్యాయం

(మొదటిపేజీ తరువాయి)

వేతనాలు కనిష్టస్థాయికి చేరుకోవటంతో అసమానతలు తీవ్ర రూపం దాల్చుతున్నాయని, సమ్మిళిత అభివృద్ధి నమూనాలు ఎంచుకోవాలని 'నిటి ఆయోగ్' 2021లోనే ఒక నివేదిక ఇచ్చింది."ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, సఫాయి కార్మికులు, గిరిజనుల్లో పేదలు ఎక్కువగా ఉన్నారు. వీరికి భారత ఆర్థిక , సామాజిక రంగాలలో చోటు దక్కటం లేదు. ప్రభుత్వ, ప్రయివేటు సేవలు అందుబాటులో ఉండటం లేదు. నిరుద్యోగం తీవ్రస్థాయిలో ఉంది" అన్నది నిటి ఆయోగ్ నివేదికలోని సారాంశం. ఆర్థిక సంపద విషయంలో జాతీయ సగటు కన్నా దిగువన ఎస్సీ, ఎస్టీ, ముస్లిం సామాజిక వర్గాలున్నాయి. స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను 2030 కల్లా సాధిస్తామని భారత్ ఐక్యరాజ్యసమితిలో ప్రకటించింది. ఈ లక్ష్య సాధనలో భారత్ ఎంత వరకు సాధించిందన్న దానిపైనా నిటి ఆయోగ్ ఒక స్కోర్ విడుదల చేసింది. తన వార్షిక నివేదికలో స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో దేశానికి 100కు 66 మార్కులు ఇచ్చింది.

అసమానతలు పట్టవా?

దేశంలో అసమానతలు పోవాలన్నా, పేదరికం పోవాలన్నా..సమ్మిళిత అభివృద్ధి, సంక్షేమ విధానాలు తప్ప మరో మార్గం లేదు. తాజా బడ్జెట్ మాత్రం కీలకమైన ఈ అంశాన్ని విస్మరించిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. సామాజిక న్యాయం, సాధికారత, గిరిజన, మైనార్టీ సంబంధాలు, మహిళా శిశు అభివృద్ధికి కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు నామమాత్రంగా ఉన్నాయి. ఉదాహరణకు సామాజిక న్యాయం, సాధికారతకు 2021-22లో బడ్జెట్ అంచనాలు రూ.10517 కోట్లు. వాస్తవ వ్యయం రూ.7435 కోట్లే. 2022-23లోనూ 11,922 కోట్లు ప్రకటించి, అందుకు అనుగుణంగా వ్యయం చేయలేదు. తాజా బడ్జెట్‌లో (2023-24) రూ.12847 కోట్లు కేటాయించింది. ఇలా వికలాంగులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, శిశుఅభివృద్ధికి 2021-22లో కేటాయింపు 24,435 కోట్లు. వాస్తవ వ్యయం రూ.21,654 కోట్లు. 2022-23లో రూ.25వేల కోట్లు కేటాయించిన మోడీ సర్కార్, 2023-24లో రూ.25544 కోట్లు ప్రకటించింది. నిధుల కేటాయింపులో పెరుగుదల కేవలం 1.1శాతం. మైనార్టీ సంబంధాల శాఖ నిధుల్లో 38.3శాతం కోత విధించారు. 2022-23లో రూ.5020 కోట్లు ప్రకటించి, రూ.2612 కోట్లు వ్యయం చేసింది. ఈ బడ్జెట్‌లో రూ.3097కోట్లకు పరిమితం చేసింది.

ఎస్సీ, ఎస్టీలకు ఉత్తచేయి

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ప్రకారం అన్ని శాఖల్లో వారికి నిధుల కేటాయింపు ఉండాలి. పాలకులు దీనిని కాగితాలకే పరిమితం చేస్తూ వస్తున్నారు. ఎస్టీ సంక్షేమానికి 2021-22లో కేటాయింపులు రూ.79వేల కోట్లు. కాగా మొత్తం కేంద్ర పథకాల వ్యయంలో ఇది కేవలం 5.6శాతమే. ఎస్సీ సంక్షేమానికి 8.8శాతం వాటా మాత్రమే దక్కింది. ఈ బడ్జెట్‌లో ఎస్టీ సంక్షేమానికి రూ.1.19 లక్షల కోట్లు కేటాయించింది. మొత్తం కేంద్ర పథకాల వ్యయంలో దీని వాటా 6.1శాతం. ఎస్సీ సంక్షేమానికి రూ.1.59 లక్షల కోట్లు ప్రకటించారు. ఇది మొత్తం కేంద్ర పథకాల వ్యయంలో 8.1శాతం. ప్రస్తుత బడ్జెట్‌లో ఎస్టీ సంక్షేమం నిధుల్ని 33శాతం పెంచినట్టు కేంద్రం గణాంకాల్ని చూపింది. రోడ్లు, జాతీయ రహదారుల శాఖ కేటాయింపులే ఇందులో ఎక్కువగా ఉన్నాయి. ఇక జెండర్ బడ్జెట్ ప్రకటన అంటూ మహిళలు, బాలిక సంక్షేమం కోసం ఏదో చేస్తున్నామని కేంద్రం గణాంకాల్ని విడుదల చేస్తోంది. దీని ప్రకారం, 2021-22లో కేటాయింపులు రూ.1.53లక్షల కోట్లు. ఆనాటి మొత్తం బడ్జెట్‌లో వాటా 4.4శాతమే. ప్రస్తుత బడ్జెట్‌లో 2.23లక్షల కోట్లు కేటాయింపులు చేసింది. రూ.45లక్షల కోట్ల బడ్జెట్‌లో వాటా 4.96శాతం.

బెయిల్‌పై విడుదలైన సిద్ధిఖీ

(మొదటిపేజీ తరువాయి)

గడిచిందనీ, అయినా ఎప్పుడూ భయపడలేదని అన్నారు. రెండేండ్ల క్రితం అక్టోబర్‌లో ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 20 ఏండ్ల దళిత యువతిపై పెత్తందారీ యువకులు సామూహిక లైంగికదాడికి గురైన విషయం తెలిసిందే. మృత్యువుతో పోరాడుతూ నెలరోజుల అనంతరం ఆమె మరణించింది. కేసును కప్పిపుచ్చేందుకు యోగి ప్రభుత్వం ఆ యువతి మృతదేహానికి అర్ధరాత్రి హుటాహుటిన అంత్యక్రియలు నిర్వహించింది. ఈ ఘటనపై రిపోర్టింగ్‌కు వెళ్లిన కప్పన్‌ను యూపీ పోలీసులు అక్రమంగా నిర్బంధించారు. కప్పన్‌పై రాజద్రోహం, ఉపా చట్టాలతో పాటు నిషేధిత పీపుల్స్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)కి అక్రమంగా నిధులు సమీకరించారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసును నమోదు చేసింది. ఆమె మరణంపై హింసను ప్రేరేపించడానికే వెళ్తున్నారని పోలీసులు ఆరోపించారు. గతేడాది సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసినప్పటికీ ఇడి మనీలాండరింగ్ కేసు విచారణలో ఉండటంతో మూడు నెలలు జైలులోనే ఉన్నారు.

జేపీసీ వేయాలి

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తు చేపట్టాల్సిందేనని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఉభయ సభలు వాయిదా పడిన అనంతరం విజయ్ చౌక్‌లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో కలిసి ప్రతిపక్ష నేతలు మీడియా సమావేశం నిర్వహించారు. "ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేయాలి. లేదంటే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) పర్యవేక్షణలో కమిటీతో దర్యాప్తు జరిపించాలి. ఎల్ఐసీ, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో కోట్లాది మంది ప్రజల పెట్టుబడులున్నాయి. వారి సొమ్ము ఇప్పుడు ప్రమాదంలో పడింది" అని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. "మార్కెట్ విలువను కోల్పోతున్న కంపెనీలలో ఎల్ఐసీ, ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల పెట్టుబడి సమస్యను చర్చించడానికి మేము రూల్ 267 ప్రకారం నోటీసు ఇచ్చాం. ముఖ్యమైన సమస్యలను లేవనెత్తినప్పుడు, వాటిపై చర్చకు సమయం ఇవ్వటం లేదు. ఎల్ఐసీ, ఎస్‌బీఐ, ఇతర జాతీయ బ్యాంకుల్లో పేదల సొమ్ము ఉంది. ఆ సొమ్మును ఎంపిక చేసిన కంపెనీలకు ఇస్తున్నారు" అని విమర్శించారు. ప్రభుత్వరంగ బ్యాంకుల్లో, ఎల్ఐసీలో దాచుకున్న కోట్లాదిమంది కష్టజీవుల సొమ్ము ఇప్పుడు ప్రమాదంలో పడిందని పేర్కొన్నారు.

వ్యూహంపై అధికార, ప్రతిపక్షాలు భేటీలు

పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు అధికార, ప్రతిపక్షాలు భేటీ అయ్యాయి. ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆధ్వర్యంలో ఆయన కార్యాలయంలో ప్రతిపక్షాలు సమావేశమయ్యాయి. పార్లమెంటులో వ్యవహరించాల్సిన వైఖరిపై చర్చించాయి. ఈ సమావేశంలో రాంగోపాల్ యాదవ్ (ఎస్పీ), కనిమొళి (డీఎంకే), ఎలమరం కరీం (సీపీఐ(ఎం)), సుదీప్ బందోపాధ్యాయ, డెరిక్ ఓబ్రెయిన్ (టీఎంసీ), వందన చౌహాన్ (ఎన్సీపీ), బినయ్ విశ్వం (సీపీఐ), సంజయ్ రౌత్ (శివసేన), కెసి వేణుగోపాల్, జైరాం రమేష్ (కాంగ్రెస్) తదితరులు పాల్గొన్నారు. మరోవైపు పార్లమెంట్‌లో ప్రభుత్వం వ్యవహరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు ప్రధాని మోడీ కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ప్రభుత్వ వ్యూహంపై చర్చించేందుకు కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, అనురాగ్ సింగ్, ఠాకూర్, నిర్మలా సీతారామన్, ప్రహ్లాద్ జోషి, పియూష్ గోయల్, నితిన్ గడ్కరీ, కిరణ్ రిజిజులతో ప్రధాని నరేంద్ర మోడీ సమావేశమయ్యారు.

టాలీవుడ్‌లో లైంగిక వేధింపులు అరికట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

యంత్రాంగం లేదని కమిటీ భావించిందన్నారు. ఆడిషన్స్‌లో లైంగిక వేధింపులకు గురయ్యే పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయని, డాన్స్ స్కూల్స్‌పై నియంత్రణ లేదని, అర్ధరాత్రులు షూటింగ్‌లు జరిగినా మహిళా ఆర్టిస్టులకు ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పించడం లేదని కమిటీ గమనించిందని వివరించారు.

లైంగిక వేధింపులపై అంతర్గత కమిటీ వేయాలని సినీ పరిశ్రమ పెద్దలు 2018లోనే నిర్ణయించుకున్నా నేటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైలెవెల్ కమిటీ వేసిన తర్వాత కూడా టాలీవుడ్‌లో పరిస్థితులు మారలేదని, ఇటీవల అనేక సంఘటనలు జరిగినప్పటికీ అవి బయటకు రావడం లేదని తెలిపారు.

టాలీవుడ్‌లో ఫిల్మ్ చాంబర్, అన్ని ఫెడరేషన్స్, యూనియన్లు ప్రొడక్షన్ కంపెనీలలో అంతర్గత కమిటీలు వేయాలని, రాష్ట్ర ప్రభుత్వం తరపున మానిటరింగ్ కమిటీ వేయాలని హై లెవెల్ కమిటీ ప్రధానమైన సిఫారసు చేసిందన్నారు. ఈ సిఫారసులపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) తరపున డిమాండ్ చేశారు. సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్‌రావు, ఎం.మహేందర్, అంబర్‌పేట జోన్ కమిటీ సభ్యులు వై.వరలక్ష్మి ఉన్నారు.

నేటి నుంచి అసెంబ్లీ

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని భావిస్తున్నది. ప్రతిపక్ష పార్టీల వ్యూహాన్ని చిత్తు చేసేందుకు బీఆర్ఎస్ పక్కా ప్రణాళికలు తయారుచేసినట్టు తెలిసింది. మరోవైపు ప్రతిపక్ష ఎంఐఎం మాత్రం బీఆర్ఎస్ ఏం చెప్పినా తలూపేందుకు సిద్ధంగా ఉన్నది. పాతబస్తీ సమస్యలను ప్రస్తావిస్తూ... ఇతర సమస్యల విషయంలో కర్ర విరగదు... పాము చావదు' అన్నట్టు వ్యవహరించాలని నిర్ణయించినట్టు తెలిసింది. సాధారణ ఎన్నికల్లో బీఆర్ఎస్, ఎంఐఎం ఒప్పందంతో ముందుకు పోనున్నాయి. శత్రువు భేదం కాకుండా మిత్ర భేదంతోనే ఉండేందుకు ఆ పార్టీ ఇష్టపడుతున్నది. ఆ రకంగా అసెంబ్లీ వేదికగా పాత బస్తీకి కొన్ని ప్రత్యేక నిధులు రాబట్టాలని చూస్తున్నది. సభలో ప్రతిపక్ష ఎంఐఎం పార్టీకి భిన్నంగా కాంగ్రెస్ వ్యవహరించాలని భావిస్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ వైఫల్యాలపై చార్జిషీట్లు విడుదల చేస్తున్న కాంగ్రెస్... అసెంబ్లీలోనూ అదే దూకుడు ప్రదర్శించాలని నిర్ణయించింది. ధరణి వెబ్ పోర్టల్ తెచ్చిన చిక్కులు రైతుల మెడకు ఉరితాళ్లుగా మారుతున్నాయని కాంగ్రెస్ ఆరోపిస్తున్నది. ధరణిలో రైతుల దరఖాస్తులు అప్‌డేట్ కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అంశాన్ని సర్కారు దృష్టికి తీసుకెళ్లనున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో బ్యాంకుల్లో రైతుల అప్పులు పెరిగిపోతున్నాయనే విషయాన్ని ప్రస్తావించనుంది. నిరుద్యోగ భృతి, పంటనష్టం, వైపరీత్యాలు, డబుల్ బెడ్ రూమ్, పోడుభూములు తదితర సమస్యలను ప్రస్తావించాలని నిర్ణయించింది. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, పెండింగ్ ప్రాజెక్టులపై సర్కారు నిర్లక్ష్యాన్ని ఎండగడుతూనే... ప్రభుత్వ డొల్లతనాన్ని ఎండగట్టేందుకు ఎత్తులు వేస్తున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ కేటాయింపులు, ఖర్చులను లెక్కలతో సహా చెప్పి ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపేందుకు అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలని భావిస్తున్నది. అయితే బీజేపీ మాత్రం ప్రభుత్వ వైఫల్యాల కంటే, రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధుల ప్రస్తావన చేయడం ద్వారా ప్రజల్లోకి బీజేపీ విధానాలను తీసుకెళ్లేందుకు ప్లాన్ చేసింది. రాష్ట్రానికి కేంద్రం మొండి చేయి చూపిస్తున్న బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టేందుకు బీజేపీ సిద్ధమవుతున్నది. మొత్తంగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆయా పార్టీలు ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ...ఎన్నికల సభగా మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం.

5న మంత్రివర్గ సమావేశం

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈ నెల 5న సీఎం కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాన్ని నిర్వహించనున్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై క్యాబినెట్‌లో చర్చించి ఆమోదం తెలపనుంది.

ఉపాధి నిధుల కోతపై ఆవేదన

(మొదటిపేజీ తరువాయి)

బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.

ఖమ్మం పట్టణంలోని పాత బస్టాండ్ ఎదుట బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఖమ్మంలోని నిర్మల స్కూల్ వద్ద తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా పొన్నం వెంకటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ మాట్లాడారు. డీవైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సరిత క్లినిక్ సెంటర్‌లో బడ్జెట్ ప్రతులు దహనం చేశారు.

ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు చోట్ల వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా రంగానికి నిధులు పెంచలేదనిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలో బడ్జెట్ పత్రాల్ని దహనం చేశారు. చేసి నిరసన వ్యక్తం చేశారు. చేర్యాల మున్సిపల్ కేంద్రంలో వ్యకాస ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్యం, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి, వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సింహులు, రాష్ట్ర నాయకులు శశిధర్, కొంగరి వెంకట్‌మావో పాల్గొన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి గత బడ్జెట్‌తో పోలిస్తే ఈ బడ్జెట్‌లో తక్కువ కేటాయించారని, ఉపాధిని నిర్వీర్యం చేసే కుట్రను వ్యతిరేకిస్తూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెర రామ్మూర్తి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి బడ్జెట్ ప్రతులను దహనం చేశారు.

అదానీ వ్యవహారంపై చర్చించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

తిరస్కరించారు. దీంతో ప్రతిపక్ష ఎంపీలు తమ స్థానాల్లోనే లేచి నిరసనకు దిగారు. ప్రతిపక్షాల ఆందోళనతో సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. దీంతో సభను మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా వేస్తున్నట్టు చైర్మెన్ ప్రకటించారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమవ్వగా.. పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. ఆందోళనల నేపథ్యంలో సభను శుక్రవారం ఉదయం 11 గంటలకు వాయిదా వేశారు.

జులై 1న గ్రూప్-4

(మొదటిపేజీ తరువాయి)

పేపర్-1, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పేపర్-2 నిర్వహించనున్నట్టు తెలిపారు. గ్రూప్-4 పరీక్షకు ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 9,15,872 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రాథమికంగా నిర్ణయించామని పేర్కొన్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ భాషల్లో ఓఎంఆర్ విధానంలోనే ఈ పరీక్ష ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో 8,180 గ్రూప్-4 పోస్టుల భర్తీ కోసం డిసెంబర్ 30న నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ జారీ చేసిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసే గడువు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలతో ముగియనుంది. ఇతర వివరాలకు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

అభ్యర్థుల్లో ఆందోళన

జులై ఒకటో తేదీన శనివారం కావడంతో గ్రూప్-4 రాతపరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల్లో ఆందోళన నెలకొన్నది. ప్రభుత్వ సెలవు దినం కాకపోవడంతో పరీక్ష రాసేదెలా?అంటూ టీఎస్‌పీఎస్సీని పలువురు అభ్యర్థులు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో ఈ పరీక్షను నిర్వహించే అవకాశమున్నది. ఉదయం, మధ్యాహ్నం రెండు విడతల్లో ఈ పరీక్ష ఉంటుంది. అయితే విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటిస్తుందా? లేదా?అన్న దానిపై స్పష్టత లేదు. గ్రూప్-4 పరీక్ష తేదీని మార్చాలంటూ అభ్యర్థులు కోరుతున్నారు. అయితే జులై రెండో తేదీన ఆదివారం యూపీఎస్సీ పరీక్ష ఉంటుందని టీఎస్‌పీఎస్సీ ప్రకటించడం గమనార్హం.

పరిశ్రమల్లో కార్మికుల మరణ రేటుపై ఎన్‌హెచ్ఆర్సీ ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

సంబంధిత అధికారులు, విభాగాలకు నోటీసులు పంపింది. ఆరు వారాల్లోగా స్పందన తెలియజేయాలంటూ ఆదేశించింది.కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖకు చెందిన డైరెక్టరేట్ జనరల్ ఫ్యాక్టరీ అడ్వైస్ సర్వీస్ అండ్ లేబర్ ఇన్‌స్టిట్యూట్స్ (డీజీఎఫ్ఏఎస్ఎల్ఐ) సమాచారం మేరకు పత్రికలో వచ్చిన ఆర్టికల్‌ను ఎన్‌హెచ్ఆర్సీ సుమోటోగా స్వీకరించింది. ఈ ఆర్టికల్ ప్రకారం 2017 నుంచి 2022 మధ్య దేశంలోని నమోదిత పరిశ్రమల్లో రోజుకు ముగ్గురు చనిపోగా, 11 మంది గాయాలపాలయ్యారు. ఫ్యాక్టరీలతో పాటు ఇతర వ్యాపార సముదాయాల్లో కార్మికుల మానవ హక్కులపై ఈ ఆర్టికల్ తీవ్ర ఆందోళనలను లేవనెత్తుతున్నదని కమిషన్ అభిప్రాయపడింది. ఈ విషయంలో కమిషన్ దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్మిక విభాగాలకు నోటీసులు పంపింది. తమ పరిధిల్లోని ఫ్యాక్టరీలలో కార్మికులు, ఉద్యోగుల యాక్సిడెంట్లు, మరణాలు, గాయాలపాలైనవారికి, మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లింపు, ఫ్యాక్టరీ చట్టం 1948 కింద ఫ్యాక్టరీ యజమానులపై విచారణ, భద్రతా ఉద్యోగులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించాలని ఆదేశించింది. కేంద్ర కార్మిక మరియు ఉపాధి మంత్రిత్వ శాఖ సెక్రటరీకి కూడా ఎన్‌హెచ్ఆర్సీ ఈ నోటీసును పంపింది. దేశవ్యాప్తంగా ఫ్యాక్టరీ కార్మికుల విషయంలో మానవ హక్కుల మెరుగుదలకు తీసుకున్న, తీసుకోబోయే చర్యలు, భద్రత, ఆరోగ్య, పని పరిస్థితుల కోడ్ అమలుకు సంబంధించి తీసుకున్న చర్యల నివేదికను సమర్పించాలని ఆదేశించింది. దేశవ్యాప్తంగా 2018 నుంచి 2020 మధ్య 3331 మరణాలు నమోదయ్యాయి. ఫ్యాక్టరీ చట్టం 1948 కింద కేవలం 14 మంది శిక్షింపబడటం గమనార్హం.

ప్రపంచ విజేతలకు జేజేలు

• ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికిన మంత్రి, శాట్స్ చైర్మెన్





నవతెలంగాణ-హైదరాబాద్

ఐసీసీ మహిళల అండర్-19 టీ20 ప్రపంచకప్ విజేతలకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం లభించింది. మహిళల క్రికెట్ సర్క్యూట్‌లో భారత జట్టు ఓ ఐసీసీ ట్రోఫీని తొలిసారి సొంతం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఈ చారిత్రక విజయంలో తెలంగాణ నుంచి ముగ్గురు భాగస్వామ్యం పంచుకున్నారు. అహ్మదాబాద్‌లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, బీసీసీఐ ఆఫీస్ బేరర్ల నుంచి ఘన సత్కారం అందుకున్న అమ్మాయిలు గురువారం ఉదయం హైదరాబాద్‌కు చేరుకున్నారు. జి. త్రిష రెడ్డి, యశశ్రీ సహా ఫిట్‌నెస్ ట్రైనర్ శాలీనిలకు గురువారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) చైర్మెన్ ఈ. ఆంజనేయ గౌడ్ సహా రాష్ట్ర క్రీడాధికారులు, క్రీడాకారులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ వీవీపి లాంజ్‌లో త్రిష రెడ్డి, యశశ్రీ, శాలినీ సహా కోచ్‌లు, కుటుంబ సభ్యులను అభినందించిన మంత్రి, శాట్స్ చైర్మెన్ శాలువాల సన్మానించారు.

'చారిత్రక ప్రపంచకప్ విజయంలో భాగం కావటం గర్వంగా ఉంది. టైటిల్ పోరులో విన్నింగ్ షాట్ కొట్టాలని అనుకున్నాను. కానీ కుదరలేదు. ప్రపంచ విజేతలమనే భావన ఎంతో గొప్పగా అనిపిస్తుందని' గొంగడి త్రిష ఆనందం వెలిబుచ్చింది. త్రిష, యశశ్రీలకు భవిష్యత్‌లో తెలంగాణ ప్రభుత్వం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్, శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ హామీ ఇచ్చారు.



ధోని పాత్రకు సిద్ధమే

• టీ20 కెప్టెన్ హార్దిక్ పాండ్య

అహ్మదాబాద్ : స్వదేశంలో వరుసగా 25 ద్వైపాక్షిక సిరీస్‌లు (టెస్టు, వన్డే, టీ20) సాధించిన ఏకైక జట్టుగా టీమ్ ఇండియా చరిత్ర సృష్టించింది. అహ్మదాబాద్‌లో న్యూజిలాండ్ 168 పరుగుల రికార్డు విజయంతో సొంతగడ్డపై పొట్టి ఫార్మాట్‌లో 50వ విజయం సైతం భారత్ ఖాతాలో వేసుకుంది. రికార్డులు బ్రేక్ చేసిన విజయానంతరం భారత టీ20 కెప్టెన్ హార్దిక్ పాండ్య మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా హార్దిక్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ' నేను అనుకుంటే మ్యాచ్‌లో ఏ సమయంలోనైనా సిక్సర్ కొట్టగలను' ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఓ ఆరేండ్ల కిందట హార్దిక్ పాండ్య మాట ఇది. నాయకుడిగా పగ్గాలు అందుకున్న తర్వాత హార్దిక్ పాండ్య కాస్త దూకుడు తగ్గాడు. జట్టు కోసం ఓ అడుగు వెనక్కి వేసేందుకు సిద్ధమేనని ప్రకటించాడు. స్ట్రయిక్‌రొటేట్ చేస్తూ ఎం.ఎస్ ధోని తరహాలో మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లే పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపాడు.

అది ఇష్టమైనా..!

'నిజాయితీగా చెబుతున్నాను. సిక్సర్లు కొట్టడం నాకు చాలా ఇష్టం. కానీ నేను ఎదగాల్సి ఉంది, అదే జీవితం. భాగస్వామ్యాలు నిర్మించటంలో భాగస్వామ్యం కావాలి. జట్టు సభ్యులకు, ఆవల ఎండ్‌లో ఉన్న ఆటగాడికి కాసింత ప్రశాంతత, దీమా అందించాలని అనుకుంటున్నాను. టీ20 ఫార్మాట్‌లో నాకు మంచి అనుభవం ఉంది. ఒత్తిడిని ఎలా ఎదుర్కొవాలి, ఒత్తిడిని ఎలా జయించాలనే అంశంలో ఇప్పుడు ఎంతో మెరుగ్గా ఉన్నాను. ఈ క్రమంలో నా స్ట్రయిక్‌రేట్‌ను తగ్గించుకోవాల్సి ఉంది. సరికొత్త అవకాశాలు, కొత్త బాధ్యతలు తీసుకోవాలి. జట్టుకు ఎం.ఎస్ ధోని పోషించిన పాత్రను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నాను. నిజానికి, ఆ లక్షణం నాకు సహజసిద్ధంగా వచ్చింది. మహి ఉండగా నేను కుర్ర క్రికెటర్‌ను. మైదానం నలుమూలలా బౌండరీలు బాదేవాడిని. కానీ మహి నిష్క్రమణతో ఆ బాధ్యత నాకు వచ్చింది. అందుకు నాకు ఇబ్బంది లేదు. మేం అనుకున్న ఫలితాలు సాధిస్తున్నామని' హార్దిక్ పాండ్య అన్నాడు.

సరైన సమయంలో..

2019లో వెన్ను గాయానికి శస్త్రచికిత్స చేయించుకున్న హార్దిక్ పాండ్య ఆ తర్వాత మళ్లీ టెస్టు క్రికెట్‌లో కనిపించలేదు. చివరగా 2018 సౌతాంప్టన్ టెస్టులో ఆడాడు. రంజీ ట్రోఫీలో సైతం 2018లోనే చివరగా మెరిశాడు. గాయం నుంచి కోలుకున్న అనంతరం వైట్‌బాల్ క్రికెట్‌కే పరిమితయ్యాడు. సరైన సమయంలో రెడ్ బాల్ క్రికెట్‌లో ఎంట్రీ ఇస్తానని పాండ్య అన్నాడు. ' సరైన సమయం అనిపించినప్పుడు టెస్టు క్రికెట్‌లోకి పునరాగమనం చేస్తాను. ప్రస్తుతం నా ఫోకస్ వైట్‌బాల్ ఫార్మాట్‌పైనే ఉంది. సరైన సమయం వచ్చి, శరీరం సహకరిస్తే టెస్టు క్రికెట్‌లో మళ్లీ ఓ ప్రయత్నం చేస్తానను' అని పాండ్య తెలిపాడు. 2023 వన్డే వరల్డ్‌కప్, 2024 టీ20 ప్రపంచకప్ దిశగా హార్దిక్ పాండ్య ప్రణాళికలు ఉన్నాయని చెప్పవచ్చు.



క్వార్టర్స్‌లో సాయిప్రణీత్

• థాయ్‌లాండ్ మాస్టర్స్ టోర్నీ

బ్యాంకాక్ : తెలుగు తేజం బి. సాయిప్రణీత్ థాయ్‌లాండ్ మాస్టర్స్ టోర్నీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లో దక్షిణ కొరియా షట్లర్‌పై మూడు గేముల మ్యాచ్‌లో మెరుపు విజయం సాధించింది. వరల్డ్ నం.49పై గంట 18 నిమిషాల్లో విజయం నమోదు చేసిన సాయిప్రణీత్ క్వార్టర్‌ఫైనల్లో కఠిన సవాల్ ఎదుర్కొనున్నాడు. ఆరో సీడ్ చైనా షట్లర్ లి షి ఫెంగ్‌తో సాయి ప్రణీత్ నేడు పోటీపడనున్నాడు. 24-22, 7-21, 22-20తో దక్షిణ కొరియా షట్లర్ జెయాన్ హియోంగ్ జిన్ (క్వాలిఫయర్)ను సాయిప్రణీత్ మట్టికరిపించాడు. టైబ్రేకర్‌కు దారితీసిన ప్రీ క్వార్టర్స్‌లో సాయిప్రణీత్ చెమటోడ్చాడు. తొలి గేమ్‌ను టైబ్రేకర్‌లో 24-22తో గెలుపొందగా.. నిర్ణయాత్మక గేమ్‌ను సైతం 22-20తో సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్‌ను దక్షిణ కొరియా ఆటగాడు 21-7తో అలవోకగా నెగ్గాడు. ఒత్తిడిలో మెప్పించిన సాయిప్రణీత్ చాన్నాండ్ల తర్వాత ఆకట్టుకునే ప్రదర్శన చేశాడు.

థాయ్‌లాండ్ మాస్టర్స్‌లో బారత షట్లర్లకు నిరాశే మిగిలింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ఇషాన్ భట్‌నగర్, తానిషా క్రాస్టో జోడీ 19-21, 16-21తో ఇండోనేషియా ద్వయం చేతిలో పరాజయం పాలయ్యారు. మెన్స్ డబుల్స్‌లో ఇషాన్, సాయి ప్రతీక్ జోడీ 14-21, 21-18, 24-26తో థాయ్‌లాండ్ జంటతో పోరాడి ఓడారు. మూడు గేముల హోరాహోరీ మ్యాచ్‌లో భారత యువ జంటకు నిరాశే ఎదురైంది. మెన్స్ సింగిల్స్‌లో కిరణ్ జార్జ్ 22-20, 15-21, 20-22తో హాంగ్‌కాంగ్ షట్లర్ చేతిలో పరాజయం చెందాడు.

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ. భారత్, ఆస్ట్రేలియా అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకునే టెస్టు సమరం. గత రెండేండ్లలో వరుసగా ఆసీస్ గడ్డపై కంగారూ జట్టును ఓడించిన టీమ్ ఇండియా బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని సొంతం చేసుకుంది. ఈ ఏడాది టెస్టుల్లో గొప్ప ప్రదర్శన చేసిన ఆస్ట్రేలియా అదే జోరులో భారత్‌పై విజయంతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని స్వదేశం తీసుకెళ్లాలని భావిస్తోంది. అందుకోసం, ఆస్ట్రేలియా జట్టు కఠోర తపస్సు చేస్తుంది.

కంగారూ పడకుండా!



ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్, కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్

నవతెలంగాణ క్రీడావిభాగం

• స్పిన్ పిచ్‌లపై ఆసీస్ సాధన
• మ్యాచ్ పరిస్థితుల్లో కఠోర శ్రమ

స్పిన్ పిచ్‌లపై సాధన

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కొంత కాలంగా భారత్ ఆధిపత్యం నడుస్తుంది. స్వదేశంలో సహజంగానే ఓటమెరుగని టీమ్ ఇండియా.. గత రెండేండ్లలో అద్వితీయ రికార్డు నెలకొల్పింది. ఆస్ట్రేలియాలో వరుస పర్యటనల్లో టెస్టు సిరీస్ విజయం సాధించింది. స్వదేశంలో భారత్ చేతిలో బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్‌ను చేజార్చుకోవటం కంగారూ జట్టును కలవరానికి గురి చేసింది. ఆసీస్ అడ్డా గబ్బా (బ్రిస్బేన్) స్టేడియంలో సైతం భారత్ చారిత్రక విజయం సాధించి ఆస్ట్రేలియా అహం దెబ్బతినేలా చేసింది. భారత్‌కు ప్రతీకార బహుమతి అందించేందుకు ఆస్ట్రేలియా పకడ్బందిగా సిద్ధమవుతోంది. ఆస్ట్రేలియా టెస్టు క్రికెటర్లు వారం రోజుల పాటు సిడ్నీలో ప్రత్యేక శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. నాగ్‌పూర్, ఢిల్లీ, అహ్మదాబాద్, ధర్మశాలలో ఎదురయ్యే పిచ్‌లను సిడ్నీలో సిద్ధం చేశారు. ఆ పిచ్‌లపై ఆసీస్ క్రికెటర్లు సాధన చేశారు. టెస్టు మ్యాచ్‌లో నాలుగు, ఐదో రోజు భారత్‌లో పిచ్ ఎలా ఉంటుందో సరిగ్గా అటువంటి పిచ్‌పై కంగారూ క్రికెటర్లు ప్రాక్టీస్ చేశారు. మ్యాచ్ పరిస్థితులకు అనుగుణంగా ఏర్పాటు చేసిన పిచ్‌లపై సాధనతో ఆస్ట్రేలియా జట్టు భారత్‌కు చేరుకుంది.

వార్మప్ వద్దు

విదేశీ పర్యటనల్లో, ప్రత్యేకించి టెస్టు సిరీస్ ముంగిట స్థానిక పరిస్థితులకు అలవాటు పడేందుకు వార్మప్, టూర్ మ్యాచులు ఆడటం సంప్రదాయంగా వస్తుంది. అయితే, ఆస్ట్రేలియా ఈ సారి వార్మప్ మ్యాచ్ అవసరం లేదని చెప్పేసింది. గత పర్యటనలో వార్మప్ మ్యాచ్‌లో పచ్చిక పిచ్‌ను అందించారు. మ్యాచ్ పరిస్థితులకు ఆ పిచ్ పూర్తి భిన్నం. వార్మప్‌లో ఆ పిచ్‌పై



ఆసీస్ క్రికెటర్ల సాధన కోసం సిడ్నీలో ఏర్పాటు చేసిన స్పిన్ పిచ్

నాలుగు రోజుల ఆట వృథా. దీంతో ఆస్ట్రేలియా ఈసారి పర్యటనలో వార్మప్ మ్యాచ్‌కు దూరంగా ఉంది. అందుకు బదులుగా, బెంగళూర్‌లో నాలుగు రోజుల పాటు సెంటర్ పిచ్‌పై సాధన చేసేందుకు మొగ్గుచూపింది. బెంగళూర్‌కు చేరుకున్న ఆస్ట్రేలియా క్రికెటర్లు ఇక్కడ స్పిన్ ట్రాక్‌లపై సాధన చేయనున్నారు. ప్రధాన పిచ్‌పై మ్యాచ్ పరిస్థితులను తలపించేలా ఆసీస్ జట్టు సాధన చేయనుంది. ఫిబ్రవరి 9న తొలి టెస్టు కాగా.. ఓ రోజు ముందు నాగ్‌పూర్‌కు చేరుకోనుంది. ఆస్ట్రేలియా క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం బెంగళూర్ చిన్నస్వామి స్టేడియం అన్ని ఏర్పాట్లు చేశారు.

స్పిన్ దాడి వ్యూహం

భారత్‌లో భారత్‌పై నెగ్గాలంటే స్పిన్‌పై బాగా ఆడితే చాలదు, స్పిన్‌తో భారత్‌ను సైతం దెబ్బకొట్టాలి. దీంతో ఆస్ట్రేలియా ఆ దిశగా తుది జట్టు రూపకల్పనకు ముందుగానే ప్రణాళికలు తయారు చేసింది. సీనియర్ స్పిన్నర్ నాథన్ లయాన్ (ఆఫ్ స్పిన్), మిచెల్ స్వెప్సన్ (లెగ్ స్పిన్)లకు తోడు యువ స్పిన్నర్లను రంగంలోకి దింపింది. 22 ఏండ్ల టాడ్ మర్ఫీ (ఆఫ్ స్పిన్), అష్టన్ ఆగర్ (లెఫ్మార్మ్ స్పిన్)లకు సైతం జట్టులో చోటు కల్పించింది. ఇటీవల కాలంలో భారత స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లి, చతేశ్వర్ పుజారాలు స్పిన్ బౌలింగ్‌పై ఇబ్బందులు పడుతున్నారు. ఈ బలహీనతను వంద శాతం సద్వినియోగం చేసుకోవటంపై ఆసీస్ దృష్టి సారించింది. జీవం లేని పిచ్‌లపై స్పిన్నర్లతోనే వికెట్ల వేటకు రంగం సిద్ధం చేస్తుంది.

ఇదిలా ఉండగా, వీసా కారణంగా ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుతో పాటు భారత్‌కు రాలేకపోయిన ఉస్మాన్ ఖవాజా గురువారం బెంగళూర్‌కు బయల్దేరాడు. ఆస్ట్రేలియా క్రికెట్ (సీఏ) వార్షిక అవార్డుల వేడుక నేపథ్యంలో ఆసీస్ క్రికెటర్లు రెండు బృందాలుగా భారత్‌కు చేరుకున్నారు. వీసా ఆలస్యం కావటంతో ఉస్మాన్ ఖవాజా గురువారం అక్కడ్నుంచి బయల్దేరాడు. పాకిస్థాన్‌లో పుట్టిన ఉస్మాన్ ఖవాజా ప్రస్తుతం ఆస్ట్రేలియా పౌరుడు. గతంలో ఖవాజాకు భారత వీసా ఆలస్యమైన సంఘటనలు ఉన్నాయి.

నాన్న ఆఖరి కోరికని తీర్చగలిగాను




సూర్య వశిష్ఠ

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ నుంచి వస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం 'బుట్ట బొమ్మ'. ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ భాగస్వామ్యంతో సితార ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఈ ఫీల్ గుడ్ రూరల్ డ్రామాకి సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మాతలు. అనిఖా సురేంద్రన్, సూర్య వశిష్ఠ, అర్జున్ దాస్ ప్రధాన పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రంతో శౌరి చంద్రశేఖర్ రమేష్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈనెల 4న ప్రేక్షకుల ముందుకు ఈ చిత్రం రానున్న నేపథ్యంలో గురువారం హీరో సూర్య వశిష్ఠ సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలను మీడియాతో షేర్ చేసుకున్నారు.

- మా నాన్నగారు 30 ఏళ్లకు పైగా సినీ పరిశ్రమలో ఉన్నారు. ఆయనను అందరూ సత్యం గారు అని పిలుస్తారు. రాఘవేంద్రరావు, రాజమౌళి, త్రివిక్రమ్ గారి దగ్గర కోడైరెక్టర్‌గా పనిచేశారు. నన్ను నటుడిగా చూడాలనేది ఆయన కోరిక. నాక్కూడా సినిమాలంటే చాలా ఇష్టం. అమెరికాలో చదువు పూర్తి చేసి, కొంతకాలం ఉద్యోగం చేశాక.. ఇక్కడికి వచ్చి సినిమా ప్రయత్నాలు మొదలు పెట్టాను.
- ఒకసారి నాన్నగారు 'కప్పేల' సినిమాని చూపించి ఇందులోని ఆటో డ్రైవర్ పాత్ర నీకు సరిగ్గా సరిపోతుందని అన్నారు. ఆ తర్వాత ఆ మూవీ రీమేక్ రైట్స్ సితార సంస్థ తీసుకోవడంతో, మా వాళ్లే తీసుకున్నారు అంటూ ఎంతో సంతోషించారు. కానీ నాన్న కోవిడ్‌తో మరణించడంతో ఒక ఏడాది పాటు అసలు బయటకు రాలేదు. ఆ తర్వాత త్రివిక్రమ్‌గారి సూచన మేరకు సితారలో ఆడిషన్ ఇచ్చాను. అలా ఈ చిత్రానికి ఎంపిక అయ్యాను. మా నాన్నగారి చివరి కోరిక నెరవేరేలా చేసిన త్రివిక్రమ్‌కి, సితార సంస్థకి జీవితాంతం రుణపడి ఉంటాను.
- మలయాళ వెర్షన్ చూసినప్పుడు ఈ సినిమా నాకు చాలా నచ్చింది. ఈ సినిమాలో ఇంత అద్భుతమైన పాత్ర పోషించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. నాకు ఎప్పుడూ ఇలాంటి కొత్తదనం ఉన్న పాత్రలు పోషించాలని ఉంటుంది. ఈ సినిమాలో నా పాత్ర కొత్తగా, ఆకట్టుకునేలా ఉంటుంది. అనిఖా, అర్జున్ దాస్‌తో కలిసి పని చేయడం ఎంతో సరదాగా ఉండేది. అనిఖా మంచి మనసున్న అమ్మాయి. అర్జున్‌దాస్ అప్పటికే స్టార్. ఆయన తన గొంతుతో ఎందరో అభిమానులను సొంతం చేసుకున్నారు. దర్శకుడు రమేష్ ప్రతి సన్నివేశం, ప్రతి షాట్ మీద చాలా వర్క్ చేస్తారు.
- ఇటీవల మా దర్శక, నిర్మాతలు సినిమా చూసి నా నటనను మెచ్చుకోవడంతో చాలా ఆనందం కలిగింది. నాకు సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలు అంటే ఇష్టం. అలాంటి సినిమాల్లోనే ఎక్కువగా నటించాలి అనుకుంటున్నాను. ఈ సినిమా టీజర్ విడుదలయ్యాక పలువురు నూతన దర్శకులు నన్ను సంప్రదించారు. మరికొన్ని కథలు విని, ఈ సినిమా విడుదల తర్వాత నిర్ణయం తీసుకోవాలి అని అనుకుంటున్నాను.

ఏ పాత్రలోనైనా మెప్పిస్తా..



క్రిష్ సిద్ధిపల్లి

గత 8 ఏళ్ళుగా ఇండస్ట్రీలో పలు సెగ్మెంట్స్‌లో వర్క్ చేస్తూ రామ్‌గోపాల్‌వర్మ దగ్గర దర్శకత్వశాఖలో మెళకువలు నేర్చుకుని, అడవి శేష్ 'క్షణం' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా, 'గూఢచారి, టైగర్‌నాగేశ్వరావు' వంటి సినిమాలకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా, 'నేను లేని నా ప్రేమకథ' సినిమాలో లీడ్ రోల్‌లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు క్రిష్ సిద్ధి పల్లి. ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్‌లో నటిస్తున్న క్రిష్ సిద్ధి పల్లి పుట్టినరోజు నేడు (శుక్రవారం).

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, '2014లో 'క్షణం'కి అసిస్టెంట్ డైరెక్టర్‌గా వర్క్ చేశాను. ఇది నా లైఫ్‌కు ఒక టర్నింగ్ పాయింట్ . నా వర్కింగ్ స్టైల్ నచ్చి 'గూఢచారి' సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అవకాశం ఇచ్చారు. అలాగే పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో కూడా కొన్ని సినిమాలకి, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్‌లో 'టైగర్ నాగేశ్వరరావు' సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా చేశాను. నటనలో భాగంగా 'నేను లేని నా ప్రేమకథ'లో నవీన్ చంద్ర , నేను మెయిన్ లీడ్స్‌గా చేశాం. ఈ సినిమా నాకు మంచి పేరు తీసుకువచ్చింది. ప్రస్తుతం సుఖీభవ అనే ప్రాజెక్ట్‌లో ఒక విలేజ్ బాయ్ రోల్ ప్లే చేశాను. సెకండ్ ప్రాజెక్ట్ 'రమ్య, రాబర్ట్, రహీం' సినిమాలో బ్లైండ్ క్యారెక్టర్ చేస్తున్నాను. 'ఎంగేజ్‌మెంట్' అనే సినిమా నాలుగు లాంగ్వేజ్‌లో జరుగుతోంది. ఇది డిఫరెంట్ లవ్‌స్టోరీ. ఇవి కాకుండా 'లవ్ ఇన్ 65'లో యంగ్ రాజేంద్ర ప్రసాద్ రోల్ చేశాను. ఆహాకీ లావణ్య త్రిపాఠి ఫ్రెండ్ రోల్ చేస్తున్నాను. ఇలా మెయిన్ లీడ్స్‌లోనే కాకుండా డిఫరెంట్ రోల్స్‌లో కూడా నటిస్తున్నాను' అని అన్నారు.

నవచిత్రం

పదహారణాల తెలుగు పాట



రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్

రక్షిత్ అట్లూరి హీరోగా, కోమలి ప్రసాద్ హీరోయిన్‌గా రూపొందుతున్న లవ్ అండ్ యాక్షన్ డ్రామా 'శశివదనే'. గౌరీ నాయుడు సమర్పణలో ఎస్.వి.ఎస్. కన్‌స్ట్రక్షన్స్ ప్రై.లి, ఎ.జి.ఫిల్మ్ కంపెనీ పతాకాలపై సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వంలో అహితేజ బెల్లంకొండ నిర్మిస్తున్నారు. త్వరలో సినిమా విడుదల కానుంది. తాజాగా డైరెక్టర్ హరీష్ శంకర్ టైటిల్ సాంగ్ విడుదల చేశారు. హరి చరణ్, చిన్మయి శ్రీపాద పాడిన ఈ 'శశివదనే' పాటకు కిట్టు విస్సాప్రగడ సాహిత్యం అందించారు.

ఈ సందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ, 'సంగీత దర్శకుడు శరవణన్‌కు కంగ్రాట్స్. చాలా రోజుల తర్వాత మంచి శాస్త్రీయ సంగీతాన్ని విన్నాను. మంచి తెలుగు టైటిల్ పెట్టారు. నాకు బాగా నచ్చింది. 'శశివదనే' అంటే మంచి చంద్రబింబం లాంటి ముఖం ఉన్న అమ్మాయి అని అర్థం. ఆల్ ది బెస్ట్ టు రక్షిత్, కోమలి. వాళ్లిద్దరి కెమిస్ట్రీ బావుంది. నిర్మాత అహితేజ, అభిలాషకి అడ్వాన్స్ కంగ్రాట్స్. ఒక్క సంగీతమే కాదు, సినిమాలో కూడా తెలుగు నేటివిటీ ఉంది. విజువల్స్ బావున్నాయి. మంచి సాహిత్యం, మంచి సంగీతంతో కూడిన చిత్రమిది' అని తెలిపారు.

> హరిశ్‌శంకర్‌కి, మా సంగీత దర్శకుడికి థ్యాంక్స్, మంచి సాంగ్ ఇచ్చాడు. ఈ ఒక్క సాంగే కాదు, మిగతా పాటలు దీన్ని మించి ఉంటాయి. లిరిసిస్ట్ కిట్టు ప్రతి పదం అర్థం అయ్యేలా, ప్రతి పదానికి మీనింగ్ ఉండేలా రాశారు. కొత్త దర్శకుడైన నన్ను సపోర్ట్ చేసిన హీరో హీరోయిన్లు, నిర్మాతలకు ధన్యవాదాలు.
>
> - దర్శకుడు సాయి మోహన్ ఉబ్బన

'మా సాంగ్‌ని విడుదల చేసిన హరీష్ శంకర్‌కి థ్యాంక్స్. సాంగ్ చాలా బాగా వచ్చింది. కోమలీ అద్భుతంగా చేశారు' అని హీరో రక్షిత్ అట్లూరి చెప్పారు.

కోమలీ ప్రసాద్ మాట్లాడుతూ, 'హరీష్ శంకర్ వండర్ ఫుల్ టెక్నీషియన్. ఆయనకు సాంగ్ నచ్చడం మా ఫస్ట్ సక్సెస్. దర్శకుడు, సంగీత దర్శకుడు, ఛాయాగ్రాహకుడు, వీళ్ళందరినీ వెనుక ఉండి నడిపించిన నిర్మాతలు... ఎవరు లేకపోయినా ఇంత అందంగా సాంగ్ వచ్చేది కాదు. రక్షిత్ లేకపోతే సాంగ్ ఇలా వచ్చేది కాదు' అని అన్నారు. 'ఇళయరాజా గారి రేంజ్ కాకపోయినా ఆ టచ్ ఉన్న సాంగ్ ఇది. చాలా రోజుల తర్వాత ఇంగ్లీష్ పదం లేకుండా పూర్తిగా తెలుగు పదాలు ఉన్న సాంగ్ రాసిన కిట్టూ విస్సాప్రగడకి థ్యాంక్స్' అని నిర్మాత అహితేజ బెల్లంకొండ చెప్పారు.

సీనియర్ దర్శకుడు సాగర్ ఇకలేరు



సాగర్

ప్రముఖ దర్శకుడు సాగర్ (70) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు.

గుంటూరు జిల్లా మంగళగిరిలో పుట్టిన సాగర్ అసలు పేరు విద్యాసాగర్ రెడ్డి. చదువుకుంది చెన్నైలో. చదువులో అంత చురుకైనవాడు కాదు. ఎట్టకేలకు ఎస్-ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. అయితే సినిమాపై ఉన్న ఆసక్తిని గమనించిన వాళ్ళ అమ్మగారు ఆయన్ని ఓ అసిస్టెంట్ ఎడిటర్ దగ్గర జాయిన్ చేస్తే, మీ అబ్బాయి ఈ ఇండస్ట్రీకి పనికి రాడు అని చెప్పాడు. దీంతో ఆమెకు కొడుకు విషయంలో బెంగపట్టుకుంది. అయితే ఆయన మాటల్ని మాత్రం సాగర్ సీరియస్‌గా తీసుకుని సినిమాల్లో ఎలాగైనా రాణించాలని నిర్ణయించుకున్నారు.

ఇందులో భాగంగా 1969లో శ్రీహరి దగ్గర ఎడిటింగ్ అసిస్టెంట్‌గా చేరారు. ఎడిటింగ్ డిపార్ట్‌మెంట్‌లో దాదాపు 20 సినిమాలకు పని చేశారు. తర్వాత 'మహ్మద్‌బీన్ తుగ్లక్' చిత్రానికి అసోసియేట్ డైరెక్టర్‌గా జాయిన్ అయ్యారు. పలు చిత్రాలకు సహాయ దర్శకుడిగా పని చేసిన ఆయన నరేష్, విజయశాంతి ప్రధాన తారాగణంగా 'రాకాసి లోయ' చిత్రాన్ని తెరకెక్కించారు. అది మంచి విజయాన్ని అందుకుంది. ఆ తర్వాత సుమన్, భానుచందర్‌తో 'డాకు' తీశారు. అది కూడా మంచి సక్సెస్ సాధించడంతో సాగర్‌ని అందరూ యాక్షన్ డైరెక్టర్ అని పిలవడం స్టార్ట్ చేశారు.

ఆ తర్వాత 'అమ్మదొంగ', 'ఖైదీబ్రదర్స్', 'స్టూవర్ట్‌పురం దొంగలు', 'రామసక్కనోడు', 'యాక్షన్ నెం.1', 'ఓసి నా మరదలా' వంటి తదితర ఎన్నో విజయవంతమైన చిత్రాలను రూపొందించి, పరిశ్రమలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. అలాగే ప్రస్తుతం పరిశ్రమలో అగ్రస్థాయి దర్శకులుగా పేరొందిన వి.వి.వినాయక్, శ్రీనువైట్ల, జి.నాగేశ్వరరెడ్డి, రవికుమార్ చౌదరి వంటి వాళ్ళంతా సాగర్ శిష్యులే కావడం విశేషం. అలాగే మూడుసార్లు ఆయన తెలుగు దర్శకుల సంఘానికి అధ్యక్షుడిగానూ సేవలు అందించారు. అగ్ర దర్శకుడిగానే కాకుండా మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషిగానూ పేరొందిన సాగర్ మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

సూర్యాపేట జంక్షన్‌లో ఏం జరిగింది?



ఈశ్వర్, నైనా సర్వర్

'కొత్తగా మా ప్రయాణం' ఫేమ్ ఈశ్వర్ హీరోగా, నైనా సర్వర్ హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రం 'సూర్యాపేట జంక్షన్'.

'కథనం' ఫేమ్ నాదెండ్ల రాజేష్ దర్శకత్వంలో యోగా లక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై అనిల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్.ఎస్‌రావు, విష్ణువర్ధన్ సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ ఇది.

ఈ చిత్ర టీజర్‌ని హీరో ఈశ్వర్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'టీజర్ చూసిన మీడియా మిత్రులు, మా ఫ్రెండ్స్ చాలా బాగుంది అంటుంటే మా కష్టానికి ఊపిరి పోసినట్లు అనిపించింది. నా కథని నమ్మి రాజేష్ నాతో రెండున్నర సంవత్సరాలు జర్నీ చేశారు. ఈ అవుట్‌పుట్ రావడానికి కారణమైన మా డైరెక్టర్‌కి, మా టీమ్‌కి నా ప్రత్యేక కృతజ్ఞతలు. ఈమూవీని ఒక యదార్థ కథతో సినిమాటిక్‌గా మలుచుకుని చేశాం. హీరోయిన్ నైన సర్వల్ బాగా సపోర్ట్ చేసింది. ఇందులో నటించిన ప్రతి ఒక్కరూ వాళ్ళ పాత్రల్లో బాగా చేశారు. నటీనటులు, టెక్నీషియన్ల సమష్టి కృషితో సినిమా చాలా బాగా వచ్చింది' అని తెలిపారు.

'తెలుగులో ఈ అవకాశం ఇచ్చిన మా రాజేష్‌కి, ఈశ్వర్‌కి చాలా థ్యాంక్స్. ఈ సినిమా టీజర్ చాలా నచ్చింది. ఇప్పుడు నాకు ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుంది అని నమ్మకంగా ఉంది' అని హీరోయిన్ నైన సర్వార్ చెప్పారు.

దర్శకుడు రాజేష్ మాట్లాడుతూ,'టీజర్ చాలా బాగుంది అని అంటుంటే హ్యాపీగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన మా ఈశ్వర్‌కి కృతజ్ఞతలు మిగతా విషయలు ట్రైలర్ లాంచ్‌లో మాట్లాడతాను' అని అన్నారు. 'సినిమా బాగా వచ్చిందని మీకు టీజర్ చూస్తే అర్థం అయ్యే ఉంటుంది. ఈ సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డారు. ఈ చిత్రం చాలా మంచి సక్సెస్ అవుతుంది అని నమ్ముతున్నాను' అని ప్రొడ్యూసర్ నల్లపల్లి శ్రీనివాస్ తెలిపారు.

అభిమన్యు సింగ్, లక్ష్మణ్, భాషా, సూర్యహరీష్, చలాకీ చంటి,మున్న వేణు, చమ్మక్ చంద్ర, కోటేశ్వరరావు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాతలు : అనిల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్.శ్రీనివాసరావు, విష్ణువర్ధన్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : పాండు అలిజాల, డైరెక్టర్ : యస్.రాజేష్, స్టోరీ : ఈశ్వర్, మ్యూజిక్ : రోషన్ సాలూరి, గౌర హరి, డి.ఓ.పి : అరుణ్ ప్రసాద్, ఎడిటర్ : ఎం.ఆర్.వర్మ, లిరిక్స్ : ఎ.రెహ్మాన్, రైటర్స్ : సత్య, రాజేంద్ర భరద్వాజ్.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886